

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 284, పేజీలు : 10+4 వెల : 6.50



గుజరాత్‌లో బిజెపికి తప్పని రెబెల్స్ పోరు 5లో

మాజీ ఎమ్మెల్యే మందాడి కన్నుమూత 7లో


# గెలుపు పాచిక రెడీ!

## బిఆర్ఎస్‌గా గుర్తింపు తర్వాత

## 100 ఎంపి సీట్లకు పోటీ

## ప్రధాని మోడీ విమర్శలకు పదునైన ఎదురు దాడులు

## రేపు కెసిఆర్ అధ్యక్షతన టిఆర్ఎస్ కార్యవర్గ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్13:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే వ్యూహం రూపొందించేందుకు టిఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇదే సమయంలో బిఆర్ఎస్‌గా గుర్తింపు లభించన తర్వాత జాతీయ స్థాయిలో అనుసరించే వ్యూహాన్ని కూడా చర్చించుకునే పనిలో పడింది. ప్రధాని మోడీతో పాటు,బిజెపి నేతలంతా తెలంగాణపై దృష్టి కేంద్రీకరించిన నేపథ్యంలో పార్టీ విజయానికి ఢోకా లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా సన్నద్ధమవుతోంది. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ శాసనసభ పక్ష, పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరగనుంది. టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించనున్నారు. వీటితో పాటు టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గంతో సంయుక్త సమావేశం జరునున్నది. మధ్యాహ్నం 2 గంటలకు జరిగే సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలతో పాటు టిఆర్ఎస్ రాష్ట్ర స్థాయి నేతలు పాల్గొననున్నారు. సమావేశంలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై లోతైన విశ్లేషణ జరగనుంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయడమే ప్రధాన అజెండాగా ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చే ప్రక్రియ కొనసాగుతోంది. బిఆర్ఎస్‌గా ఆవిర్భవించిన తర్వాత పార్టీ యంత్రాంగం ఏ విధంగా పని చేయాలి. పార్టీ కమిటీలు, ఇతర రాష్ట్రాల్లో పార్టీ వ్యవహారాలపై చర్చించే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నిక అనుభవాలు, ఓటింగ్‌పై విశ్లేషించిన తర్వాత దానిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో బిజెపి తీరును ఎలా ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీ పట్ల టిఆర్ఎస్ వైఖరి ఎలా ఉండలానే దానిపై చర్చ జరిగే అవకాశం ఉంది. ప్రధాని మోడీతో పాటు,బిజెపి నేతలంతా తెలంగాణపై దృష్టి కేంద్రీకరించిన నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ ఎలాంటి వ్యూహాలతో ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు జరపనున్నారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా ఆవిర్భవించిన తర్వాత జాతీయ స్థాయిలో ఎలాంటి పోరాటాలు చేయాలి. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాజకీయంగా ఎలాంటి ఉద్యమాలు చేయాలనేదానిపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం. బిజెపి ప్రణాళికలకు

≫2



ఆటలో

# టి20 విశ్వవిజేత ఇంగ్లండ్

## ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, సిరీస్‌గా శామ్‌కర్రన్



# జి20 సదస్సుకు ప్రధాని మోడీ

## నేడు ఇండోనేసియాకు పయనం

## డిసెంబరు నుంచి జి20 అధ్యక్షత భారత్‌దే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఇండోనేసియాలోని బాలినగరంలో జరిగే జి20 దేశాధినేతల సదస్సుకు సంబంధించి ప్రధాని నరేంద్రమోడీ కీలకమైన మూడు సదస్సుల్లో పాల్గొంటారు. ఆహారం, ఇందనభద్రత, డిజిటల్ పరివర్తనం, ఆరోగ్యవిబాగాలపై జరిగే సదసుసల్లో పాల్గొంటారని విదేశాంగకార్యదర్శి వినయ్ క్వాత్రా వెల్లడించారు. ఇండోనేసియాలోని బాలి నగరానికి సోమవారం బయలుదేరి మూడు రోజులపాటు అక్కడ వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. ఉక్రెయిన్ వివాదం, వాటిపరిస్థితుల ప్రభావంతోపాటు వివిద పర్యావరణ సమస్యలకు సంబంధించిన అంశాలపైనా జరిగే సదస్సుల్లో పాల్గొంటారు. మోడీ ఇతర నాయకులు ప్రపంచ ఆర్థికవ్యవస్థ, ఇంధన భద్రత, వాతావరణం, డిజిటల్ ఫరివర్తనం వంటి కీలక అంశాలపై చర్చలుజరుపుతారు. అమెరికా అధ్యక్షుడు జోబైడన్, బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు కూడా ఈ సదస్సుల్లో పాల్గొంటారు. జి20 దేశాధినేతలతో మోడీ

≫2

# 'ఎర' కేసులో ఇంకెవరెవరు?

## డబ్బు ఎంత తెచ్చారు.. కేసులో ఇంకెవరెవరున్నారు! అంశాలపై లోతైన దర్యాప్తు

## పలుమార్లు టికెట్లు కొని ఇచ్చిన కరీంనగర్ న్యాయవాది ఎవరు?

## 'సిట్' చేతిలో మరికొందరి పేర్లు!

## ఫిలింనగర్‌లోని నందకుమార్ హోటల్‌లో అక్రమ నిర్మాణం కూల్చివేత



**హైదరాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన మొయినాబాద్ ఫాం హౌస్ ఘటనపై సిట్ విచారణ వేగం పుంజుకుంది. టిఆర్ ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఉద్దేశించిన ఈ కేసులో రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ అనే వ్యక్తులను అరెస్టు చేయడం తెలిసిందే. ఈ ముగ్గురు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్నారు. మొదట ఈ కేసును మొయినాబాద్ పో లీసులు విచారించగా ఆ తరువాత దీనిపై దర్యాప్తుకు సిటీ కొత్వాల్ ఆనంద్ నేతృత్వంలో సిట్‌ను సర్కారు ఈ నెల తొమ్మిదవ తేదీన ఏర్పాటు చేయడం తెలిసిందే. సిట్ బృందంలో నల్లగొండ ఎస్‌పి రెమా రాజేశ్వరి, సైబరాబాద్ క్రైం డిసిపి కల్మేశ్వర్ సింగన్వార్, శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, నారాయణపేట్ ఎస్‌పి వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఎసిపి గంగాధర్, మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ ల క్ష్మీరెడ్డిలు సభ్యులుగా వుండడం విదితమే. సిట్‌ను ఏర్పాటు చేస్తూ హోం శాఖ ఆదేశాలు జారీచేయగానే సిట్ విచారణను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ముగ్గురు నిందితులను సిట్ బృందం కోర్టు అనుమతితో రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చింది. ఈ ముగ్గురు ఎక్కడ ఎలా కలుసుకున్నారు...? టిఆర్ఎస్ ఎంఎల్ఎల కొనుగోలు వ్యవహారంలో ఈ ముగ్గురితో పాటు ఇంకా ఎంత మంది వున్నారు? ఇందులో ఏదైనా

≫2

## ముగ్గురు నిందితుల పిటిషన్‌పై నేడు సుప్రీం కోర్టు తీర్పు

7లో

# ఇంకా ఐదేళ్లో! ఆ పైనో..



## పోలవరం ప్రాజెక్టుపై మంత్రి హరీష్ వాఖ్యలు

**చిన్నకోడూర్, నవంబర్ 13, ప్రభాత వార్త:** కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్ట్ కన్న ముందు ప్రారంభమైన పోలవరం ప్రాజెక్ట్ ఇప్పటి వరకు పూర్తి కాలేదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలంలోని వ్యవసాయ మర్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా పాల్గొన్న మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టని నాలుగేళ్లలో పూర్తి చేసి రాష్ట్రంలోని ప్రతి పల్లెలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.

అదే పోలవరం ప్రాజెక్ట్ ఇంక ఎన్ని ఏండ్లలలో పూర్తవుతుందో ఆర్థం కావడం లేదని, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ఐదేండ్లే పట్టొచ్చు లేక మరెన్ని ఏండ్లు పడుతుందో అంతు చిక్కడం లేదని అక్కడి ఇంజనీర్ అధికారులు అంటున్నారు. ప్రభుత్వాలు మారుతున్న పోలవరం ప్రాజెక్టుకు మోక్షం ఎప్పుడో, ప్రాజెక్ట్ సాగునీరు ప్రజలకు ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో తెలవడం లేదన్నారు.

# రాంగ్ రూట్: ఐదుగురు మృతి

## 15 మందికి తీవ్రగాయాలు

## మునగాలలో ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ



రోడ్డు ప్రమాదానికి గురైన ట్రాక్టర్

**మునగాల, నవంబర్ 13 ప్రభాతవార్త:** రాంగ్ రూట్ కారణంగా ఐదు నిండు ప్రాణాలు బలిగొన్న సంఘటన తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ. హోమగుండం కార్యక్రమంలో భాగంగా ఆలయానికి వెళ్లి తిరిగి వస్తున్న నేపథ్యంలో ట్రాక్టర్ డ్రైవర్ దూరాన్ని పరిగణనలోకి

≫2




ఆదివారం సెలవు రోజు కావడంతో యాదాద్రి గుట్టపైన భారీగా ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

# విభజన హామీలు అమలు చేయరా?

## ప్రధాని మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మాజీ ఎంపీలు ఫైర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్13:** రాష్ట్రంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ మాజీ ఎంపీలు ఖండించారు. ప్రజాస్వామ్య బద్ధంగా అన్ని పార్టీల మద్దతుతోనే ఆనాడు యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. తలుపులు మూసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని మోడీ తప్పుబట్టడంలో అర్థం లేదని వ్యాఖ్యానించారు. గాంధీ భవన్‌లో ఆదివారం మాజీ ఎంపీలు సురేశ్ షెట్కార్, పొన్నం ప్రభాకర్, రాజయ్య, అంజన్‌కుమార్ యాదవ్, బలరాం నాయక్‌లు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చట్టబద్ధంగా అమలు చేయాల్సిన విభజన హామీల విషయంలో.. కేంద్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కపెడుతోందని కాంగ్రెస్ మాజీ ఎంపీలు ధ్వజమెత్తారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, నాలుగు మండలాల బదలాయింపు లాంటి అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించేందుకు బిజెపి ఎంపీలతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు కాంగ్రెస్ ఎంపీల పోరాటాన్ని అర్థం చేసుకున్న సోనియాగాంధీ,ప్రధాని మన్మోహన్‌సింగ్ లాంటి వారి కృషి వల్లనే రాష్ట్రం ఏర్పాటైందని కెసిఆర్ దీక్ష వల్ల కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో చట్టబద్ధంగా అమలు చేయాల్సిన విభజన హామీల విషయంలో కేంద్రం అలసత్వం వహిస్తోందని వారు మండిపడ్డారు.

తెలంగాణ సమస్యలను కేంద్రం పరిష్కరించడం లేదని, తెలంగాణ ప్రజానీకానికి ప్రధాని మోడీ క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, మా పోరాటంతో ఏకీభవించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని పేర్కొన్నారు. సురేష్ షెట్కార్ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో బఫూన్ ప్రభుత్వాలు నడుస్తున్నాయని వ్యాఖ్యానించారు. రామగుండం ఎరువుల కర్మాగారం పునఃప్రారంభం ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. సిరిసిల్ల రాజయ్య స్పందిస్తూ తెలంగాణ కోసం స్వపక్షంలో విపక్ష పాత్ర పోషించామని అన్నారు. విభజన హామీల్లో వరంగల్ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేసినా,దానిని అమలు చేయలేని దుస్థితి బిజెపిదేనని తెలిపారు.



చెన్నై సమీపంలో భారీ వర్షాల కారణంగా వరదల్లో చిక్కుకున్న వారిని ఆదివారం తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

# గెలుపు పాచిక రెడీ!

ఎప్పటికప్పుడు చిత్తు చేయాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది. ఎమ్మెల్యేల ఎర కేసు రాష్ట్ర బిజెపిని ఇబ్బంది పెట్టినప్పటికీ, ఇంకా ఇతరత్రా బాణాలను కూడా సిద్ధం చేయాలని పార్టీ అధిష్ఠానం యోచన చేస్తోంది. మునుగోడు ఉప ఎన్నికల అనుభవంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించే వ్యూహం మరింత బలంగా ఉండాలని, లేని పక్షంలో మెజారిటీ సీట్ల గెలుపునకు ఇబ్బంది జరగవచ్చునని అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అసెంబ్లీలో గెలుపు అంశంతో పాటు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వంద పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి గెలిచే అంశాన్ని కూడా సిఎం కెసిఆర్ సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశ స్థాయిలో కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో కలిస్తే రాష్ట్రంలో టిఆర్‌ఎస్‌తో కలుస్తారో లేదోననే అనుమానం ఉంది. మునుగోడు ఎన్నికల వరకే టిఆర్‌ఎస్‌తో కలుస్తున్నామని, బిజెపిని బలమైన శక్తితో ఓడించేందుకు తాము దోస్తీ చేస్తున్నామని సిపిఐ,సిపిఎం రాష్ట్ర పెద్దలు స్పష్టం చేశారు. మునుగోడులో టిఆర్‌ఎస్ గెలిచిన తర్వాత మంత్రి జగదీశ్‌రెడ్డి మునుగోడు తాజా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని వెంట తీసుకుని కమ్యూనిస్టు పెద్దలను కలిసి ధన్యవాదాలు తెలిపిన విషయం తెలిసిందే. కమ్యూనిస్టుల మద్దతుతోనే టిఆర్‌ఎస్ గెలిచిందని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా కమ్యూనిస్టులతో కలిసి పనిచేస్తామని మంత్రి చెప్పినప్పటికీ కమ్యూనిస్టు నేతలు దానిపై హామీని ఇవ్వలేదు. ఢిల్లీ కమ్యూనిస్టు పెద్దలు ఎవరితో కలిసి పనిచేయాలో నిర్ణయించాల్సి ఉంటుంది. ఈ విషయంలో సిఎం కెసిఆర్ ఢిల్లీలో కమ్యూనిస్టు పెద్దలను కలిస్తే పరిస్థితి మారవచ్చునని అంటున్నారు.

**ఆ అంశాలపై నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం...**

ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వమే లక్ష్యంగా విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ సమావేశాల్లో ఏం చర్చించనున్నారనే అంశం ఆసక్తికరంగా మారింది. పైగా ప్రధాని విమర్శలపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఒకరిద్దరు నేతలు మినహాయిస్తే పూర్తి స్థాయిలో తిప్పికొట్టే ప్రయత్నం చేయలేదు. దీంతో ఆ భేటీ తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల ఎరకు సంబంధించిన వ్యవహారం కూడా సమావేశాల్లో చర్చకు రానున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై జోరుగా దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ పరంగా ఏం చేయాలనే అంశంపై నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. ప్రధాని మోడీ విమర్శల దాడిపై మరింత పదనుగా ఎదురుదాడి చేసేందుకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఎమ్మెల్యేల ఎర కేసు బిజెపిపై అస్త్రంగా ఉపయోగపడవచ్చునని భావిస్తున్నారు. ఇదే అంశంపై సిఎం కెసిఆర్ ఇటీవల ప్రత్యేకంగా సుదీర్ఘ మీడియా సమావేశం ఏర్పాటు ఎమ్మెల్యేల కొనుగోలు కేసు పూర్వపరాలు వివరించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి వీడియో ఫూటేజీలు,ఇతరత్రా ఆధారాలు దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, అన్ని పార్టీల అధ్యక్షులకు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, అన్ని రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు, అన్ని మీడియా సంస్థలకు, ఐడీ,ఐటీ,సిబిఐ వంటి నిఘా సంస్థలకు ఆయన పంపించారు కూడా. అయితే ఆ ఫూటేజీలపై ప్రధానంగా న్యాయవ్యవస్థ స్పందించాలని సిఎం కెసిఆర్ కోరుకుంటున్నారు. ప్రస్తుత నిరంకుశ పరిస్థితుల నుంచి దేశాన్ని న్యాయవ్యవస్థనే కాపాడాలని ఆయన కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే కేంద్ర ప్రభుత్వ కుట్రలను అడ్డుకోవాలని ఆయన పిలుపునిస్తున్నారు.

# 'ఎర' కేసులో ఇంకెవరెవరు?

రాజకీయ పార్టీల హస్తం వుందా...? పార్టీల ప్రముఖులు ఎవరైనా దీని వెనుక వున్నారా...? అనే అంశాలపై సిట్ ముమ్మరంగా విచారించసాగింది. ఇదే సమయంలో ఎంఎల్‌ఎలను కోనేందుకు 50 కోట్ల రూపాయల నుంచి 100 కోట్ల రూపాయల వరకు డబ్బులు ఇచ్చేందుకు సిద్ధపడిన ముగ్గురు నిందితులకు ఆ నిధులు ఎవరు ఇచ్చారు...? ఒకవేళ డబ్బులు ఇచ్చివుంటే అవి ఎక్కడ వున్నాయి...? ఎవరి దగ్గర వున్నాయి...? ముగ్గురు నిందితులు చెబుతున్నట్లు వంద కోట్ల రూపాయలు లేదా 50 కోట్ల రూపాయల డబ్బులు ఇస్తామన్న మాట నిజమేనా...? డబ్బులు నిజంగానే వీరి వద్ద వుందా...? అనే విషయాలను నిందితులను అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ కేసులో రామచంద్ర భా రతి, సింహయాజులు, నందకుమార్‌లు మూడు వేరు వేరు రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వీరికి పరిచయం ఎలా ఏర్పడింది...? ఎవరి ద్వారా పరిచయం ఏర్పడింది...? పరిచయం వెనుక ఏదైనా పరమార్థం వుందా...? అనే అంశాల గురించి కూడా సిట్ అధికారులు నిందితులను విచారించారు. ఇదే సమయంలో ముగ్గురు నిందితులకు వున్న కామన్ ఫ్రెండ్స్ ఎవరు...? అనే దానిపైనా ఆరా తీయసాగారు. నిందితులను రెండు రోజుల పాటు విచారించిన తరువాత వెలుగు చూసిన అంశాల నేపథ్యంలో సిట్ అధికారులు కర్నాటక, కేరళ, హారియాణా సహా మరో రెండు రాష్ట్రాలలో సోదాలు నిర్వహించారు. సోదాలు నిర్వహించిన ప్రాంతాలలో ముగ్గురు నిం దితులకు అనుచరు లుగా వున్న వారు వున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా సిట్ అధికారులు ఆయా ప్రాంతాల నుంచి కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారని సమా చారం. మరోవైపు ఈ కేసులో ముగ్గురు నిందితులు తరచూ విమానాల్లో ప్రయాణాలు సాగించినట్లు సిట్ అధికారులు గుర్తించారు. వీరి విమాన ప్రయాణాలకు ఏర్పాటు చేసిందెవరు...? అనే దానిపైనా సిట్ అధికారులు విచారణ చేయసాగారు. కరీంనగర్‌కు చెందిన ఓ న్యాయవాది వీరికి పలుమార్లు విమాన టికెట్లను కొని ఇచ్చినట్లు సిట్‌కు ఆధారాలు లభించడంతో సదరు న్యాయవాదిని విచారించేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో సిట్ అధికారులు ఆ న్యాయవాదికి తాఖీదులు జారీచేసే వీలుంది. దీంతోపాటు రామచంద్రభారతి, సింహయాజులు, నందకుమార్‌లకు ఇతర రాష్ట్రాలలో వున్న అనుచరుల్లో కొందరి పేర్లను సిట్ అధికారు లు తెలుసుకున్నట్లు సమాచారం. ముగ్గురు నిందితుల సెల్‌ఫోన్లలో వీరి నంబర్లు వుండడంతో వీరికి కూడా తాఖీదులు జారీచేసి విచారణకు పిలిపించేందుకు సిట్ అధికారులు రెడీ అవుతున్నారు. రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల అనుచరుల్లో ఎవరికైనా ఎంఎల్‌ఎలకు ఎర కేసులో పాత్ర వుందా...? ఎంఎల్‌ఎల కొ నుగోలు కేసులో నిందితులు ఇస్తామన్న వంద కోట్ల రూపాయలు ఒకవేళ వీరేమైనా సమకూర్చారా...? అనే అంశాలపై సిట్ అధికారులు ఆరా తీయసాగారు. సిట్ తా జా విచారణలో వెలుగు చూసిన వివరాల ప్రకారం ఈ కేసులో పెద్ద సంఖ్యలో అనుమానితులను విచారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందులో తెలంగాణకు చెందిన వారితో పాటు ఎపి, హరియాణా, కేరళ, కర్నాటకలకు చెందిన వారు కూడా వుండే వీలుంది. ఈ విచారణ రెండు మూడు రోజుల్లో మొదలయ్యే అవకాశాలున్నాయి.

**బెదిరింపు కాల్స్‌పై నాలుగు పోలీసు స్టేషన్‌లలో నలుగురు ఎంఎల్‌ఎల ఫిర్యాదు**

ఇదిలావుండగా ఫాం హౌస్ ఘటన వెలుగు చూసిన తరువాత ఈ కేసులో ఫిర్యాదిదారుడైన తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డితో పాటు ఆయన వెంట వు న్న మరో ముగ్గురు ఎంఎల్‌ఎలు గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, హర్షవర్దన్ రెడ్డిలు తమకు వచ్చిన బెదిరింపు కాల్స్‌పై నాలుగు వేరు వేరు పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఫాం హౌస్ ఘటనకు సంబంధించి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదును వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు వుంటాయని గుజ రాత్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు తమకు రెండు మూడు రోజులుగా ఫోన్లు చేస్తూ బెదిరిస్తున్నారని నలుగురు ఎంఎల్‌ఎలు పోలీసులకు ఫి ర్యాదు చేశారు. ఇందులో పైలట్ రోహిత్ రెడ్డి రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో, హర్షవర్దన్ రెడ్డి బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో, గువ్వల బాలరాజు గచ్చిబౌలి పోలీసు స్టేషన్‌లో, రేగా కాంతారావు ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ ఫిర్యాదులపై ఐపిసి 504. 506 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన ఆయా ప్రాంతాల పోలీసులు విచారణ చేబట్టారు. ఎంఎల్‌ఎలకు వచ్చిన బెదిరింపు కాల్స్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు పూర్తిగా చెప్పడం లేదు. బెదిరింపు కాల్స్ వివరాలను గోప్యంగా వుంచసాగారు. మరో వైపు ఈ కేసు విచారణను కూడా సిట్ చేబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**నందకుమార్ హోటల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత**

కాగా ఈ కేసులో నిందితుడు నందకుమార్‌కు సంబంధించి ఫిలింనగర్‌లో వున్న హోటల్‌లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను బల్దియా అధికారులు ఆదివారం కూ ల్చివేశారు. ఓవైపు ఫాం హౌస్ కేసు విచారణ జరుగుతుండగానే మరోవైపు ఈ కేసులో నిందితుడి హోటల్‌లో కొంత భాగం కూల్చివేయడం గమనార్హం.

**ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌పై నేడు వెలువడనున్న తీర్పు**

మరోవైపు ఈ కేసులో ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌పై నాంపల్లిలోని ఎసిబి కోర్టు సోమవారం నాడు తీర్పు వెలువరించనుంది. వీరికి బెయిలు ఇవ్వరాదని ఇ ప్పటికే పోలీసులు ఎసిబి కోర్టును కోరడం తెలిసిందే. అయితే తమ క్లయింట్లకు వెంటనే బెయిలు ఇవ్వాలని డిఫెన్స్ న్యాయవాది కూడా కోర్టును కోరడం గమనార్హం.

# నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయోద్యమంలో గ్రంథాలయాలు కీలకపాత్రను వహించాయని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు తెలిపారు.సా వ్వతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో కలిగించడానికి గ్రంథాలయ ఉద్యోమం సహకరించిందన్నారు.సామాజిక రుగ్మతులు,రాజ్యాంగ స్ఫూర్తిని నేటి యువతలో కల్పించడానికి ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రంలో పల్లెల నుంచి గ్రంథాలయాలను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ గ్రంథాలయాలకు సైతం ఇంటర్నెట్ సదుపాయంతో పాటుగా డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే గ్రంథాలయాల అవశ్యకతను వివరిస్తూ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక స్పృహను,విద్యావశ్యకతను వివరించే దిశలో వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు.రాష్ట్ర స్థాయిలో గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం ఉదయం విజయవాడ తుమ్మపల్లి కళాక్షేత్రంలో ప్రారంభిస్తామన్నారు.

మంత్రులు బొత్స సత్యనారాయణ, తానేటి వనిత,జోగి రమేష్,స్థానిక శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు హాజరవుతారని తెలిపారు.పలువురు గ్రంథాలయ పరిషత్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

## వారం - వర్జ్యం

**14-11-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
షష్ఠి రా.11-47; పునర్వసు ఉ.11-04
వర్జ్యం రా.07-56 ల 09-42
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మిథునం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. గృహ యోగం.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** స్త్రీలకు శుభ యోగం. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**తుల:** శుభ కార్య చర్చలు వాయిదా. వివాదాలు సమసిపోతాయి. ఖర్చులు అధికం.

**వృశ్చికం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు.నూతన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** వ్యాపారులకు సామాన్యం. ప్రత్యర్థుల వ్యూహాలను ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మకరం:** భూ వివాదాలు మరింత తీవ్రం. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు తీరుతాయి. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:13/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 244164
2nd Prize Rs.7000/- 28165
3rd Prize Rs.3500/-
09607 26317 63923 70705 77618
77921 79015 82692 90759 98573
4th Prize Rs.200/-
2070 2642 2729 3637 3945 4075 4540
4735 4846 7405
5th Prize Rs.100/-
0518 2153 2233 2490 4428 4622 6936
7657 7976 9087
6th Prize Rs.50/-
0006 1989 3528 5301 6133 7555 9118
0467 2031 3571 5331 6140 7580 9307
0556 2320 3625 5399 6199 7972 9386
0621 2322 3699 5415 6248 8027 9405
0773 2486 3709 5453 6290 8212 9602
0853 2572 3927 5623 6341 8318 9624
0945 2640 4303 5690 6615 8326 9678
1046 2776 4323 5800 6916 8382 9681
1190 3060 4790 5846 6958 8418 9820
1601 3155 4827 5981 6964 8474 9863
1620 3169 4947 5992 7218 8567
1656 3221 5064 5998 7253 8767
1720 3245 5102 6046 7403 8900
1860 3456 5171 6087 7479 8938
1916 3500 5221 6096 7541 9108

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 473736
2nd Prize Rs.7000/- 28298
3rd Prize Rs.3500/-
12705 16123 17789 20036 24260
49356 58407 65507 89107 99986
4th Prize Rs.200/-
1889 2175 6193 7463 8340 8568 8573
9191 9327 9915
5th Prize Rs.100/-
2027 3999 4402 4751 4779 7415 8151
8452 9116 9716
6th Prize Rs.50/-
0211 1575 3507 4783 6837 8484 9585
0349 1636 3519 4863 6841 8665 9661
0402 1660 3584 5029 7098 8847 9702
0410 1724 3657 5129 7336 8885 9723
0824 1982 3781 5142 7368 8938 9819
0833 2020 3803 5233 7385 9065 9852
0993 2432 3889 5366 7442 9136 9920
1045 2739 3915 5726 7556 9165 9922
1051 2820 3952 5925 7575 9225 9940
1105 3018 4155 6110 7788 9227 9992
1135 3104 4245 6163 7983 9334
1192 3236 4276 6447 8014 9359
1232 3293 4335 6641 8133 9434
1449 3334 4655 6671 8222 9482
1547 3489 4682 6713 8249 9554

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:13/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 741829
2nd Prize Rs.7000/- 74449
3rd Prize Rs.3500/-
01169 16996 20954 50453 66602
67062 84921 86886 93496 98995
4th Prize Rs.200/-
0747 3843 3914 4096 5715 6822 7470
7663 8163 9810
5th Prize Rs.100/-
0178 0574 1782 1936 2299 3442 3676
6054 8023 9538
6th Prize Rs.50/-
0052 1667 2802 4570 6709 8134 9056
0058 1817 2816 4572 6713 8184 9347
0121 1852 2976 5067 6727 8189 9401
0205 1875 3233 5212 6729 8212 9502
0380 2116 3330 5472 6919 8253 9640
0627 2177 3863 5523 7031 8281 9725
0775 2324 3905 5726 7137 8378 9782
0949 2327 3966 5928 7269 8393 9790
1044 2357 4073 6090 7403 8461 9794
1203 2482 4153 6092 7525 8466 9899
1261 2506 4198 6130 7574 8608
1262 2546 4235 6205 7633 8740
1313 2552 4278 6288 7908 8764
1417 2624 4318 6483 7974 8924
1634 2676 4336 6507 8047 8955

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 826142
2nd Prize Rs.7000/- 91880
3rd Prize Rs.3500/-
00754 23308 31100 39917 52163
61062 68596 75864 75920 95432
4th Prize Rs.200/-
0737 2413 2625 6157 6645 7542 8133
8672 8735 8748
5th Prize Rs.100/-
0256 1845 2837 3081 3542 4455 5498
8230 8958 9222
6th Prize Rs.50/-
0073 1783 3277 4376 5608 7089 8742
0381 1988 3284 4462 5665 7194 8836
0428 2052 3665 4556 5684 7322 9064
0814 2102 3743 4572 5991 7370 9075
0829 2273 3841 4574 6017 7693 9147
0861 2278 3930 4595 6266 7704 9163
0866 2308 3957 4810 6353 7957 9178
0916 2471 3969 5056 6401 7972 9312
1050 2473 4022 5135 6415 8089 9408
1239 2477 4071 5181 6438 8160 9675
1315 2515 4126 5231 6715 8175
1533 2571 4151 5236 6815 8251
1541 2670 4158 5245 6821 8294
1548 2818 4230 5259 6912 8481
1623 3100 4288 5302 7059 8506

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:13/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 789688
2nd Prize Rs.7000/- 89297
3rd Prize Rs.3500/-
04740 08639 08914 09521 19740
52144 60430 65823 91420 96455
4th Prize Rs.200/-
0161 0257 0690 1486 3094 4017 7361
8273 8880 9904
5th Prize Rs.100/-
0626 1136 2209 4661 4985 5973 6739
7794 7880 8425
6th Prize Rs.50/-
0055 1191 2943 4754 5947 7819 8993
0187 1273 2967 4818 6061 7822 9048
0196 1325 3126 4885 6069 7854 9088
0289 1551 3206 5083 6081 7899 9142
0504 1743 3269 5127 6315 7922 9345
0541 1778 3794 5129 6329 7941 9549
0679 2010 3898 5202 6376 7946 9577
0784 2038 4000 5307 6413 8019 9655
0812 2051 4042 5515 6486 8095 9967
0969 2060 4146 5526 7049 8124 9984
1040 2171 4245 5583 7135 8384
1067 2491 4429 5689 7319 8685
1082 2731 4480 5818 7442 8755
1108 2784 4567 5821 7455 8769
1159 2827 4704 5873 7738 8989

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 523971
2nd Prize Rs.7000/- 05403
3rd Prize Rs.3500/-
26610 29996 32652 35866 44444
49956 70404 71010 80966 84281
4th Prize Rs.200/-
0358 3707 4104 4437 5327 6980 7215
7615 7621 7812
5th Prize Rs.100/-
0343 0356 1336 2477 3153 3452 4428
7232 9738 9888
6th Prize Rs.50/-
0073 1214 2170 3354 5201 6747 8859
0101 1329 2279 3430 5225 6918 8969
0367 1347 2390 3518 5363 7023 9079
0465 1377 2443 3522 5376 7039 9188
0549 1457 2454 3576 5507 7081 9501
0583 1470 2747 3592 5669 7176 9700
0612 1496 2805 3655 5760 7643 9749
0628 1501 2864 3737 5825 7732 9818
0707 1520 2882 3753 5910 7750 9885
0768 1541 2955 3796 5997 7797 9952
0795 1590 3086 4668 6184 7957
0837 1616 3101 4754 6333 8477
0913 1699 3113 4827 6614 8530
0961 1776 3182 5015 6633 8627
1057 1913 3334 5043 6710 8659

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:13/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 757824
2nd Prize Rs.7000/- 10946
3rd Prize Rs.3500/-
09403 17585 41173 55195 61544
77560 79549 91581 95754 98028
4th Prize Rs.200/-
0869 1391 3004 4601 4782 5682 8262
9611 9830 9957
5th Prize Rs.100/-
1313 2509 2894 3545 3639 4963 5473
7490 7697 8960
6th Prize Rs.50/-
0275 1821 2713 4470 5404 7271 9235
0326 2060 2950 4576 5533 7351 9274
0334 2100 2961 4648 5630 7394 9347
0571 2252 3243 4795 5810 7857 9436
0749 2295 3258 4856 5854 8014 9458
0801 2297 3412 4918 6034 8135 9673
0876 2312 3623 4923 6053 8204 9718
0925 2357 3659 4962 6173 8209 9729
0975 2392 3703 5036 6231 8406 9743
1039 2401 3715 5062 6458 8676 9755
1249 2457 3801 5072 6530 8851
1298 2496 3822 5139 6567 8941
1451 2546 3938 5218 6622 9076
1697 2571 4359 5271 6743 9106
1810 2655 4402 5332 7088 9131

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 137339
2nd Prize Rs.7000/- 17447
3rd Prize Rs.3500/-
04409 16470 31452 52241 79016
79623 82452 84061 92135 99741
4th Prize Rs.200/-
1505 1910 3135 3789 4676 5168 7627
7990 8436 9892
5th Prize Rs.100/-
0389 1953 2496 3801 5667 6486 7113
8601 9392 9923
6th Prize Rs.50/-
0123 2035 2974 4864 6837 8191 9237
0210 2089 2994 4894 6864 8255 9304
0293 2113 3101 5076 6891 8265 9348
0315 2174 3317 5139 7042 8313 9502
0420 2180 3600 5340 7051 8375 9570
0506 2223 3755 5683 7169 8489 9571
0516 2371 3827 5704 7197 8674 9727
0630 2463 4206 5885 7276 8749 9824
0674 2500 4230 5985 7504 8797 9880
0975 2610 4234 6042 7566 8860 9994
1029 2631 4369 6243 7606 9008
1058 2689 4383 6657 7651 9054
1151 2838 4454 6699 7774 9083
1155 2892 4546 6754 8073 9166
1861 2953 4727 6785 8179 9199

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:13/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 582129
2nd Prize Rs.7000/- 63948
3rd Prize Rs.3500/-
07149 26938 40490 42006 51996
54408 59050 61221 73821 93655
4th Prize Rs.200/-
3393 3982 4148 4263 4906 5412 5749
6840 9423 9674
5th Prize Rs.100/-
1826 1863 2582 3505 4882 5800 5894
6999 7004 7450
6th Prize Rs.50/-
0141 1901 3258 5243 6953 8064 9323
0157 2115 3283 5277 6977 8195 9368
0309 2359 3404 5359 7096 8219 9442
0798 2426 3500 5386 7126 8523 9472
0849 2460 3637 5431 7260 8613 9492
1023 2480 3671 5449 7368 8713 9576
1072 2589 3734 5462 7457 8748 9779
1096 2622 3780 5477 7483 8798 9791
1119 2653 4127 5503 7642 8883 9805
1245 2766 4219 5549 7715 8929 9873
1443 2770 4687 5847 7771 8932
1613 2782 4718 6196 7802 8980
1667 2931 4822 6592 7865 9124
1699 2986 4991 6713 7922 9206
1730 3142 5016 6750 8008 9247

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 245422
2nd Prize Rs.7000/- 52616
3rd Prize Rs.3500/-
08593 12675 20786 23874 29065
44194 47514 91943 94733 97596
4th Prize Rs.200/-
1246 1540 2237 2338 2561 3532 3546
4325 7412 9147
5th Prize Rs.100/-
0078 0574 0707 1960 3826 7310 7698
8311 8596 9574
6th Prize Rs.50/-
0206 1590 3142 4373 5471 7251 8845
0269 1706 3320 4420 5476 7314 8887
0408 1887 3398 4428 5634 7393 9066
0437 1966 3563 4439 5883 7570 9383
0643 2003 3652 4627 5964 7647 9620
0820 2051 3717 5073 6014 7853 9657
0898 2193 3862 5117 6077 7945 9771
0931 2331 3983 5175 6318 8005 9910
1037 2427 4084 5180 6353 8074 9978
1063 2478 4102 5218 6724 8246 9983
1103 2720 4150 5313 6778 8358
1169 2732 4162 5334 6834 8435
1302 2873 4246 5338 6871 8478
1536 2938 4274 5423 6955 8501
1538 2986 4275 5442 7020 8700

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:13/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 192716
2nd Prize Rs.7000/- 68927
3rd Prize Rs.3500/-
13630 24531 35324 46149 57437
68180 79647 81721 81910 92825
4th Prize Rs.200/-
0506 1530 2846 3627 4353 5019 6091
7936 8571 8871
5th Prize Rs.100/-
0040 0062 0575 0628 1503 5347 6034
6218 8579 9357
6th Prize Rs.50/-
0075 1048 2539 3985 5404 7099 8621
0078 1260 2595 4063 5587 7119 8700
0164 1375 2683 4179 5709 7191 8805
0369 1546 2725 4319 5918 7285 8910
0460 1548 2906 4439 6054 7358 9038
0487 1603 2972 4561 6181 7483 9186
0557 1736 3053 4833 6330 7702 9568
0672 1760 3068 5004 6383 7810 9587
0680 1844 3173 5063 6443 7835 9721
0683 1865 3181 5176 6490 7871 9886
0711 1880 3287 5217 6496 8066
0746 1945 3547 5262 6731 8187
0761 2125 3768 5367 6778 8415
0924 2158 3846 5377 6828 8485
1035 2332 3916 5402 6996 8551

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 612913
2nd Prize Rs.7000/- 45823
3rd Prize Rs.3500/-
12274 23506 34876 45322 45744
56285 67605 78519 89265 91386
4th Prize Rs.200/-
0036 0626 2341 3319 3956 4620 5827
6356 9278 9992
5th Prize Rs.100/-
0094 0156 0967 1650 2605 3264 4767
5684 8163 8454
6th Prize Rs.50/-
0030 1574 3355 5703 6459 7578 8928
0039 1597 3569 5772 6617 7593 9239
0128 1695 3574 5788 6640 7776 9337
0207 1787 3730 5819 6675 8082 9380
0395 1908 4054 5945 6720 8176 9386
0612 1938 4098 5971 6729 8227 9395
0646 2009 4226 6020 6751 8243 9669
0684 2064 4247 6036 6814 8386 9757
0753 2070 4521 6059 6908 8415 9922
0825 2305 4719 6105 7052 8441 9937
0857 2328 4763 6148 7166 8446
0966 2810 4851 6155 7274 8450
1194 2974 5051 6190 7323 8726
1224 3205 5179 6231 7392 8767
1236 3285 5567 6336 7439 8801



ప్రమాదంలో మృతి చెందిన కోటయ్య, ఉదయ్ లోకేష్, చింతకాయల ప్రమీల, గండు జ్యోతి, తన్నీరు ప్రమీల

# రాంగ్ రూట్: ఐదుగురు మృతి

తీసుకుని రాంగ్ రూట్‌లో రావడంతో హైద్రాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న లారీ ట్రాక్టర్‌ను మునగాల గ్రామ శివారులో సాయిప్రీతి రెస్టారెంట్ వద్ద ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో 100 మీటర్ల దూరం వరకు ట్రాక్టర్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ఉన్న 30 మందిలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా 25 మంది గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కోదాడ, సూర్యాపేట, ఖమ్మం, హైద్రాబాద్ తదితర ఆసుపత్రులకు వైద్య చికిత్స కోసం తరలించారు. మృతుల్లో గ్రామానికి చెందిన నారగాని కోటయ్య(60), చింతకాయల ఉదయ్ లోకేష్(11), చింతకాయల ప్రమీల(32), తన్నీరు ప్రమీల(30), గండు జ్యోతి(36) మృతి చెందారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్‌రెగ్యులేటర్ కాలువ వద్ద ఉన్న శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం రాత్రి అయ్యప్ప మాలధారులు ఏర్పాటు చేసిన మహా పడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామి వారిని, మహా పడిపూజను వీక్షించి అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. మహా పూడిపూజ ముగిసిన అనంతరం గ్రామానికి చెందిన దాదాపు 30 మంది ట్రాక్టర్‌లో ఇంటికి తిరిగి పయనమయ్యారు. ఈ సమయంలో వారు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ 65వ నెంబర్ జాతీయ రహదారిపై అపసవ్య దిశలో వస్తుండగా హైద్రాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి వేగంగా ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు సిఐ ఆంజనేయులు తెలిపారు. సమాచారం అందుకున్న సిఐ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కోదాడ, సూర్యాపేట, ఖమ్మం, హైద్రాబాద్ ఆసుపత్రులకు తరలించారు. మృతుల ఒతా మండల కేంద్రానికి చెందిన వారే కావడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అందించారు.

**ఆలయ కమిటీ నిర్లక్ష్యంతోనే ప్రమాదం**

ఆలయ కమిటీ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పడిపూజ, హోమగుండం కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తున్న విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడంతో పోలీసులు సైతం బందోబస్తు ఏర్పాటు చేయడంలో అటు వైపు వెళ్లకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని పలువురు ఆరోపిస్తున్నారు.

**అంత్యక్రియలు చేయడానికి కూడా లేని కుటుంబ సభ్యులు**

మండల కేంద్రానికి చెందిన చింతకాయల అంజి భార్య చింతకాయల ప్రమీల మృతి చెందగా ఆమె అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఎవరూ లేని ధీనస్థితిలో బంధువుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. అదే ప్రమాదంలో చింతకాయల అంజి, ఇద్దరు పిల్లలు కూడా గాయపడ్డారు.

**బతుకుదెరువుకు వచ్చి మృత్యువాత**

మండల పరిధిలోని రేపాల నుండి బతుకుదెరువు కోసం వచ్చిన గండు జ్యోతి కుటుంబ సభ్యులతో ఐదు సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి వచ్చి గ్రామంలో భర్తతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తుంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విగతజీవిగా మారింది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.



ఆదివారం చిక్‌మగళూర్‌లో అభిమానులతో శ్రీరామ్‌సేన చీఫ్ ప్రమోద్ ముథాలిక్

# జి20 సదస్సుకు ప్రధాని మోడీ

వివిధ ద్వైపాక్షిక చర్చలుజరుపుతారు. ఇండోనేసియా అధ్యక్షుడు జోకో విడోడో ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ ఈసదస్సులో పాల్గొంటున్నారు. జి20 కూటమికి ప్రస్తుతం ఇండోనేసియా అధ్యక్షస్థానంలో ఉంది. డిసెంబరు ఒకటవ తేదీనుంచి భారత్‌కు జి20 అధ్యక్ష స్థానం వస్తుంది. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన చెందుతున్న 20 దేశాల కూటమిని గ్రూప్20 దేశాలుగా పేర్కొంటున్న సంగతి తెలిసిందే. అర్జం టీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా,సౌదీఅరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక పరస్పర సహకారానికి సంబంధించి జి20 కీలకంగా వ్యవహరిస్తుంది. ప్రపం చ జిడిపిలో 85శాతం వాటా జి20దేశాలకూటమికే ఉంది. అలాగే ప్రపంచ వాణిజ్యంలో 75%ప్రపంచజనాభాలో మూడింట రెండొంతులు ఈకూటమి దేశాల్లోనే ఉన్నారు.ఇండోనేసియా, ఇటలీదేశాలతోపాటు భారత్ ప్రస్తుతమేకాకుండా రానున్న జి20 అధ్యక్ష స్థానాల్లోకూడా కొనసాగుతుందని అంచనా.

# ఉత్తరాంధ్రులకు ఇంకా అన్యాయమే: పవన్

**విజయనగరం (ప్రభాతవార్త):** ఉత్తరాంధ్ర ప్రజలను రాజధాని పేరిట అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేస్తున్నారని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. బంగారు భవిష్యత్‌కోసం ఉత్తరాంధ్రులు జనసేనను నమ్మాలని పిలుపునిచ్చారు. విజయనగరం జిల్లా గుంకలాంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీని పవన్ కళ్యాణ్ పరిశీలించారు. అనంతరం స్థానికులను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం పేరుతో రూ.12వేలకోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేలందరికీ ఉచితంగా ఇసుక అందిస్తామని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ మోసాన్ని ప్రజలంతా గుర్తించాలని, ఉత్తరాంధ్రులకు బలమైన రాజకీయ అధికారం దక్కాలని ఆకాంక్షించారు.

జనసేనకు ఒక్క అవకాశం ఇస్తే మార్పు అంటేఏంటో చూపిస్తామన్నారు. యు వత తన శక్తిని అవినీతి నిర్మూలనకు వినియో గించాలని పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తనను నమ్మాలని.. తనపై నమ్మకం ఉంచితే గూండాలతో పోరాడేందుకు తాను సిద్ధమని పిలుపునిచ్చారు. మత్స్యకారులు ఉపాధి కోసం గోవా, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని.. జనసేన అధికారంలోకి వస్తే ఇక్కడే జెట్టీలు నిర్మించి వారికి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు.



## ఆలయ చరిత్రలోనే యాదాద్రికి రికార్డ్ స్థాయి ఆదాయం

**యాదగిరిగుట్ట, నవంబరు 13, ప్రభాతవార్త :** యాదాద్రి ఆలయ చరిత్రలోనే ఒకరోజు వివిధ కైంకర్యాల ద్వారా, కౌంటర్ల ద్వారా రికార్డు స్థాయి ఆదాయం ఆదివారం చేకూరింది .ఒక్కరోజులోనే 1,09,82,446 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు దాదాపు అన్ని విభాగాల నుండి గతంలో లేనివిధంగా ఎక్కువ ఆదాయం వచ్చింది ప్రధాన బుకింగ్ ద్వారా3,57,650 రూపాయలు,కైంకర్యములు ద్వారా 10,532 రూపాయలు, సుప్రభాతం ద్వారా 3వేల రూపాయలు, వ్రతాలు ద్వారా 13,44,800 రూపాయలు, ప్రచార శాఖ ద్వారా 2,16,600 రూపాయలు, విఐపి దర్శనం ద్వారా 22,65,000 రూపాయలు, యదారుషి నిలయం ద్వారా 2,01,332 రూపాయలు, ప్రసాద విక్రయం ద్వారా 37,36,550 రూపాయలు, పాతగుట్టద్వారా 3,37,650 రూపాయలు, కల్యాణ కట్ట ద్వారా 1,91,700 రూపాయలు, శాశ్వతపూజల ద్వారా 42,645 రూపాయలు, వాహన పూజల ద్వారా 32,500 రూపాయలు, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా 10,50,000 రూపాయలు, సువర్ణ పుష్పార్చన ద్వారా 2,83,160 రూపాయలు, వేద ఆశీర్వచనం ద్వారా 16,200 రూపాయలు, శివాలయం ద్వారా 19,300 రూపాయలు, అన్నదానం ద్వారా 1,78,827 రూపాయలు, బ్రేక్ దర్శనం ద్వారా 6,95,100 రూపా యలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రికార్డు స్థాయిలో గొప్పగా యాదాద్రి దేవస్థానానికి అత్యధిక ఆదాయం రావడం సంతోషంగా ఉందని సహకరించిన వారికి ప్రతిఒక్కరికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగోడుతోనే ముగిసింది

### బిజెపిని ఓడించాలన్న లక్ష్యం నెరవేరింది

### సింగరేణి ఎన్నికల్లో టిఆర్ఎస్‌తో పొత్తు ఉండదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ప్రభాతవార్త, ఖమ్మం:** టీఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు మునుగోడు ఎన్నికలతో ముగిసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీని ఓడించాలనే మా లక్ష్యం నెరవేరిందని,భవిష్యత్‌లో టీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందో లేదో ఇప్పుడే చెప్పలేమని అన్నారు. ఆదివారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. టీఆర్ఎస్‌తో వచ్చే ఎన్నికల్లో పొత్తు కొనసాగుతుందని మీకు కొత్తగూడెం, సిపిఎంకు పాలేరు సీట్లు ఇస్తామని ఎన్నికల ఖర్చులకు డబ్బులు కూడా ఇస్తామని టీఆర్ఎస్ ఆఫర్ చేసిందని జరుగుతున్న ప్రచారంపై విలేకర్లు ప్రశ్నించగా అవన్నీ పచ్చి అబద్దాలని ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి పుకార్లు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమది సిద్ధాంతపరమైన పార్టీ, మాకు ఒక లక్ష్యం ఉంటుంది.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వానైనా ఎదిరిస్తాం. అందుకు ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొంటామన్నారు. నిన్ననే ప్రధాని తెలంగాణలో పర్యటించారు. ఆ సందర్భంగా సిపిఐకి చెందిన ఏడు వేలం మంది కార్యకర్తలను అరెస్టు చేశారని, అందులో నేను కూడా ఉన్నానని తెలిపారు. టీఆర్ఎస్ మాటలు చెప్పింది కాని ప్రధాని పర్యటనకు నిరసన తెలిపే కార్యక్రమంలో అడ్రస్ లేకపోవడం విచారకరమన్నారు. ప్రధానిగా మోడీ ఎక్కడికైనా పర్యటించే అధికారం ఉందని, కాని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ పర్యటన జరపడంపైన తమ అభ్యంతరమన్నారు. విభజన హామీలతో సహా అనేక సమస్యలను పరిష్కరించకుండా పర్యటనలకు రావడం, అబద్దాలు చెప్పటం అలవాటుగా మారిందని, అందువల్ల నైతికంగా ప్రధాని మోడీకి పర్యటించే అర్హత లేదని చెప్పామని అన్నారు. అందుకే తాము నిరసన తెలిపామన్నారు.పైగా రామగుండంలో రెండు సంవత్సరాల క్రితం ఉత్పత్తి ప్రారంభమైన ఎరువుల కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించటం ఏమిటని ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ లేదని చెబుతున్న ప్రధాని అనేక బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు.

ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి రాష్ట్ర వాటా 51 శాతంగా ఉందని, అందువల్ల కేంద్రం ఎలా ప్రైవేట్‌పరం చేస్తుందని చెప్పటాన్ని కూడా సాంబశివరావు తప్పుపట్టారు. ఇల్లందు సమీపంలోని కోయగూడెం, సత్తుపల్లి,మందమర్రిలోని కేకేఖని ప్రైవేట్‌పరం చేసింది నిజంకాదా అని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి హుందాగా వ్యవహరించాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు, చిల్లర రాజకీయాలకు పాల్పడటం, అబద్దాలు అడటం సిగ్గుచేటని విమర్శలు గుప్పించారు. మోడీ హయంలో ప్రైవేటీకరణ దిశగా దేశాన్ని తీసుకుపోతున్నారని, ఇది తీవ్ర అభ్యతరకరమన్నారు. మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్మేందుకు వీలుగా పార్లమెంట్ చట్టం చేసిందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి ప్రతి పేదవాడికి 15 లక్షల రూపాయలు అకౌంట్లలో జమ చేస్తామని చెప్పింది నిజం కాదా అని అన్నారు.

2014లో మొదటిసారి అధికారంలోకి వచ్చిన మోడీ పార్లమెంట్ భవనంలో నేలను ముద్దాడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

మోడీ పాలన ఫాసిజాన్ని తలపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన కూడా నైజాం పాలనను గుర్తు చేస్తుందని దాన్ని మార్చుకోవాలని,ప్రజారంజక పాలన అందించాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జానిమియా,గోవిందరావు, కరుణాకర్ పాల్గొన్నారు.

## విత్తన రాయితీ ఎత్తివేత.. రైతన్నకు భారం

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** విత్తనాలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ శాఖ ఎత్తివేసింది. దీంతో ప్రస్తుత యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమిస్తోంది. కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# మానకొండూరు ఎమ్మెల్యే రసమయిపై దాడి

- గన్నేరువరంలో ఉద్రిక్తత.. పోలీసుల లాఠీ-ఛార్జి
- కాంగ్రెస్, బిజెపి నేతలపై ఎమ్మెల్యే ఫిర్యాదు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారుపై ఆది వారం ఆందోళనకారులు దాడి చేశారు. గన్నేరువరం డబుల్ రోడ్డు కోసం కాంగ్రెస్, బిజెపి నాయకులు గ్రామస్థులతో కలిసి ఆందోళన చేస్తున్న సమయంలోనే ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కారు అటువైపు రావడంతో గమనించిన ఆందోళనకారులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కారు ఆపకపోవడంతో ఆందోళనకారులు దాడికి దిగారు. దీంతో ఎమ్మెల్యే భయం లో కారులోపలే ఉండి కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న గన్నేరువరం, ఎల్ఎండీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

### ఆందోళనకారులపై లాఠీ-చార్జీ

ఎమ్మెల్యే రసమయిని అడ్డుకునేందుకు యత్నించిన ఆందోళనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఆందోళనకారులను చెందరగొట్టారు. దాడికి కారణమైన నాయకులను అదుపులోకి తీసుకుని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇంతలో ఎమ్మెల్యే రసమయిపై దాడి విషయం తెలుసుకున్న సిపి సత్యనారాయణ వెంటనే ఎల్ఎండీ ఠాణాకు చేరుకున్నారు.

### టిఆర్ఎస్ నేతల ఆందోళన

ఎమ్మెల్యే రసమయిపై దాడి సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు భారీగా ఎల్ఎండీ ఠాణాకు చేరుకున్నారు. దాడి చేసిన కాంగ్రెస్, బిజెపి నాయకులను కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. కాంగ్రెస్, బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అప్పటికే అక్క డకు చేరుకున్న సిపి, పోలీస్ అధికారులు టిఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతూ ఆందోళన విరమించాలని సూచించారు. గన్నేరువరంలో తనపై జరిగిన దాడి గురించి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మాజీ ఎంపి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌తో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్, బిజెపి నాయకులపై ఫిర్యాదు చేశారు. అనంతరం రసమయి మాట్లాడుతూ... కుట్రపూరితంగానే కాంగ్రెస్, బిజెపి నాయకులు తనపై దాడి చేశారని ఆరోపించారు.

తనను చంపాలని చూశారని తెలిపారు. సిఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని, దీనిని ఓర్వలేకనే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒక్కటై తనపై దాడికి దిగారని ఆరోపించారు. గన్నేరువరం రోడ్డు అంశం పేరుతో తమను అప్రతిష్టపాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రణాళికసంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మాట్లాడుతూ... రసమయి ప్రజా నాయకుడు అన్నారు. ఆయన పదవుల




కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడులేని విధంగా అభివృద్ధి చేశారన్నారు. కళాకారునిగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన రసమయిపై దాడి చేయడం నీచమైన చర్య అని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఇలా దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. దాడికి కారణమైనవారిని కఠినంగా శిక్షించాలని సిపి సత్యనారాయణను కోరారు. అనంతరం సిపి మాట్లాడుతూ... ఎమ్మెల్యేపై దాడికి యత్నించిన ఆందోళనకారులను ఇప్పటికై అదుపులోకి తీసుకున్నా మన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## వచ్చే 2023-24 వార్షిక బడ్జెట్‌పై కసరత్తు

### ద్రవ్యోల్బణం అరికట్టేదిశగా కేంద్రం అడుగులు

### 21 నుండి 24 వరకూ వివిధ రంగాల నిపుణులతో భేటీ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ రూపొందించేందుకు కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ తన ఐదవ బడ్జెట్‌ను 2023 ఫిబ్రవరి నెల 1వ తేదీన పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడంపై ఈసారి బడ్జెట్‌లో కేంద్రం దృష్టి కేంద్రకరిస్తోంది. ఇందుకు అనుగుణంగా వచ్చే 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌ను రూపొందించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా నూతన బడ్జెట్‌లో పొందు పరచాల్సిన అంశాలు, సలహాలు, సూచనల నిమిత్తం ఈ నెల 21వ తేదీన వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్, ఆ శాఖ ఉన్నతాధికారులు భేటీ కావాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆయా రంగాలకు చెందిన నిపుణులతో మొత్తం ఏడు సమావేశాలను నిర్వహించనున్నారు. దీంతో పాటుగా, రాష్ట్రాలకు చెందిన ఆర్థిక మంత్రులతో జరిగే జీఎస్టీ సమావేశంలో కూడా నూతన వార్షిక బడ్జెట్ విషయంపై చర్చ జరపనున్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్రాల డిమాండ్లను తెలుసుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రీ బడ్జెట్ భేటీని నిర్వహిస్తుంది. ఈ నెల 21 నుండి 24 తేదీ వరకూ జరగనున్న ఈ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో వ్యవసాయం, ఆర్థిక రంగం, పరిశ్రమలు, చాంబర్ ఆఫ్ కామర్స్, వ్యవసాయ ప్రాసెసింగ్, క్యాపిటల్ మార్కెట్లు, సామాజిక రంగం, సేవలు, వాణిజ్య రంగానికి చెందిన ప్రతినిధులు, నిపుణులతో చర్చించనున్నారు. అంతే కాకుండా వివిధ కార్మిక సంఘాలు, కార్మికులు, సంస్థలతో, పాటుగా, ఆర్థిక వేత్తలతో సమావేశాలు నిర్వహించి 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌కు సంబంధించి వారి సూచనలు సేకరించనున్నారు.

ఈ విధంగా ప్రతీ సంవత్సరం బడ్జెట్‌ను రూపొందింప చేయడానికి ముందు ఆర్థిక శాఖ మంత్రి, ఉన్నతాధికారులు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులు, ఆర్థిక వేత్తలు, ముఖ్య ఆర్థిక సలహాదారులతో సమావేశమై వారి సూచనలను స్వీకరించడం జరుగుతోంది. దీంతో పాటు అన్ని రంగా ప్రతినిధులు ఆర్థిక మంత్రికి తమ సూచనలు, సలహాలతో కూడిన లేఖలను సమర్పిస్తారు.

## గాంధీ పీస్ పిల్‌గ్రిమేజ్ అవార్డు అందుకున్న ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్



**వాషింగ్టన్, నవంబరు 13 :** ఆర్ట్ ఆఫ్ లివింగ్ సిద్ధాంతకర్త, ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ రవిశంకర్ అమెరికాలోని అట్లాంటాలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక గాంధీ పీస్ పిల్‌గ్రిమేజ్ అవార్డు అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తన సందేశాల ద్వారా శాంతి స్థాపనకు కృషి చేస్తున్నందుకు రవిశంకర్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్‌కు చెందిన గాంధీ ఫౌండేషన్ ఆఫ్ యుఎస్ఎ ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ కార్యక్రమంలో మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ మేనల్లుడు ఐజాక్ ఫారిస్, భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ స్వాతి కులకర్ణి పాల్గొన్నారు. 'నేను ప్రపంచ శాంతికి కట్టుబడ్డాను' అన్న నినాదంతో రవిశంకర్ ప్రపంచవ్యాప్తంగా పర్యటిస్తూ శాంతి సందేశమి స్తున్నారు. హింసలేని ప్రపంచం లక్ష్యంగా ఆయన పర్యటిస్తున్నారు. ప్రస్తుతం రవిశంకర్ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో పర్యటిస్తున్నారు.

## భక్త జనసందోహం యాదాద్రి క్షేత్రం

### సర్వదర్శనానికి ఐదు గంటలు

### వీఐపీ దర్శనానికి మూడు గంటల సమయం

### అడుగడుగునా ఇబ్బందులు ఎదుర్కొన్న భక్తులు

**యాదగిరిగుట్ట, నవంబరు 13, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనం కోసం ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తజనంతో కిక్కిరిసిపోయింది. కొండంత భక్తులు నిండుకోవడంతోపాటు కొండ కింద కూడా సందోహం నెలకుంది. శనివారం రాత్రి నుండే వివిధ ప్రాంతాల నుండి భక్తుల అధిక సంఖ్యలో యాదగిరిగుట్టకు చేరుకున్నారు. అద్దె గదులు దిరకక అనేక ఇబ్బందులు పడ్డారు. ఆదివారం వేకువ జాము నుండే కొండ పైన క్యూలైన్లలో భక్తుల సందడి నెలకొంది. ధర్మదర్శన క్యూ లైన్, వీఐపీ క్యూ లైన్లు గతంలో ఎన్నడు లేని విధంగా భక్తులతో నిండిపోయింది. ప్రసాదాలు విక్రయం కేంద్రం వద్ద గంటకు పైగా సమయం పట్టింది. భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో దర్శనం కోసం కొండపైకి వచ్చిన భక్తులు అనేక ఇబ్బందులు పడ్డారు .కొండపైకి బస్సు ఏర్పాట్లు అనుకున్నంతగా లేకపోవడంతో కాలినడకన భక్తులు పైకి వచ్చారు. 500 రూపాయలు టికెట్టు తీసుకుని కొండపైకి వచ్చిన కార్ల సంఖ్య అధికంగా ఉండడంతో కొండపైన ఎక్కడ చూసినా కార్ల పార్కింగ్ తో నిండిపోయింది. పరిస్థితిని చూసి భయపడిన కొందరు భక్తులు దర్శనాలు చేసుకోకుండా, ప్రసాదాలను తీసుకోకుండానే వెనుదిరిగి పోయారు.



ఫోటో రైట్ అప్: కార్తీక మాసం ఆదివారం యాదాద్రి కొండపైన పరిస్థితి




## మోడీ పర్యటన రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నది

### సింగరేణి సంస్థలను జలగల్లా పీల్చివేస్తున్నారు: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన రాజకీయ దురుద్దేశంతో కూడిందే తప్ప రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడేలా లేదని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. మోడీ ప్రభుత్వం నొప్పి లేకుండా జలగ ఎలా రక్తాన్ని పీల్చుతుందో అలాగే ప్రధాని మోడీ కూడా సింగరేణి సంస్థ రక్తాన్ని పీలుస్తున్నారని మండిపడ్డారు. సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఈటీ నర్సింహాతో కలిసి నారాయణ ఆదివారం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. అవినీతి కుంభకోణానికి మోడీ ప్రభుత్వమే నాయకత్వం వహిస్తుందని నారాయణ విమర్శించారు. తమ కార్యాలయం లోపలికి ఎప్పుడు రాని పోలీసులు, మోడీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే మాత్రం లోపలికి వచ్చారని.. ఈ పోలీసులు మోడీకి చెందిన కేంద్ర బలగాలా? లేదా కేసీఆర్ పోలీసులా? అనేది కేసీఆర్ తేల్చుకోవాలని సూచించారు. మునుగోడులో బీజేపీ ఓడిపోయిన నేపథ్యంలో ఆ పార్టీశ్రేణులు నిరాశ చెందకుండా ఉండేందుకే మోడీ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చారని నారాయణ అన్నారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్రం దీనిని ప్రైవేటుపరం చేయలేదని.. అందుకే ఈ సంస్థను బతికి ఉండగానే చంపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో పోలవరం, ప్రత్యేక హోదాలాంటి హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ఏపీలో వైకాపా బలంగా ఉండాలని, టీడీపీ బలహీనంగా ఉంటేనే బీజేపీ బలపడాలన్నదే బీజేపీ ఉద్దేశమన్నారు. సీఎం కేసీఆర్ రాజకీయ ఎత్తుగడల్లో తెలివైనవాడని అందుకే మునుగోడులో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకొన్నారని తెలిపారు. సిద్ధాంత, విధానాలతోనే టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినట్టు నారాయణ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి చిల్లరకొట్టుగా ఉంటే.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత హోల్‌సేల్ సింగిల్ విండో కుంభకోణంగా మారిందని నారాయణ మండిపడ్డారు.

## తెలుగు సినిమాలకే తొలి ప్రాధాన్యత

- తదుపరే డబ్బింగ్ చిత్రాలు
- టిఎస్, ఏపి ఎగ్జిబిటర్లకు తెలుగు నిర్మాతల మండలి లేఖ

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** పండుగల సమయాల్లో చిత్రాల విడుదలపై తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కీలక నిర్ణయం తీసుకుంది. అనువాత చిత్రాలను పక్కనపెట్టి తెలుగు సినిమాలకే ప్రాధాన్యత నివ్వాలని ఎగ్జిబిటర్లకు సూచించింది. దీంతో ఈ విషయం సినీ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశమైంది. ముఖ్యంగా వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా తదితర పండుగలకు ఎగ్జిబిటర్లు తెలుగు సినిమాలను ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి స్పష్టం చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎగ్జిబిటర్లకు తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తాజాగా లేఖ రాసింది. తెలుగు చలన చిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకోవడంతో పాటు, నిర్మాతల శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకుందాం అనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపింది. వచ్చే ఏడాది సంక్రాంతి, దసరా పండగలకు స్ట్రయిట్ తెలుగు సినిమాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ విషయంపై ఇప్పటికే 2017 సంవత్సరంలో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి సైతం నిర్ణయం తీసుకుందని ఆ లేఖలో వెల్లడించింది. అంతేకాకుండా స్ట్రయిట్ సినిమాలు ఉండగా, డబ్బింగ్ చిత్రాలకు థియేటర్లు ఎలా ఇస్తామంటూ గతంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఘాటుగా వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా చలన చిత్ర నిర్మాతల మండలి గుర్తు చేసింది. ఈ నిర్ణయాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎగ్జిబిటర్లంతా విధిగా పాటించి తెలుగు సినిమాలకు మాత్రమే ప్రాధాన్యత నివ్వాలని విజ్ఞప్తి చేసింది. కాగా వచ్చే ఏడాది సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య, బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి విడుదలకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోపక్క అనూహ్యంగా నిర్మాత దిల్ రాజు తమిళ హీరో విజయ్‌తో నిర్మించిన ద్విభాషాచిత్రం వారసుడు, అలాగే అజిత్ కుమార్ నటించిన తునీవ్ చిత్రాలను కూడా వచ్చే సంక్రాంతికే విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నారు. వారసుడు, తునీవ్ లాంటి అనువాద చిత్రాలకు రెండో ప్రాధాన్యతగా ప్రదర్శించాలని, కేవలం తెలుగు చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ఎగ్జిబిటర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి తీసుకున్న ఈ నిర్ణయం కాస్తా వివాదాస్పదమవుతోంది.

# భవిష్యత్ మనదే.. టిఆర్ఎస్‌తో పొత్తు కొనసాగుతుంది

- ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అన్ని సీట్లు గెలుస్తాం
- పాలేరులో సిపిఎం పోటీ చేయటం ఖాయం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం రూరల్, నవంబరు 13, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో అమరజీవి చిన్న మొలకయ్య వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. మొలకయ్య స్తూపానికి నివాళులర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ రాకుండా నిలవరించాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమని, సిఎం కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకొని విజయం సాధించారని వివరించారు. మోడీని ఎదుర్కొనే దమ్ము కమ్యూనిస్టులకే ఉందని సిఎం కేసీఆర్ గ్రహించారన్నారు. దీంతో తెలంగాణలో వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం,సిపిఐ,టీఆర్ఎస్ కలిసి పనిచేస్తాయని వివరించారు. ఉమ్మడి ఖమ్మం,నల్లగొండ జిల్లాల్లో అన్ని అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేందుకు అవసరమైన కార్యచరణను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నప్పటికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు నిలదీస్తామన్నారు. ఏది ఏమైనా పాలేరులో ఎర్రజెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామాల్లో సిపిఎం,సిపిఐ,టీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల మధ్య ఏమైనా మనస్పర్ధలు ఉంటే వాటిని సరిచేసుకోవాలని సూచించారు. పాలేరులో సిపిఐ,టీఆర్ఎస్ సిపిఎంకు సహకరిస్తాయని, అదే విధంగా మిగతా నియోజకవర్గాల్లో సిపిఐ,టీఆర్ఎస్ పోటీ చేసిన స్థానాల్లో సిపిఎం కూడా సహకరిస్తుందని తెలిపారు. మతోన్మాద బీజేపీని రాష్ట్రంలోకి రానివ్వకుండా ఉండేందుకే టీఆర్ఎస్‌తో కలిసి ముందుకు సాగుతున్నట్లు వివరించారు.ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, పార్టీ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఊరడి సుదర్శన్‌రెడ్డి,తోట పెద్ద వెంకటరెడ్డి,నందిగామ కృష్ణ,పి.సంగయ్య,తాటి వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు,కె.గురవయ్య,బి. నాగేశ్వరరావు, ఏర్పుల జాని, పి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

వార్త

నిశ్చలమైన,ప్రశాంతమైన మనస్సే మనిషికి గొప్ప భాగ్యం.
-సెయింట్ ఆగస్టీన్

# మాంద్యం ఛాయల్లో ఐరోపా

ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ఛాయలు ఇప్పటికీ కొన్ని దేశాలను వీడటంలేదు. అమెరికానుంచి దారితీసిన ఈ మాంద్యం ఆనాడు ప్రపంచదేశాలను తీవ్రస్థాయిలోప్రభావితం చేసిన సంగతి తెలిసిందే. 1950 తర్వాత నుంచి ఏడు దశాబ్దాలుగా ప్రపంచదేశాలు నాలుగుసార్లు ఆర్థిక మాంద్యం పరిస్థితులు చవిచూసాయి. 1975నుంచి ప్రారంభం అయిన తర్వాత 1982 ఆతర్వాత 1991, ఆ తర్వాత 2009లోను ఈ మాంద్యం నెలకొన్న దేశాలను ఆర్థికపరంగా అతలాకుతలంచేసాయి. ఇపుడు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్ర యూరోపియన్‌కూటమి దేశాల్లో ఆర్థిక మాంద్యం పరిస్థితులను తెచ్చిపెడుతోంది. 2007లోప్రారంభం అయి 2009 మధ్యస్తం వరకూ కొనసాగిన మాంద్యం పరిస్థితుల ఛాయలు ఇప్పటికీకొన్ని దేశాలను వీడలేదు.అత్యంత సుదీర్ఘకాలం ఈ మాంద్యం కొనసాగింది. ఇపుడు ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా అతిపెద్ద ఖండం అయిన ఐరోపాలో అవేపరిస్థితులు కనిపిస్తున్నాయి. మొత్తం 44దేశాల కూటమిలో ఉక్రెయిన్ పుణ్యమా అని ఇంధన సరఫరాలు నిలిచిపోయాయి. కట్టుదిట్టమైన ప్రణాళికలు అమలుచేయలేకపోతే యూరో జోన్‌లో ఆర్థిక మాంద్యం తప్పదని యూరోపియన్ కమిషనర్ పాలో జెంటిలోని స్వయంగాచేసిన హెచ్చరికలు ఇందుకు అద్దంపడుతున్నాయి. ప్రత్యేకించి రష్యా యుద్ధం కారణంగా ఉక్రెయిన్‌లో నెలకొన్న పరిస్థితులు రష్యాదిగుమతులపై ఆంక్షలు ప్రకటించడంతో ఇంధన సరఫరా కొరత ఏర్పడింది. ఐరోపాఖండంలో ప్రతి దేశంలోనూ ఇంధన ధరలపరంగా చుక్కలనంటాయి. ఆర్థిక వ్యవస్థల్లో అనిశ్చితి చోటుచేసుకోవడం, ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నితాకేస్థాయికి పెరిగే ప్రమాదం ఉందని జెంటిలోని చేసిన హెచ్చరికలు ఇపుడు ఐరోపా ఖండంలోని ప్రజలను తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ ఆర్థికసంవత్సరం మొదటి త్రైమాసికంలోనే ఆర్థిక లావాదేవీలు మొత్తం అడుగంటిపోయాయి. ఆర్థిక వృద్ధి ప్రతికూలస్థితిలో పరుగులుపెడుతున్నట్లు అగ్రరాజ్యాల ఆర్థికవేత్తలు అంచనావేసారు. ఉక్రెయిన్‌యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిపరిస్థితులు ఇపుడు యూరోపియన్ కూటమి మొత్తం దేశాలను ఆవహించింది. దేశానికి తలమానికం అయిన స్థూల దేశీయోత్పత్తి మొదటి త్రైమాసికంలో 0.3శాతంకుచేరుకుంది. ఐరోపాకూటమిలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లుతున్న జర్మనీలో కూడా ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకుచేరింది. వచ్చే ఏడాదినాటికి 0.6శాతంమేర క్షీణిస్తుందని ఆర్థికవేత్తల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం యూరోజోన్‌లో జిడిపివృద్ధి 3.2 శాతంగా మాత్రమే ఉందని తేలింది. అయితే ఇంధన ధరలపెరుగుదల, ద్రవ్యోల్బణం శరవేగంగా పెరుగుతుండటం వంటివి ఆర్థిక మాంద్యంవైపు వెళుతున్నామనడానికి సంకేతాలుగా ఉన్నాయి.రష్యా తన యుద్ధకాండను ముగించేపరిస్థితులు సమీప భవిష్యత్తులో కనిపించనందున ఈ ధరలపెరుగుదలతో ఆర్థికవృద్ధి మరింత అడుగంటుతుందని యూరోకూటమి దేశాలు కలవరపడుతున్నాయి. 2002 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 8.5శాతంగా ఉంటే 2023 ఆర్థికసంవత్సరంలో 6.1 శాతంగా ఉంది. అంతకుముందు వేసిన అంచనాలకంటే రెండు పాయింట్లు ఎక్కువ నమోదయింది. మరింత గరిష్టస్థాయికి చేరుకునే ప్రమాదం ఉందని ఈ ఏడాది చివరి నాటికి ద్రవ్యోల్బణం పతాకస్థాయికి వెళుతుందని సాక్షాత్తూ యూరోపియన్ కమిషనరే ప్రకటించారు. తన గ్యాస్ గోదాములను నింపుకుని ఇంధన నిల్వలు పెంచుకోని పక్షంలో వచ్చే ఏడాదికూడా యూరోపియన్ కూటమిలో ద్రవ్యోల్బణం ఎంతమాత్రం తగ్గేపరిస్థితి ఉండదని ఆయన హెచ్చరించారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రమాణిక ద్రవ్యోల్బణం 2024నాటికి రెండుశాతంగా ఉంటుందని అంచనావేస్తే ఆర్థిక నిపుణులు మాత్రం 2.6శాతంగా ఉంటుందని చెపుతున్నారు. ద్రవ్యోల్బణం కట్టడికి యూరోపియన్ సెంట్రల్‌బ్యాంకు వడ్డీరేట్లనుపెంచినప్పటికీ ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధప్రభావం ఇప్పటికీ కనిపిస్తోంది. అందువల్లనే సెంట్రల్ బ్యాంకు అధ్యక్షురాలు క్రిస్టినా లాగార్డే మాట్లాడుతూ యూరోజోన్‌లో ఆర్థిక మాంద్యం నెలకొనే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని,ముందు ద్రవ్యోల్బణం కట్టడిచేయకుంటే మరింతగా ఈపరిస్థితులు ఎదుర్కొనాల్సి ఉంటుందనిహెచ్చరించారు. అంతకుమించి నిరుద్యోగం కూడా తగ్గాల్సి ఉంది. ఇక యూరోపియన్ దేశాల మొత్తం బడ్జెట్‌లోటు మరోసారి పెరిగే ప్రమాదం కూడా ఉంది. 2022లో 3.4శాతం ఉన్న ఈ లోటు 2023లో 3.6శాతానికి చేరుతుందని అంచనా. అందువల్లనే ఇపుడు ఆర్థిక క్రమశిక్షణపై యూరోపియన్ యూనియన్ సంస్కరణలు తీసుకు రావాలని యోచిస్తోంది. ఉక్రెయిన్‌పైయుద్ధం విరమించాలని అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్, నాటో దేశాలు రష్యాపై విధించిన ఆంక్షల ఫలితంగా అక్కడి నుంచి వచ్చే గ్యాస్, ఇతర చమురు సరఫరా నిలిచిపోయింది. గ్యాస్‌గ్రిడ్ బేస్‌లైన్ నుంచి మొత్తం సరఫరాను నిలిపివేయడంతో ఇయు కూటమి దేశాల్లో నెలకొన్న ఇంధన సంక్షోభం రానురాను మరింత ముదురుతోంది. మాంద్యం పరిస్థితులు అధిగమించాలంటే ప్రత్యేకించి ఉపాధి పెరగాలి,నిరుద్యోగం తగ్గాలి. ప్రభుత్వ వ్యయాలు పెరగాలి. పన్నుల రాబడిని క్రమబద్ధీకరించుకోవాలి.పెట్టుబడులు, ఉత్పత్తి సేవల రంగాలను మరింత ప్రోత్సహించని పక్షంలో రానురాను ఆనాటి ఆర్థిక మాంద్యం చీకటిరోజులు మళ్లీ యూరోపియన్ దేశాలను చుట్టుముడతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కానీ, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.



విల్‌రోగర్స్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింటో

## ప్రజావాక్కు



### కొరవడిన చిత్తశుద్ధి

మానవాళి మనుగడకు పెను సవాల్ విసురుతున్న వాతావరణ సమస్యలపై విస్తృతస్థాయిలో సమాలోచనలు జరపడమే లక్ష్యంగా ఈజిప్టులో ప్రారంభమైన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ (కాప్)-27 సదస్సు చిత్తశుద్ధిని పలువురు పర్యావరణ, సామాజికవేత్తలు తప్పుపడుతున్నారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈవాతావరణ సదస్సులో దాదాపు 200 దేశాల నుంచి 35 వేలమంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలు,వివిధదేశాల నేతలుపాల్గొంటున్నారు. సదస్సు స్పాన్సర్‌షిప్ కాలుష్యకారక కంపెనీ కోకోకోలాలకు రూ.3,500 కోట్లతో అప్పగించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాగే ఈ సదస్సులో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు వ్యక్తిగత విమానాల్లో రావడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిత్తశుద్ధిలేని భారీ సమావేశాలు నిష్ప్రయోజనంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఆహారపదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది.ముఖ్యంగా హోటల్స్,బేకరీలు, ఫ్రై సెంటర్లలో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం,అల్సర్‌కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు.సంబంధిత ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారుచేసి విక్రయిస్తూ ఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారినపడి అనారోగ్యసమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నగర ప్రజలకు నరకం!

ఇటీవలికాలంలో రాష్ట్రంలో ప్రముఖుల పర్యటన అంటే ఆయా ప్రాంతాల ప్రజలు హడలెత్తిపోతున్నారు. పోలీసుల అత్యుత్సాహంతో రోజుల తరబడి నిర్బంధాలు, ఆంక్షలతో ప్రజలు అష్టకష్టాలు పడవలసి వస్తుంది. ఇక రెక్కాడితే కానీ డొక్కాడని పేదప్రజల బతుకు మరింత దుర్భరంగా మారింది. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవారూ తీవ్రంగా నష్టపోతున్నారు.ఎక్కడ పడితే అక్కడ సమావేశాలు నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌జామ్, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పక్కదారిపడుతున్న పేదల బియ్యం

పేదలు కడుపు నిండా తినాలనే ఉద్దేశంతో రూపాయికే కిలో చొప్పున ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం రాష్ట్రంలో నిర్విఘ్నంగా పక్కదారి పడుతున్నది. పేదవాడి ముంగిట చేరి వారి ఆకలి తీర్చాల్సిన పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. ప్రతినెలారేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న బియ్యాన్ని స్థానిక కిరాణా షాపుల వారు, ఇతర చిరు వర్తకులు లబ్ధిదారుల నుంచి చౌకగాకొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. కొందరు రేషన్‌డీలర్లే లబ్ధిదారుల నుంచి బియ్యం తీసుకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకుఅధికారులు అప్పుడప్పుడు తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తున్నప్పటికీ ఈ ప్రక్రియను పూర్తిగా అరికట్టలేకపోతున్నారు. పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతూనేఉంది. పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహించి పట్టుకుంటున్నప్పటికీఫలితం లేకుండాపోతోంది. అక్రమ రేషన్ దందాలో పట్టుబడి అరెస్టు కావడం, ఆపై బయటకొచ్చి మళ్లీతమదారితమదేఅన్నట్లు అక్రమార్కులు వ్యవహరిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

### కాలుష్యానికి కారణాలు వెతకాలి

దేశంలో జరుగుతున్న వాయు,ధ్వని, జల కాలుష్యానికి కారణాలు వెతకాలి. అందుకు ప్రభుత్వం నివారణా చర్యలు తీసుకోవాలి. దేశరాజధాని ఢిల్లీలో వాయు, శబ్దకాలుష్యాలు అధికంగా నమోదు అవుతుండడం విచారకరం. ఢిల్లీతోపాటు దేశంలో అతిపెద్ద నగరాల్లో కూడా వాయు, శబ్ద, జల కాలుష్యాలు జరుగుతున్నాయి. కాలుష్యం ముఖ్యంగా మోటారు వాహనాల ద్వారా, పరిశ్రమలద్వారా, వంట చెరుకు కాల్చడం వల్ల జరుగుతుంది. కావున ప్రభుత్వం కాలుష్యానికి కారణాలు తెలుసుకొని కాలుష్యాన్ని నివారించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### రాయితీని పునరుద్ధరించాలి

జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రైల్వేశాఖ ప్రయాణాలలో రాయితీని కల్పించేది. ఈ రాయితీ స్లీపర్ తరగతిలో75శాతం వరకు ఉండేది. కరోనా నేపథ్యంలో ఈరాయితీని నిలిపివేశారు. అప్పట్లో క్రీడా పోటీలు జరగకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందిపడలేదు.ఇప్పుడు అన్ని చోట్ల క్రీడాపోటీలు జరుగుతున్నా ప్రయాణంలో రాయితీ లేకపోవడంతోక్రీడాకారులకు ప్రయాణం భారంగా మారింది.

-ఎన్.అంజనేయులు, నెల్లూరు జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# వనరులు,అవకాశాలు అందరికి అందాలి!

దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ బడుగువర్గాల్లో అభివృద్ధి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో అసలు రిజర్వేషన్ల విధానంపైనే సమీక్ష జరగాలని బడుగువర్గాలు కోరుతున్నాయి. భారత దేశం అంటే కులాలతో కూడిన సమాజం. కులాలు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. అందువల్ల ప్రభుత్వం జనాభా లెక్కలను కులాలవారీగా సేకరించి, ఏ కులం జనాభాఎంత మంది ఉన్నారో లెక్క తేల్చాలి. ఆయా కులాల జనాభాను బట్టి సమాజంలో ఉన్న రాజకీయ పదవులు, వనరులు, అవకాశాలు వారికి సమానంగా పంపిణీ చేయాలి. నిజంగా కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒబిసి సంఘాలు కోరుతున్నట్లుగా రానున్న రోజులలో జనాభా లెక్కల సేకరణను కులాల వారీగా సేకరించి, దేశంలో వనరులు, అవకాశాలు అన్ని కులాలకు సమానంగా అందేలా చూడాలి.



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

నిత్యం ఒబిసిల సంక్షేమం గురించి మాట్లాడే ప్రధాన రాజకీయ పార్టీలు సుప్రీంకోర్టు ధర్మాసనం పది శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్స్‌పై చెప్పిన తీర్పును అధికార, ప్రతిపక్షాలు స్వాగతించడం చూస్తుంటే నోటితో రమ్మని నొసటితో ఎక్కిరించినట్లుగా ఉంది. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకొంటే కేంద్రంలో దీర్ఘకాలం పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి, తర్వాత నిత్యం హిందుత్వం గురించి మాట్లాడే బిజెపిలకు బిసిల సంక్షేమం విషయంలో ఏనాడు చిత్తశుద్ధిలేదు. ఈ తీర్పు నేపథ్యంలో రిజర్వేషన్లు రద్దు చేసి, దేశంలోని అన్ని కులాల ప్రజలకు వారి వారి సంఖ్యను వనరులు, అవకాశాలు సమానంగా పంచాలని కోరుకుంటున్నారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిషు ఇండియా హయాంలో 1931లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో స్వాతంత్ర్యం అనంతరం జరిగిన రెండో రౌండ్ టేబుల్ సమావేశాలలో ఎస్సీ,ఎస్టీలతో పాటు బిసీలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరగా నాటి కాంగ్రెస్‌నేతలు తిరస్కరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడూ బిసిల సంక్షేమం గురించి మాట్లాడలేదు. అంతేకాకుండా జనతా పార్టీ ప్రధాన మంత్రి మురార్జీదేశాయ్ నియమించిన బి.పి. మండల్ కమిషన్ ఒబిసిలకు కనీసం 27 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సూచిస్తూ సమర్పించిన నివేదికను మురార్జీ తర్వాత ప్రధానమంత్రులుగా చేసిన శ్రీమతి ఇందిరాగాంధీ కానీ, రాజీవ్ గాంధీకాని పట్టించుకోలేదు.ఇక భారతీయ జనతాపార్టీ విషయానికి వస్తే నేషనల్ ఫ్రంట్ ప్రధాన మంత్రిగా ఉన్న వి.పి. సింగ్ మండల్ కమిషన్ సూచనలను అమలు చేయాలని నిర్ణయించినప్పుడు బిజెపి స్వయంగా మండల వ్యతిరేక ఉద్యమం నిర్వహించింది. అగ్రకులాలు నిర్వహించిన ఆ వ్యతిరేకత ఉద్యమాన్ని పట్టించుకోకుండా బిసిల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మండల్ కమిషన్ నివేదికను వి.పి.సింగ్ అమలు చేయగా బిజెపి నేషనల్ ఫ్రంట్‌కు మద్దతు ఉపసంహరించి వి.పి.సింగ్ ప్రభుత్వం కూలిపోవడానికి కారణమైంది. నిత్యం హిందుత్వం గురించి జపం చేసే బిజెపి ఒబిసిలలో 99శాతం ప్రజలు హిందువులు అయినప్పటికీ అగ్రకుల అహకారంతో మండల కమిషన్ నివేదికను వ్యతిరేకించడం ద్వారా తన మనువాద ధోరణులను బహిర్గతం చేసుకొంది. అసలు రిజర్వేషన్లు రద్దు చేయాలనే లక్ష్యంతో ఉన్న బిజెపి నేతలు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించడంలో ఆశ్చర్యం లేదు.ఈ సందర్భంగా ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్‌పై చెప్పిన తీర్పును కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత ఎంపి మాత్రమే వ్యక్తిగతంగానైనా నిరసన తెలుపడం అభినందనీయం. అనేక సందర్భాలలో సుప్రీం కోర్టు విధించిన 50శాతం బోర్డర్ లైన్‌ను దాటకూడదంటూ తీర్పు చెప్పిన సుప్రీం న్యాయమూర్తులు తమ లక్ష్మణరేఖను తామే అతిక్రమించినట్లయింది. అంతేకాకుండా ఆనాడు రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే అంశాన్ని తొమ్మిది మంది న్యాయమూర్తులు తీర్పు చెప్పారు. కాని నేడు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన






బెంచ్ తొమ్మిది మంది న్యాయమూర్తుల తీర్పును పట్టించుకోలేదు. మండల్‌కమిషన్ ఒబిసిల రిజర్వేషన్‌కు సంబంధించి ఇచ్చిన నివేదికలో 'సమాజంలో ఒబిసి జనాభా 52 శాతం ఉందని, కానీ సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని తీర్పు చెప్పినందున ఆ తీర్పును గౌరవిస్తూ కేవలం 27శాతం రిజర్వేషన్ మాత్రమే సూచిస్తున్నట్లు పేర్కొంది. ఇదే సందర్భంగా ఇడబ్ల్యుఎస్ తీర్పు విషయంలో కులతత్వం గురించిన ఆరోపణలు కూడా వచ్చాయి. సహజంగా ప్రసవవేదన ఎంత బాధగా ఉంటుందో గర్భం దాల్చిన మహిళ మాత్రమే చెప్పగలదు.అదే విధంగా అంటరానివారిగా వందల సంవత్సరాలుగా వివక్షత గురైన వారికి మాత్రమే ఆ బాధ ఏమిటో అర్థం అవుతుంది. తీర్పు చెప్పిన ముగ్గురు న్యాయమూర్తులలో ఒక్కరు కూడా రిజర్వేషన్ సామాజిక వర్గాలకు చెందినవారు లేరు. రిజర్వేషన్ ఏర్పాటు మూలకారణమైన వివక్షత, సామాజిక వెనుకబాటు తనానికి సంబంధించిన బాధ ఎలా ఉంటుందో వారికి తెలియదు. అందువల్ల రిజర్వేషన్ వర్గాల బాధ ఏమిటో వారికి అర్థంకాదు. రాజ్యాంగంలో ఆర్థిక వెనుకబాటు ప్రాతిపదికన ఏర్పడలేదనే విషయం అందరికీతెలుసు. అయినా లేనిపోని లాజిక్‌లతో ఆర్థిక వెనుకబాటు రిజర్వేషన్‌లు కల్పించడం ఆశ్చర్యంగా ఉంది. అంతేకాకుండా ఆర్థిక వెనుకబాటు నేపథ్యంలో కల్పించిన 10 శాతం రిజర్వేషన్‌లను కేవలం అగ్రవర్ణాలలో పేదలకే పరిమితం చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈ సందర్భంగా కొంతమంది అగ్రకులాలకు చెందిన పార్లమెంటుసభ్యులు 'అసలు రిజర్వేషన్లను అంబేద్కర్ రెండు పర్యాలు మాత్రమే అమలు చేయాలని చెప్పారు కానీ రిజర్వేషన్లు అమలు అవుతూనే ఉన్నాయి.' అందువల్ల సుప్రీం తీర్పు సమంజసమేనని అంటున్నారు. అంబేద్కర్ రిజర్వేషన్లను రెండు లేక మూడు పర్యాయాలు మాత్రమే అనిచెప్పిన మాటనిజమే.కానీ ఆయన ఇదే సమయంలో ప్రధాన మంత్రి కొడుకు రిక్షా కార్మికుని కొడుకు, ప్రభుత్వ ఉద్యోగి కొడుకు, రోజువారి కూలీ కొడుకు ఒకే తరగతి గదిలో చదవాలి. అందరికీ సమానమైన విద్యా అవకాశాలు కల్పించాలి' అని కూడా చెప్పారు. కాని నేడు పెద్దవాళ్ల పిల్లలు ఎసి పాఠశాలల్లో, టెక్నో స్కూల్స్, పబ్లిక్‌స్కూల్స్‌లో ఉన్నత శ్రేణి సదుపాయాలు అనుభవిస్తుంటే బడుగు వర్గాల పిల్లలు మాత్రం మున్సిపల్ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులు, బడాబాబులు పిల్లలతో పోటీ పడాల్సివస్తోంది. నిజానికి రిజర్వేషన్లు అవసరం లేదనుకొంటే ప్రైవేట్ విద్యాసంస్థలన్నీ రద్దుచేసి, కేవలం ప్రభుత్వ విద్యాసంస్థలను మాత్రమే ఉంచాలి. ప్రధాన మంత్రి కొడుకు దగ్గర నుంచి రిక్షా కార్మికుని కొడుకు వరకు అందరూ ప్రభుత్వ సంస్థలలోనే చదివేలా చేయాలి. నిత్యం దేశభక్తి, హిందుత్వం, ఒకే దేశం, ఒకే చట్టం అని ప్రకటనలు చేసే నేతలకు చిత్తశుద్ధి ఉంటే దేశంలో ఉన్న వనరులు, అవకాశాలు ప్రజలందరికీ సమానంగా అందేలా చేయాలి. దశాబ్దాలుగా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ బడుగు వర్గాల్లో అభివృద్ధి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో అసలు రిజర్వేషన్ల విధానంపైనేసమీక్ష జరగాలని బడుగు వర్గాలు కోరుతున్నాయి. భారతదేశం అంటే కులాలతో కూడిన సమాజం. కులాలు అభివృద్ధి చెందితే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. అందువల్ల ప్రభుత్వం జనాభా లెక్కలను కులాలవారీగా సేకరించి, ఏ కులం జనాభా ఎంత మంది ఉన్నారో లెక్క తేల్చాలి. ఆయా కులాల జనాభాను బట్టి సమాజంలో ఉన్న రాజకీయ పదవులు, వనరులు, అవకాశాలు వారికి సమానంగా పంపిణీ చేయాలి. నిజంగా కేంద్రప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే ఒబిసి సంఘాలు కోరుతున్నట్లుగా రానున్న రోజులలో జనాభా లెక్కల సేకరణను కులాల వారీగా సేకరించి, దేశంలో వనరులు, అవకాశాలు అన్ని కులాలకు సమానంగా అందేలా చూడాలి. ●

# సమాన వేతనంతోనే మహిళా సమానత్వం సాధ్యం

రావుశ్రీ

ప్రపంచ జనాభా త్వరలో 800కోట్ల మైలురాయి చేరుతుంది అని అంచనా వేస్తున్నారు. ప్రపంచజనాభాలో మహిళలు 49.58శాతం కాగా, నిష్పత్తి ప్రకారం 101.68:100 మంది ఉన్నట్లు గణాంకాలుచెబుతున్నాయి.ఇక భారత్‌లో48.04 శాతం మహిళలు ఉన్నట్లు, నిష్పత్తి ప్రకారం 1000:948గా ఉన్నట్లు తెలుస్తోంది. అనగా దాదాపు సగంమంది మహిళలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.అదేవిధంగా,అనేక రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నా వేతనాలు మాత్రం నేటికీ అనేకదేశాల్లో సమానంగా లేకపోవడంగమనార్హం. ఒకే పని స్త్రీ, పురుషులు సమానంగా చేస్తున్నా ఒకే ప్రతిఫలం వస్తున్నా వేతనాల్లో తారతమ్యం భారీగా ఉంటుంది. మహిళల పట్ల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఇటీవల భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు పురుషుల క్రికెట్ క్రీడాకారులతో సమానంగా మహిళా క్రికెట్ క్రీడాకారులకు సమాన వేతనం ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం.1976 'సమాన వేతనచట్టం' అమలులోకి వచ్చినా నేటికీ అనేకరంగాల్లో అమలు కాకపోవడం దురదృష్టం. ప్రభుత్వాలు,కార్మికశాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలి. మహిళల హక్కుల కోసం, వేతనాలకోసం, సమానత్వం కోసం కృషి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయరంగంలో, అసంఘటిత రంగాల్లో మరీఎక్కువగా ఈ అసౌమ్యతాలు ఉన్నాయి. మన భారతదేశంలో నేటికీ పితృస్వామిక కుటుంబ వ్యవస్థ అమలు అవుతున్న నేపథ్యంలో పురషాధిక్యత సమాజం నేటికీ కొనసాగుతోంది. చాలా కుటుంబాల్లో వేతనాలు పొందుతున్న మహిళలు ఎటియం కార్డులు, ఆర్థిక అంశాలు అన్నీ దాదాపుగా పురుషులు ఆధీనంలో ఉండుట గమనార్హం. నేటికీ అనేక కుటుంబాల్లో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకుచదువు,ఆస్తి విషయాల్లోసమాన అవకాశాలు కల్పించడం లేదు.బాల్యవివాహాలు జరుగుతున్నాయి. 2020 ఆగస్టులో సమాన ఆస్తి హక్కు కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు ఏమేరకు అమలు జరుగుతుందో పరిశీలనచేయాలి. వరల్డ్ ఇన్ ఈక్వాలిటీ రిపోర్టు 2022 ప్రకారం భారతదేశంలో 82 శాతంపురుషులు, ఒకరకమైన వేతనాలు పొందుతూ ఉంటే, అవే వేతనాలు కేవలం 10శాతం మహిళలు పొందుతున్నారు అని తెలిపింది.అనగా ఎంత భారీ వ్యత్యాసం ఉందో తెలుస్తుంది. చాలామంది శారీరక శ్రమ చేస్తున్న మహిళలు నిరక్షరాస్యులే.



వీరిలో చాలా మందికి ఒకే పనికి పురుషులతో సమానంగా వేతనాలు లభించడం లేదు.పట్టణప్రాంతాల్లో కూడా ఇదేపరిస్థితి కనిపిస్తోంది. చాలా తక్కువ మంది మహిళలకే సరైన వేతనం అందుతుంది.ఏమైనా పోరాటాలు చేయాలని భావిస్తే, అంత కంటే తక్కువ వేతనానికి పనిచేయడానికిఅనేక మంది మహిళలు సిద్ధంగా ఉండుటచే, మహిళలకు సమాన వేతనం అందని ద్రాక్ష వలే ఉండటం గమనార్హం. ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరం 146 దేశాల్లో లింగ సమానతవ్వంపై పరిశీలన చేయగా, మన భారతదేశం 135వ స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. దేశం అభివృద్ధి చెందుతుంది అని పాలకులు, ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్న తరుణంలో ఈ వివక్షతపై వారిచ్చే సందేశం ఏమిటి? నేటికీ మహిళా బిల్లు ఆమోదం పొందకుండా, పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉండుట దేనికి నిదర్శనం? ఆలోచన చేయాలి.మహిళల హక్కులు,వేతనాల కోసం సమానత్వం కోసం ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేయాలి. దేశంలోనూ ఆ మాటకు వస్తే ప్రపంచవ్యాప్తంగా మహిళలను ద్వితీయశ్రేణి పౌరులుగా చూడడం జరుగుతుంది. వినోదరంగం, మెడిసిన్, లా, స్పోర్ట్స్ వంటి రంగాల్లో మహిళలు వేతనపరంగా మరింత వివక్షత ఎదుర్కొంటున్నారు. 2018లో ఫోర్బ్స్ పత్రిక ప్రకటించిన 100 మంది అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటున్న అథ్లెటిక్స్‌లో ఒక మహిళ లేకపోవడం గమనార్హం. ఇక ప్రస్తుతం కొన్నిలక్షల మంది ఉపాధి పొందుతున్న సాఫ్ట్‌వేర్ రంగంలోనూ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనూ,మెడికల్‌రంగంలోనూ పనిచేస్తున్న పురుషులు కంటే, మహిళలు తక్కువ వేతనం తీసుకుంటున్నట్లు సమాచారం. ప్రపంచ ఆర్థిక ఫోరం నివేదిక ప్రకారం డాక్టర్లలోనూ మహిళలు తక్కువ వేతనం తీసుకుంటున్నట్లు తెలిపారు. మనదేశంలో 15 శాతం మంది మహిళలు న్యాయవాదులుగా ఉన్నారు.పురుష న్యాయవాదులు ఎక్కువ ఫీజులు తీసుకుంటున్నారు అని తెలుస్తోంది. అహ్మదాబాద్ ఐ.ఐ.యస్ సంస్థ నివేదిక ప్రకారం పురుషులతో సమానంగా చదువుకుని ఒకే పనిచేస్తున్న మహిళలు, వేతనాల విషయంలో వివక్షత ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.కావున ఇటువంటిపరిస్థితుల్లో పురుషులతో సమానంగా మహిళలు వేతనాలు, హక్కులు సాధించాలి అంటే మహిళలు మరింత విద్యావంతులుగామారి,చట్టాలపై అవగాహన పెంచుకోవాలి. కుటుంబ స్థాయి నుంచి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల సమానత్వం చూపించాలి.కార్మికశాఖ తనిఖీలు నిర్వహించాలి. మీడియా, స్వచ్ఛందసంస్థలు ముఖ్యంగా పురుషులు కూడా మహిళా సాధికారత కోసం సహకారం అందించాలి. అప్పుడు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా మహిళలు మరెంతో అభివృద్ధి చెంది, స్వయం సమృద్ధి సాధించుటకు వీలు కలుగుతుంది. ●

# అర్థవంతమైన జీవితాలకు అర్థాంతర ముగింపు ఎందుకు?

ఎస్.సత్తిరాజు

నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన వేళ, బలవంతంగా అంతిమ శ్వాసవదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతో మంది జీవితాలను బలితీసుకుంటున్నాయి.సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు, అవమాన భారంతో మరికొందరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతున్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా,కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనోక్లేశాలు సంభవించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయనీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంరతంగా తుది శ్వాస విడిచే తీవ్రమైన మానసిక రుగ్మతను క్లుప్తంగా 'ఆత్మహత్య' అని నిర్వచించవచ్చు. ప్రతి మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరుగుతుంటాయి.ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నంత వరకే. మనసున్నంత వరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణంపోయిన తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మన శరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగుకాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకారంతో అధికృతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశహర్మ్యాల్లో విహరించినా, పట్టు పరుపులపై పవళించినా, పూరిగుడిసెలో, కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్ల కట్టల మధ్య బంగారు ఆభరణాలమధ్య ఆడంబరంగా దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్ను మూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మధనం సాగాలి. ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి.విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపుతిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటు మానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలతో సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ, కరెన్సీ పాన్పుల మీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం.పలు రోగాలతో ప్రతి నిత్యం చస్తూ బతుకుతూ,బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవల్లా, బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే! ఏదో సాధించాలని ఆరాటమే! తినడానికి తిండిలేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్ని పోరాటాలు చేసినా, తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనారోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతున్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధించుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించడమెందుకు? గాలిలో దీపాల్లా ఎప్పుడూ ఆరిపోతామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు?డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్టకొట్టడం దేనికి? అహంకారంతో విర్రవీగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి, వారి స్వేచ్ఛను హరించి మనో వేదనకు గురిచేసి,ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికిసంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వలన మంచి చెడుల మధ్యవిచక్షణ గుర్తించకపోవడం వలనఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలుకారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఆరోగ్యసమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. ఏ హృదయంలో ఎలాంటి బడబాగ్నిజ్వాలలు పెల్లుబికుతున్నాయో, ఎవరి స్వార్థం కన్నీళ్లు పెట్టిస్తున్నదో, ఎవరి హింస వేదనగా మారి మనసును అల్లకల్లోలం చేస్తున్నదో ఎవరికి తెలుసు? ధనవంతులు కావచ్చు పేదవారు కావచ్చు. జీవితంలో మనశ్శాంతికరువై తీవ్ర మనోవేదనకు గురై అర్థాంతర మరణాలకు చోటివ్వడం చూస్తున్నాం.కొంతమంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి,మనో వ్యాకులతకు గురవుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారికి ధనిక, పేద అనే తారతమ్యం లేదు. పలు కారణాలతో బలవంతంగా దీర్ఘశ్వాస వదలి శాశ్వత నిద్రలోకి జారుకుంటున్న వారి జీవితాల్లో చోటు చేసుకుంటున్న సంకట పరిస్థితులను రేఖా మాత్రంగానైనా స్పృశించాలి. వ్యసనాలకు బానిసలై, విలాసాలకు అలవాటుపడి, డబ్బు చేతికందక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిని మనం చూస్తున్నాం. నచ్చిన వారితో పెళ్లి జరగలేదని కొంతమంది తల్లిదండ్రులు తమ విలాసాలకు డబ్బు ఇవ్వలేదని,తమ కోరికలు తీర్చడం లేదని మరికొంత మంది సునాయాసంగా ప్రాణాలు తీసుకోవడం అజ్ఞానం. ఇలాంటి అసమంజసమైన కారణాలతో మరణించే వారిని మార్చడం చాలా తేలిక.కాని అలాంటి ప్రయత్నాలు చాలాతక్కువ జరుగుతున్నాయి. ఆర్థిక ఇబ్బందులతో, అప్పుల బాధలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా కొంతవరకైనా ఆత్మహత్యలను కట్టడి చేయవచ్చు. ●

# ఒక్కరోజులోనే రూ.32కోట్ల బంగారం సీజ్



## ముంబయి ఎయిర్‌పోర్టులో 61 కిలోల బంగారం స్వాధీనం

**ముంబయి, నవంబరు 13:** ముంబయి ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు సుమారు 61 కిలోల బంగారాన్ని ఒక్కరోజులోనే స్వాధీనంచేసుకున్నారు. ఈ మొత్తం విలువ 32 కోట్లరూపాయలవరకూ ఉంటుందని అంచనా. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విదేశాలనుంచి వస్తున్న ప్రయాణికులనుంచి ఈ మొత్తం స్వాధీనంచేసుకున్నారు. ఒక్కరోజులో ఇంతభారీ మొత్తంలో బంగారం పట్టుబడటం ఇదే మొదటిసారి. ఏడుగురుప్రయాణీకుల నుంచి ఈ బంగారం స్వాధీనంచేసుకున్నారు. ఐదుగురు పురుషులు, ఇద్దరు మహిళలను ఇందుకు సంబంధించి అరెస్టుచేసినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. నలుగురు భారతీయులు టాంజానియానుంచి తిరిగి వస్తూ కిలో బరువైన బంగారం కడ్డీలను మోసుకువస్తున్నట్లు గుర్తించారు. ప్రత్యేకించి రూపొందించిన బెల్ట్‌లలో, దుస్తుల్లో లెక్కకుమించిన జేబుల్లోను ఉంచి వీటిని తీసుకువచ్చారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో తయారయిన బంగారం కడ్డీలు 53 కిలోల తూకం ఉన్నవాటిని వీరినుంచి స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ 28.17 కోట్లు ఉంటుంది. వారికి నడుముట్టూ ఉన్న బెల్ట్‌లలో ఈ కడ్డీలను తీసుకువచ్చారు. సూడానీకు దేశస్తుడు ఒకడు దోహాలోని అంతర్జాతీయ ఎయిర్ పోర్టులో వీరికి అందించాడు. ఈ నలుగురిని అరెస్టుచేసి 14 రోజులపాటు జ్యుడిషియల్‌కస్టడీకి పంపించారని కస్టమ్స్ అధికారులు తెలిపారు. అలాగే దుబాయినుంచి వస్తున్న మరో ముగ్గురు వ్యక్తులనుంచి ఎనిమిది కిలోల బంగారాన్ని స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ 3.88 కోట్లుగా ఉంటుంది. ఈ ముగ్గురిలో ఇద్దరు మహిళలు మైనం ముద్ద రూపంలో ఉన్న బంగారాన్ని వీరు తరలిస్తున్నట్లు తేలింది. ప్రయాణీకులు ధరించిన జీన్స్‌లోని నడుం కిందిభాగంలో వీటిని దాచి మరీ ప్రయాణిస్తున్నట్లు తేలింది. వీరిలో ఒక మహిళ 60 ఏళ్లవయసులో వీల్‌ఛైర్‌లో కూడా వస్తోంది. ఈ ముగ్గురినీ కూడా అరెస్టుచేసి జ్యుడిషియల్ కస్టడీకి పంపించినట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు.

# అమిత్‌షా కేసులో హాజరయ్యా..!



## అయితే లీడ్‌కౌన్సిల్ రామ్‌జెత్మలానీ

## కొలీజియం వ్యవస్థలో ఖచ్చితత్వం నూరుశాతం

### మాజీ చీఫ్ జస్టిస్ యుయు లలిత్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** న్యాయవ్యవస్థలు అత్యున్నతస్థాయి నియామకాలకు సంబంధించి ఏర్పాటయిన కొలీజియం వ్యవస్థ సరైనదేనని, ఒక ప్రణాళికాబద్ధంగా ఏర్పడి న్యాయమూర్తుల నియామకాల్లో అనేక అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని ఎంపికచేసిన పేర్లను ప్రభుత్వానికి పంపిస్తుందని మాజీ ప్రధాన న్యాయమూర్తి యుయులలిత్ పేర్కొన్నారు. 74 ఏళ్ల పదవీకాలంలో ఆయన పదివేలకుపైగా కేసులను పరిష్కరించి తీర్పులు వెలువరించిన ఘనతను సాధించిన లలిత్ రెండు, మూడు, ఐదుగురుసభ్యులున్న ధర్మాసనాలను పర్యవేక్షించిన లలిత్ కేసులపరిష్కారంలో టి20 టోర్నీ తరహాలో ఆయన స్వల్ప వ్యవధి కాలంలోనే పరిష్కరించగలిగారు. ఈసందర్భంగా ఒక ఆంగ్లఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రీంకోర్టుకు, వివిధ హైకోర్టుల్లో న్యాయమూర్తుల నియామకాల్లో కొలీజియం వ్యవస్థ ఖచ్చితంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొలీజియం వ్యవస్థపై కేంద్రన్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు చేసిన వ్యాఖ్యలకు ఆయన ధీటుగా స్పందించారు. మంత్రి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని తన వరకూ తాను కొలీజియం ఖచ్చితత్వం వ్యవస్థగా చెప్పగలనని మాజీ సిజెఐ తెలిపారు. ఎంతో నమ్మ్యాయతో అనేక కోణాలను పరిశీలించి కాని ఎంపిక చేసిన న్యాయమూర్తుల జాబితాను ప్రభుత్వానికి పంపించామని ఆయన అన్నారు. అంతకుముందే కేంద్ర మంత్రి కొల్లీజియం వ్యవస్థపై భారత ప్రజలు సంతృప్తిగా లేరని, రాజ్యాంగంలోని పొందుపరిచిన అధికరణాల ప్రకారం న్యాయమూర్తుల నియామకాలు, బదలీలు ప్రభుత్వమే చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత కొలీజియం వ్యవస్థకు చీఫ్‌జస్టిస్ చైర్మన్‌గాను, సుప్రీంలోని సీనియర్ న్యాయమూర్తులు సభ్యులుగాను ఉండి న్యాయమూర్తులను ఎంపికచేసి ప్రభుత్వానికి సిఫారసుచేస్తారు. అయితే సుప్రీంకోర్టులో 34 మంది న్యాయమూర్తులు అవసరం కాగా ఇప్పటివరకూ 27 మంది మాత్రమే ఉన్నారు. మరికొందరి పేర్లను పంపించినప్పటికీ ప్రభుత్వం వద్దనే పెండింగ్‌లో ఉండిపోయిందని జస్టిస్ తన పదవీకాలంలో లలిత్ అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అలాగే సుప్రీం చీఫ్‌జస్టిస్‌లుగా రిటైర్ అయిన తర్వాత గవర్నర్లుగాను, లేదా రాజ్యసభ సభ్యులుగా వెళ్లడం మంచి సాంప్రదాయం కానేకాదని ఆయన అన్నారు. అమిత్‌షాకు న్యాయవాదిగా గతంలో పనిచేసానన్నది అసందర్భమని తాను లీడ్‌కౌన్సెల్ కాదని ఆయన అన్నారు. అమిత్‌షాకు సంబంధించి నమోదయిన సోహ్రాబుద్దీన్ షేక్ ఎన్‌కౌంటర్ కేసులో వాదించానని, అయితే తాను ఎప్పుడూ లీడ్‌కౌన్సెల్‌గా పనిచేయలేదన్నారు. ఆనాడు లీడ్ కౌన్సెల్ రామ్‌జెత్మలానీ వ్యవహరించారన్నారు. 2014లో ప్రభుత్వం మారిందని, తనను మొదటిసారి జడ్జిగా ఏప్రిల్‌లో సూచించారని, అప్పటికే యుపిఏ ప్రభుత్వం అధికారంలోనే ఉందన్నారు. అయితే నియామకాలప్రక్రియ మాత్రం ప్రభుత్వం మారినతర్వాత ప్రారంభం అయిందన్నారు. అమిత్‌షాతోపాటు ఉన్న సహనిందితుడి తరపున హాజరయ్యానని, అందులోను ప్రధాన కేసు కాదని, సెకండరీ కేసులో తాను వాదించినట్లు లలిత్ వెల్లడించారు. 2014లో జడ్జిగా రాకముందు లలిత్ అనేక కీలక ఉన్నతస్థాయి ప్రముఖుల వివాదాస్పద కేసులను న్యాయవాదిగా వాదించారు. సోహ్రాబుద్దీన్‌షేక్ తుల్సీరామ్ ప్రజాపతి, షేక్ భార్య కౌసర్‌బీ ఎన్‌కౌంటర్ కేసులను ఆయన వాదించారు. ఈ కేసులో ఆనాడు గుజరాత్ హోం మంత్రిగా ఉన్న అమిత్‌షా న్యాయవాదిగా ఉన్నారు. ముఖ్యమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వంలో అమిత్‌షా హోంమంత్రిగా ఉన్నారు. ఈ ముగ్గురు భూటకపు ఎన్‌కౌంటర్‌కేసుల్లో అమిత్‌షా రెండోనిందితునిగా ఉన్నారు. ఆకేసును వాదించిన లలిత్ ఆ తర్వాత బిజెపి ప్రభుత్వం రాగానే జడ్జిగా ఆయన నియామకాన్ని పరిశీలనకు తెచ్చారు. ఆనాడు సొలిసిటర్‌జనరల్ గోపాల్ సుబ్రహ్మణియన్‌ను సుప్రీం న్యాయమూర్తిగా చేసిన సిఫారసులను బిజెపి ప్రభుత్వం తిప్పి పంపించి యుయులలిత్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నిర్ణయించారు. సోహ్రాబుద్దీన్‌కేసులో తనను స్వతంత్రంగాను, నిష్పక్షికంగా వ్యవహరించనందువల్లనే తనను టార్గెట్‌చేసారని సుబ్రహ్మణియన్ అప్పట్లో వ్యాఖ్యలు కూడాచేసారు. బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా సుబ్రహ్మణియన్ ఫైలును తొక్కిపెట్టిందని, చీఫ్‌జస్టిస్‌గా తనకుకూడా తెలియకుండా, తన అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించిందని ఆనాటి చీఫ్‌జస్టిస్ రామ్‌లోథా వ్యాఖ్యనించిన సంగతి తెలిసిందే. జస్టిస్ ఆర్‌ఎఫ్ నారిమన్ తర్వాత జస్టిస్ లలిత్ రెండో సీనియర్ వ్యక్తిగా ఉన్నారు. అంతేకాకుండా న్యాయవాదుల బార్‌నుంచి నేరుగా సుప్రీం న్యాయమూర్తిగా నియమితులయిన వ్యక్తి.

## జంకంభాలియా నుంచే ఆప్ సిఎం అభ్యర్థి పోటీ

### ఊహాగానాలకు తెరదించిన ఢిల్లీసిఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబరు 13:** గుజరాత్‌లో ఆప్ సిఎం అభ్యర్థి ఎక్కడినుంచి పోటీ చేస్తారన్న ఊహాగానాలకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ తెరదించారు. ఆమ్ ఆద్మీ పార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాధ్వి జంకంభాలియా నియోజకవర్గంనుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. రైతులకోసం ఏళ్లతరబడి పనిచేసిన గాధ్వి నిరుద్యోగ యువత, మహిళలు, వ్యాపారవేత్తల కోసం కూడా విశేష కృషిచేసారు. గుజరాత్‌లోని జంకంభాలియా స్థానంనుంచి సిఎం అభ్యర్థిపోటీచేస్తారని ఆయన ప్రకటించారు. కృష్ణభగవానుడి పవిత్ర స్థలం నుంచి గుజరాత్‌కు కొత్తముఖ్యమంత్రి రాబోతున్నారని కేజ్రీవాల్ ట్వీట్‌చేసారు. గుజ రాత్ ఎన్నికలకోసం మరో ముగ్గురు అభ్యర్థులను ఖరారుచేసినా ఇసుదాన్ గాధ్వినియోజకవర్గం మాత్రం ప్రకటించలేదు. 15వ జాబితాతో ఆప్ మొత్తం 176మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. 182మంది సభ్యులున్న గుజరాత్ అసెంబ్లీలో ఆప్ 176 స్థానాలకు పోటీచేస్తోంది. నవంబరు నాల్గవ తేదీనే 40 ఏళ్ల మాజీ జర్నలిస్టు గాధ్విని తన ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. గుజరాత్‌లోని మోర్బిలో కూలిన కేబుల్ వంతెనకు సంబందించి కఠిన చర్యలు తీసుకుంటామని, కేవలంసెక్యూరిటీ గార్డులపై కాదని, అసలు మూల వ్యక్తులపై చర్యలు తీసుకుంటానని సిఎం అభ్యర్థిహామీ ఇచ్చారు. తాను ఆసుపత్రికి వెళ్లాలనని, 12ఏళ్ల బాలిక మృతదేహాన్ని చూసి చలించిపోయానని అన్నారు. రెండేళ్లక్రితం ఒకకోచింగ్ సంస్థలో జరిగిన అగ్నిప్రమాదానికి సంబంధించి కూడా కఠినచర్యలు తీసుకుంటానన్నారు. ఈ ప్రమాదంలో 70మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. రెండుదశల్లో గుజరాత్ ఎన్నికలకు వస్తోంది. డిసెంబరు ఒకటి, ఐదు తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం ప్రకటించింది.


# గుజరాత్‌లో బిజెపికి తప్పని రెబెల్స్‌పోరు

## టికెట్లు దక్కని 40స్థానాల్లో సిట్టింగ్‌ల ఆగ్రహం



**అహ్మదాబాద్, నవంబరు 13:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ తేదీలు సమీపిస్తున్న కొద్దీ ఎంపికచేసిన అభ్యర్థులకు రెబెల్స్ బెడద పెరిగింది. డజనుకుపైగా స్థానాల్లో బిజెపి అభ్యర్థులను మార్చడంతో సిట్టింగ్‌లు మొత్తం రెబెల్స్‌గా మారనున్నారు. దీనితో బిజెపి హైకమాండ్ వీరందరినీ బుజ్జగించే కార్యక్రమం చేపట్టింది. ఎమ్మెల్యే మధు శ్రీవాస్తవ్ వదోదరలోని వాఘోడియా స్థానంనుంచి గెలుపొందారు. ఆయనకు సీటు రాకపోవడంతో ఆయన పార్టీకి రాజీనామాచేసారు. ఈస్థానంనుంచి ఆయన ఆరుపర్యాయాలు గెలిచారు. ఇపుడు ఆయన స్వతంత్రునిగాపోటీ చేస్తున్నారు. సహాయ హోంమంత్రి హర్ష్‌సంఘ్వీని కలిసేందుకు కూడా ఆయన విముఖంగా ఉన్నారు. శ్రీవాస్తవ్‌తోపాటు మరో ఇద్దరు రెబెల్స్‌ను బుజ్జగించే బాద్యత కేంద్ర మంత్రికి అప్పగించారు. ఇప్పటివరకూ బిజెపి 166 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలోనే 40 మందికిపైగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు దక్కలేదు. వీరిలో మంత్రులు కూడా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కట్టడిచేసేందుకు కొత్తముఖాలను తీసుకువచ్చే లక్ష్యంతోనే వీరికి సీట్లు ఇవ్వలేదని తెలుస్తోంది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీనుంచి బిజెపిలోకి వచ్చినవారికి ఎక్కువ టికెట్లు ఇవ్వడంపై బిజెపిలోనే తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఆయా నియోజకవర్గాల్లో స్థానికులు కేడర్ తీవ్రస్థాయి నిరసనలు కూడా తెలిపారు. కొన్ని ప్రాంతాల నాయకులు అయితే పార్టీ కేంద్ర కార్యాలయం గాంధీనగర్‌కు తరలివచ్చి పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేసారు. పార్టీ నాయకత్వంపై బహిరంగంగానే విమర్శలుచేసారు. ఈజాబితాలోనే గిరిజన ప్రాంతంలో పట్టున్న బిజెప ఇఎమ్మెల్యే హర్షద్ వాసావా ఇప్పటికే స్వతంత్రునిగా తన నామినేషన్ దాఖలుచేసారు. నాందోడ్ ఎస్‌టిస్థానం నుంచి ఆయన పోటీలో ఉన్నారు. గుజరాత్ బిజెపి ఎస్‌టి విభాగం ఛైర్మన్‌గా కూడా వాసావా పని చేస్తున్నారు. పాత రాజ్‌పిప్లా స్థానంనుంచి 2002, 2007, 2012వరకూ కూడా ఆయనే ఎమ్మెల్యేగా ఉన్నారు. పార్టీనుంచే ఆయన రాజీనామాచేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి దిగారు. పార్టీకి విధేయులుగా ఉన్నవారిని పక్కనపెట్టి పక్కపార్టీలనుంచి దిగుమతి అయినవారికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన విమర్శలుకూడా చేసారు. నాందోడ్‌స్థానం ప్రస్తుతం కాంగ్రెస్ పరిధిలో ఉంది. బిజెపి ఇక్కడినుంచి డా.ధర్శన దేశ్‌ముఖ్‌ను పోటీకి దించింది. ఆమె ప్రముఖ పార్లమెంటేరియన్ చందుదేశ్‌ముఖ్ కుమార్తె. వదోదర జిల్లాలోని పాద్రా స్థానంలోకూడా బిజెపి ఎ మ్మెల్యే దినేష్ పటేల్‌సీటురాక స్వతంత్రునిగా బరిలో దిగుతానని చెప్పారు. బిజెపి ఇక్కడ చైతన్యసింగ్ ఝాలాకు టికెట్ ఇచ్చింది. ఇక్కడ కూడా కాంగ్రెస్ అధీనంలోనే ఉంది. ఎమ్మెల్యే దినేష్ వదోదర డైయిరీకి ఛైర్మన్‌గాకూడా ఉన్నారు. కర్జాన్‌లోని బిజెపి ఎమ్మెల్యే సతీష్‌పటేల్‌కూడా ఇదే ఆగ్రహంతో ఉన్నారు. దినేష్, అక్షయ్‌పటేల్ ఇద్దరూ కూడా కేంద్ర మంత్రిని కలిసేందుకు నిరాకరించి వారు స్వతంత్రులిగానే పోటీచేస్తామని ప్రకటించారు. సౌరాష్ట్ర ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే అరవింద్ లాదాని కూడా పార్టీకి రాజీనామాచేసి కోషోడ్‌స్థానంలోపోటీకి దిగారు. సర్వకుండ్లా స్థానంలో బిజెపి మహేష్ కాస్వాలాను దించింది. ఇక్కడిస్థానంలో ప్రస్తుతం ఉన్న ప్రతాప్ దుధత్ కాంగ్రెస్‌నుంచి మొదటిసారి ఎన్నికయ్యారు. విపక్ష కాంగ్రెస్ అమ్రేలి జిల్లాలోని అన్నిస్థానాలను గెలిచింది. వీటితోపాటే ఇతర 35కిపైగా స్థానాల్లో బిజెపి ఇపుడు రెబెల్స్‌తో సతమతం అవుతోంది. వీరంతా స్వంత్రులుగాపోటీకి సమాయత్తం అవుతున్నారు.

## భారత శాస్త్రవేత్త వెంకీరామకృష్ణన్‌కు యుకె 'ఆర్డర్ ఆఫ్ మెరిట్' అవార్డు



**లండన్:** నోబెల్ బహుమతి గ్రహీత, భారత సంతతికి చెందిన యుకె శాస్త్రవేత్త వెంకీరామకృష్ణన్‌ను ఆ దేశ విశిష్ట సేవా పురస్కారం ఆర్డర్ ఆఫ్ మెరిట్స్‌కు ఎంపిక చేశారు. బ్రిటన్ రాజు చార్లెస్ 3 చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు. సాయుధ బలగాలు, సైన్స్, ఆర్ట్, లిటరేచర్‌లాంటి ఆరు రంగాల్లో విశిష్ట సేవలు అందించినవారిని ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. దివంగత బ్రిటన్ రాణి ఎలిజెబెత్ మరణానికి ముందే ఆరుగురి పేర్లు ఖరారు అయ్యాయి. చార్లెస్ 3 చేతుల మీదుగా పతకాలను అందించేందుకు బకింగ్ హామ్ ప్యాలెస్ ఏర్పాట్లు చేస్తోంది. ఆర్డర్ ఆఫ్ మెరిట్ అనేది బ్రిటన్ రాజు అందించే ప్రత్యేక గౌరవ పురస్కారం. వెంకీ రామకృష్ణన్ తమిళనాడులోని చిదంబరంలో జన్మించారు. అమెరికాలో జీవశాస్త్రం అభ్యసించారు. ఆ తర్వాత బ్రిటన్‌కు వెళ్లి కేంబ్రిడ్జి యూనివర్సిటీలో అణుజీవశాస్త్రంపై పరిశోధనలు చేసే బృందానికి నేతృత్వంవహించారు. రైబో సోముల నిర్మాణంపై జరిపిన పరిశోధనకు 2009లో రసాయనశాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. 2015 నుంచి 2020 వరకు రాయల్ సొసైటీ అధ్యక్షుడిగా పని చేశారు. మరోవైపు ఆయన ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీలో విదేశీ సభ్యుడిగా ఉన్నారు.

## రోడ్డుప్రమాదంలో మరాఠి టివి నటి మృతి



**కొల్హాపూర్, నవంబరు 13:** కాంక్రీట్ మిక్సర్ ట్రాక్టరు ఢీకొనడంతో బైక్‌పై వెళ తున్న 32 ఏళ్ల మరాఠి టివి నటి మృతిచెందింది. కొల్హాపూర్‌జిల్లాలో ఈసం ఘటన జరిగింది. కళ్యాణి కురాలే జాదవ్ టివిసీరియల్ తుజ్యాత్ జీవ్ రంగాలా లో ప్రముఖంగా నటిస్తోంది. శనివారం సాయంత్రం తన విదులను ముగించుకుని ఇంటికి వెలుతుండగా సంగ్లి కోల్హాపూర్ హైవేపై హాలోండి ఇంటర్‌సెక్షన్‌వద్ద ప్రమాదం సంభవించింది. ఢీకొన్న వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె చనిపోయిందని ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. ఇందుకు సంబంధించి కాంక్రీట్ మిక్సర్‌డ్రైవర్‌పై కేసు నమోదు చేసామని, ఐపిసి, మోటారు వాహనాల చట్టం కింద వివిధ సెక్షన్లు నమోదు చేసినట్లు కొల్హాపూర్ పోలీసులు తెలిపారు.

## రాజస్థాన్‌పై అధిష్ఠానం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుంది

### కాంగ్రెస్ సీనియర్ నేత ఆచార్య ప్రమోద్‌క్రిష్ణమ్




**జైపూర్:** రాజస్థాన్ విషయంలో పార్టీ అధిష్ఠానం త్వరలోనే నిర్ణయం తీసు కుంటుందని కాంగ్రెస్ సీనియర్ నేత ఆచార్య ప్రమోద్‌క్రిష్ణమ్ తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌తో ప్రమోద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను ఇటీవల ప్రధాని మోడీ ప్రశంసించిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఆచితూచి స్పందిస్తోంది. రాజస్థాన్ స్పీకర్ సిపి జోషితో సమావేశం అనంతరం ప్రమోద్‌క్రిష్ణమ్ మీడియాతో మాట్లాడారు. రాజస్థాన్ రాజకీయాలు త్వరలోనే ఓ కొలిక్కి రానున్నాయి. పార్టీ హైకమాండ్ దృష్టి సారించింది. త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటుందని ప్రమోద్‌క్రిష్ణమ్ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి పార్టీ ఎమ్మెల్యేలంతా కట్టుబడి ఉంటారన్నారు. పైలట్‌కు మద్దతుదారుగా పేరున్న ప్రమోద్ వ్యాఖ్యలు ప్రాధాన్యత కలిగి ఉన్నాయి.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య కొన్ని నెలలుగా కోల్డ్‌వార్ జరుగుతోంది. 2020 జులైలో గెహ్లాట్ నాయకత్వాన్ని సవాల్ చేస్తూ సచిన్ పైలట్‌తోపాటు మరో 18మంది ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. ఆ తర్వాత అధిష్ఠానం జోక్యంతో తాత్కాలిక సర్దుబాటు జరిగింది. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచే యోచన గెహ్లాట్ చేయగా(అధిష్ఠానం పరోక్ష మద్దతుతో), ముఖ్యమంత్రి పదవి వదులుకోవాలన్న షరతు పట్ల ఆయన వర్గం ఎమ్మెల్యేలు అంగీకరించలేదు. గెహ్లాట్ స్థానంలో పైలట్‌ను ముఖ్యమంత్రిగా చేసే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు భావించిన గెహ్లాట్ వర్గానికి చెందిన 92మంది ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామా చేస్తామని బెదిరించారు. దాంతో, రాజస్థాన్ కాంగ్రెస్‌లో మరోసారి సంక్షోభ పరిస్థితి నెలకొన్నది. ఈ పరిస్థితికి గెహ్లాట్ వర్గానికి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలే కారణమని కాంగ్రెస్ కేంద్ర పరిశీలకుల బృందం తేల్చింది. ఈ పరిణామం పట్ల గెహ్లాట్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధిష్ఠానంతో గెహ్లాట్‌కు దూరం పెరిగినట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకునే నిర్ణయం రాజస్థాన్ రాజకీయాల్లో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని పరిశీలకులు గమనిస్తున్నారు.

# మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లదే మెజార్టీ

## యుఎస్ సెనేట్‌పై పట్టుసాధించిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, నవంబరు 13:** అమెరికా ఉభయసభలకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో జోబైడెన్ ఆధ్వర్యంలోని డెమొక్రాట్లు కీలకమైన సెనేట్‌లో పట్టు సాధించారు. రెండుసభల్లోను ఈసారి మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు పట్టుసాధిస్తారన్న అంచనాలను తల్లకిందులు చేస్తూ బైడెన్ ఆధ్వర్యంలోని డెమొక్రాట్లే ఆధిపత్యంలో కొనసాగారు. మధ్యంతర ఎన్నికలు సహజంగానే అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ఫలితాలు చూపిస్తాయి. ద్రవ్యోల్బణం పెరుగుదల, బైడెన్ ప్రతిష్ట మసకబారడం వంటి వాటితోను, చైనా, తైవాన్ సమస్యలపైనా బైడెన్‌పై చేసిన ప్రతికూల ప్రచారం ప్రభావం ఎక్కడా కనిపించలేదు. అమెరికా నెట్‌వర్క్స్ సంస్థ కీలకమైన నెవాడా సీట్‌లో డెమొక్రాట్ అభ్యర్థి కేథరైన్ కోర్టెజ్ మాస్టో గెలుచుకున్నారు. దీనితో సెనేట్‌లో మొత్తం 50సీట్లు డెమొక్రాట్లపరం అయ్యాయి. ఒకవేళ 50 సీట్లుచొప్పున సమానస్థానాలు వస్తే ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ తన ట్రైబ్రేకింగ్ ఓటును వినియోగించి డెమొక్రాట్లకు మేలుచేసే అవకాశం ఉంది. వచ్చే రెండేళ్లపాటు మరింత ప్రజామోదయోగ్యమైన పాలనతో ముందుకువెళతానని బైడెన్ చెప్పారు. ఆదివారం నాంఫెన్‌లో ఆగ్నేయాసియా దేశాల అధినేతలతో మాట్లాడిన ఆయన సెనేట్‌లో డెమొక్రాట్ల పట్టుపై హర్షం ప్రకటించారు. సెనేట్‌లో జార్జియా స్థానానికి వచ్చేనెల ఆరవ తేదీ ఎన్నిక జరుగుతుంది. ఈస్థానం కూడా పట్టుసాధిస్తామని డెమొక్రాట్లు చెపు తున్నారు. ఇక ప్రతినిధుల సభలో మాత్రం తేడా ఉంది. రిపబ్లికన్లకే స్వల్ప ఆధిక్యం కనిపిస్తోంది. మంగళవారం నాటి ఎన్నికలతో ఈ మెజార్టీకూడా స్వల్ప స్థాయిలో డెమొక్రాట్లకే మేలుచేస్తుందని చెపుతున్నారు. సెనేట్ మెజారిటీ నేత చక్ షమర్ తమ పార్టీ విజయాన్ని ముందుగానే ప్రకటించేసుకుని డెమొక్రాట్ల లక్ష్యాలను విశ్వసించలేదని ట్వీట్‌చేసారు. సెనేట్‌లో పట్టు సాధించడంతో బైడెన్ డెమొక్రాట్లు తమ కీలక చట్టపరమైన చర్చల్లో విజయం సాధిస్తారు. దేశీయంగాను, విదేశీ వ్యయవిధానంలో బిల్లుల ఆమోదంపై డెమొక్రాట్లదే పైచేయి అవుతుంది.

## ఉక్రెయిన్ వివాదంపై భారత్, అమెరికా విదేశాంగమంత్రుల భేటీ



**నాంఫెన్(కాంబోడియా), నవంబరు 13:** ఆగ్నేయాసియా దేశాల సదస్సుకు సంబంధించి విదేశాంగ మంత్రులందరితోను జరుగుతున్న సదస్సుకు హాజరయిన భారత విదేశాంగమంత్రి ఎస్‌జైశంకర్ అమెరికా విదేశాం గమంత్రి ఆంటోని బ్లింకెన్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ వివాదంపైనే వీరిద్దరిమధ్య లోతైన చర్చలు జరిగాయి. ఇండోపసిఫిక్‌ప్రాంతంలోని వివాదాలు, పరిస్థితుల, ద్వైపాక్షిక సంబంధాలు వంటి వాటిపై వీరిద్దరి మధ్య చర్చలు జరిగాయి. కాంబోడియా రాజధాని నాంఫెన్‌లో ఆగ్నేయాసియా దేశాల సదస్సు జరుగుతున్ననేపథ్యంలో వీరిద్దరూ కలుసుకుని చర్చలుజరిపారు. ఏసియాన్ ఇండియా సదస్సుదేశ రాజధాని నాంపెన్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్‌తో కలిసి జైశంకర్ కాంబోడియా పర్యటనకు వచ్చారు. ధంకర్ భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆసియాన్ ఇండియా సద స్సుతోపాటు 17వ తూర్పు ఆసియా సదస్సుకూడా ఇక్కడే జరుగుతోంది. అంతేకాకుండా జైశంకర్ తన పర్యటనలోఐక్యరాజ్యసమితి సెక్రటరీజనర్ ఆంటోని యో గ్యుటర్రెస్‌ను కూడా కలుసుకున్నారు. థాయిలాండ్ విదేశాంగమంత్రి డాన్ ప్రముద్వినా య్ననను కూడా కలిసి ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అలాగే కెనడా వాణి జ్యమంత్రి మెలానీ జోయ్‌నుకూడా ఆసియన్ దేశాల సదస్సు చివరిరోజు ఇచ్చిన విందులో కలుసుకున్నారు. కెనడా, ఇండోనేసియా, సింగపూర్ దేశాల విదేశాంగమంత్రులతో అనేకకీలక అంశాలపై భారత విదేశాంగమంత్రి భేటీ అయ్యారు.

# వాస్తవాధీనరేఖ వద్ద పరిస్థితి నిలకడగా ఉంది

## ఏం జరుగుతుందో మాత్రం అంచనా వేయలేం: ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే

**న్యూఢిల్లీ:** వాస్తవాధీన రేఖ(ఎల్‌ఎసి) వద్ద పరిస్థితి నిలకడగా ఉన్నా, ఎప్పుడు ఏం జరుగుతుందనేది అంచనావేసి చెప్పలేమని ఆర్మీచీఫ్ జనరల్ మనోజ్‌పాండే అన్నారు. చైనాతో వివాదమున్న తూర్పు లడఖ్‌లోని ఏడు ప్రదేశాల్లో ఐదు చోట్ల సమస్య పరిష్కారమైందని, మిగతా రెండింటిపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. అయితే, ఎల్‌ఎసి వద్ద చైనా బలగాల ఉపసంహరణ జరగడంలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య దౌత్య, రాజకీయ, సైనికస్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయి. ఇలాంటి చర్చల ద్వారానే ఐదు చోట్ల పరిష్కారాలు కనుగొన్నామన్నారు. ఎల్‌ఎసి వద్ద 30 నెలలుగా ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తాజా పరిస్థితిని పాండే వివరించారు. ఇండో..చైనా సరిహద్దు వ్యవహారాలపై ఏర్పాటైన డబ్ల్యూఎంసిసి కింద అక్టోబర్ 15న జరిగిన 25వ విడత సమావేశాల వివరాలను పాండే వెల్లడించారు. ఈ సందర్భంగా కోర్ కమాండర్‌స్థాయిలో 17వ విడత సమావేశాల నిర్వహణపై చర్చించినట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య సమస్యలకు చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఎల్‌ఎసి వద్ద బలగాల సంఖ్యలో పెద్దగా తగ్గుదల ఏమీ లేదు. కేవలం శిక్షణ కోసం వచ్చిన కొన్ని బ్రిగేడ్లు మాత్రమే వెనక్కివెళ్లాయని పాండే తెలిపారు. భారత్ వైపున మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా జరుగుతున్నాయన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు రిజర్వ్ బలగాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. బలగాల తరలింపునకు అవసరమైన రహదారులు, హెలిపాడ్‌లు, ఎయిర్‌ఫీల్డ్స్ అందుబాటులోకి వచ్చాయని పాండే తెలిపారు.



## ఎయిర్‌షోలో విమానాలు ఢీకొని ఆరుగురి మృతి

**టెక్సాస్ :** అమెరికాలోని డల్లాస్‌లో నిర్వహించిన ఎయిర్‌షోలో విషాదం చోటు చేసుకుంది. షోలో పాల్గొన్న రెండో ప్రపంచ యుద్ధకాలంనాటి రెండు విమానాలు గాలిలో ఢీకొని ఆరుగురు మృతి చెందారు. ఈ విమానాలు భూమి నుంచి తక్కువ ఎత్తులో ఎగురుతున్న సమయంలోనే ఈ దుర్ఘటన జరగడం గమనార్హం. ఎయిర్‌షోలో బోయింగ్ 17 బాంబర్ విమానం, బెల్ పి 63 కింగ్ కోబ్రావిమానం ఒకదానికొకటి సమీపంలోకి రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సహాయక బృందాలు వెంటనే అక్కడికి చేరుకున్నాయి. మృతుల సంఖ్య విషయంలో అధికారులు ఇంకా వెల్లడించలేదు. మూడురోజులపాటు నిర్వహించే ఈ ఎయిర్‌షోను వీక్షించేందుకు దాదాపు ఆరువేలమంది అక్కడికి చేరుకున్నారు. అయితే, షోను వీక్షించేవారిలో ఎవరూ ఈ దుర్ఘటనలో గాయపడలేదని అధికారులు తెలిపారు. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీపై విజయంలో బి 17 బాంబర్లు కీలక పాత్రపోషించాయి. అమెరికాకు చెందిన బెల్ ఎయిర్‌క్రాఫ్ట్ రూపొందించిన కింగ్‌కోబ్రా విమానాలను ఆ యుద్ధంలో సోవియట్ (రష్యా) సేనలు వాడాయి. రెండో ప్రపంచ యుద్ధంలో జర్మనీకి వ్యతిరేకంగా పోరాడిన కూటమిలో అమెరికా, రష్యా ఉండటం గమనార్హం.



## ఒక్కరోజులో కరోనా కేసులు 733, మృతులు 2

### దేశంలో మొత్తం బాధితులు 4,46,66,377

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 733 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,66,377కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,23,539 మంది కోలుకోగా 12,307మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,531కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,296కి చేరగా, 79,84,829మంది వరకు కోలుకున్నారు. 1,48,400మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,239కి చేరింది. అందులో 67,50,376మంది కోలుకున్నారు. 71,431మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,333కి చేరింది. అందులో 40,28,150మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,371కి చేరింది. అందులో 35, 54,573మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## 64.02 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

### 66.15 లక్షలకు చేరిన వైరస్ మృతులు

**జెనీవా, నవంబరు 13:** ప్రపంచదేశాలను కరోనా కొత్తకేసులు పట్టిపీడిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి మొత్తం 64.02 కోట్లమందికి కరోనాసోకి 66.15 లక్షలమంది చనిపోయారు. మరో 35,776 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.51 లక్షలమంది చనిపోయారు. మరో 7642 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.05 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయితే వారిలో 15.57 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.59 కోట్లమందికి వైరస్ సోకి 14.92 లక్షలమంది చనిపోయారు. మరో 9242మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరు సలుపుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 64.61 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.34 లక్షలమంది చనిపోయారు. మరో 10,120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,50 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో కరోనా బాధితులు 1.27 కోట్లవరకూ ఉన్నారు. వారిలో 2,57,967 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,19, 913 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 21,832 మందిచని పోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైగా నమోదుకాగామరో 2,07,633 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# మతతత్వ శక్తుల కట్టడికే భారత్ జోడో యాత్ర

## మాజీమంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి గీతారెడ్డి

**జహీరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** భారత దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడేందుకే ఎపిసిసి మాజీ అధ్యక్షులు, యువ నాయకులు రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్రను నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని గీతారెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గీతారెడ్డి మాట్లాడుతూ దేశాన్ని అస్థిర పర్చేందుకు మతతత్వపార్టీలు ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రజలను ఒక తాటిపైకి తెచ్చేందుకు రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు జోడో యాత్రను నిర్వహిస్తున్నారన్నారు. యాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడగితెలుసుకుంటున్నారని, అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలు పతాపంచలు అయ్యేలా పథకాలు అమలు చేస్తారన్నారు.

### 'దళిత బంధు'తో దళితులను దగా చేస్తున్న ప్రభుత్వం

దళిత బంధు పథకంలో రాష్ట్రంలోని 56లక్షల దళితులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దగా చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో వేలాది మంది దళితులు ఉంటే కేవలం 100 మందికే పథకం అందిస్తే మిగతా దళితులకు అన్యాయం చేసినట్ల కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం గొట్టిగార్‌పల్లి గ్రామంలో 100మంది దళితులకు దళిత బంధు అమలు చేశారని, పథకం పొందిన వారిలో అనేకులకు అర్హులు కారన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల్లో అవినీతి రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా ఎక్కడిస్తున్నారో తెలపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ నీరు అన్ని గ్రామాలకు సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి చోటు చేసుకుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు. జహీరాబాద్ పట్టణంలో కేవలం 312మందికే డబుల్ బెడ్ రూంలు కేటాయించి మిగిటిన అర్హులకు అన్యాయం చేసిందని దుయ్యబట్టారు. అర్హులందరికి డబుల్ బెడ్‌రూం కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాములు, కె భీమయ్య, గండారెడ్డి, న్యాయవాది గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో ప్రభుత్వరంగ బ్యాంకులు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ బ్యాంకులు క్రమేపీ నష్టాల నుండి లాభాల బాటలోకి ప్రవేశిస్తున్నాయి. నిరర్థక ఆస్తులను తగ్గించే ప్రయత్నాలు జరగడం, ప్రభుత్వ రంగ బ్యాంకుల స్తోమతను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆర్థిక విధానాల నిరంతర కృషి కారణంగా ఇప్పుడు అవి సత్ ఫలితాలను ఇస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వ రంగంలో 12 బ్యాంకులు ఉండగా, ఇవన్నీ 2022-23 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 25,685 కోట్ల రూపాయల నికర లాభాలను ప్రకటించాయి. ఇదే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి ఆరు నెలల కాలానికిగాను ఈ 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు 40,991 కోట్ల రూపాయల చొప్పున నికర లాభాలను ప్రకటించాయి. ప్రధానంగా గత నాలుగేళ్ల క్రితం వేల కోట్ల రూపాయల నికర నష్టాల్లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) వాటిని అధిగమించి తాజాగా లాభాల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే స్టేట్ బ్యాంక్ రెండో త్రైమాసికంలో 13,264.52 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది. ఇదే 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ 6,547 కోట్ల రూపాయల నికర నష్టం వచ్చింది. అయితే ఈ నాలుగేళ్లలో క్రమేపీ నష్టాల నుండి గట్టెక్కిన ఎస్‌బిఐ ఇప్పుడు లాభాల బాట పట్టింది. అదేవిధంగా కెనరా బ్యాంక్ నికర లాభం 89 శాతం మేర 2,525 కోట్ల రూపాయలకు చేరింది. ఇక యూకో బ్యాంకు నికరలాభం 145శాతం పెరిగి 504 కోట్ల రూపాయలకు చేరింది. బ్యాంక్ ఆఫ్ బరోడా నికర లాభం 58.7 శాతం పెరిగి 3,312.42 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఇండియన్ బ్యాంక్ అయితే 12 శాతం వృద్ధి సాధించి 1,225 కోట్ల రూపాయల మేర నికర లాభాన్ని సంపాదించింది.

## నేటి నుంచి కామన్ పిజి ఎంట్రన్స్‌టెస్ట్
# సెకండ్‌ఫేజ్ కౌన్సెలింగ్
### 17 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సాంప్రదాయక పిజి కోర్సులను అందిస్తున్న 6 యూని వర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోని ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులను సంబంధించిన అడ్మిషన్ల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2022 సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 నుంచి 17 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 18న సెల్ఫ్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. 19 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 22న వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 25న సీటు అలాట్‌మెంట్ చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 26 నుంచి 30 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

# ఈ సీజనులో 10.21 లక్షల టన్నుల ఎరువుల కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి తెలంగాణకు 10.21 లక్షల టన్నుల ఎరువులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందులో యూరియా 7.89 లక్షల టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5.76 లక్షల టన్నులు, డై అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) 1.25 లక్షల టన్నులు, పొటాష్ 1.02 లక్షల టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 0.29 లక్షల టన్నులు కేటాయించింది. గత యాసంగి సీజనులో యూరియా 8.50 లక్షల టన్నులు కేటాయించగా, ఈ సారి దాని కంటె 61 వేల టన్నులు తగ్గించి 7.89 లక్షల టన్నులకే పరిమితం చేసింది. ఇంకా అవసరం ఉన్నట్టయితే వానాకాలంలో మిగిలిన నిల్వలు వినియోగించుకోవాలని సూచించింది. కాగా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కేంద్రం తాజాగా తెలంగాణతో సహా మిగిలిన రాష్ట్రాలకు సూచించింది. ఎరువులను మితిమీరి వాడటం ద్వారా భూములు సారాన్ని కోల్పోతాయని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువుల వాడకాన్ని నియంత్రించడం ద్వారా భూసారం కోల్పోకుండా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

### పెరిగిన ఎరువుల ధరలు

ఎరువుల ధరలు పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పొటాష్ ఎరువుల పెను భారమయ్యాయి. పొటాష్ వేయక పోయినట్లయితే పంట ఉత్పత్తుల నాణ్యత, దిగుబడులు తగ్గిపోవడంతో పాటు, తెగుళ్ల ఉధృతి అధిక మవుతుందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా వరి, మెట్ట పైర్లతో పాటు, ఉద్యానవన పంటల్లో నాణ్యమైన దిగుబడులకు రైతులు పొటాష్ ఎరువును వినియోగించడం తప్పనిసరి. అయితే గత ఏడాది ఇదే సీజనులో పొటాష్ బస్తా ధర 650 రూపాయల నుండి 850 రూపాయల వరకు విక్రయించడం జరిగింది. ఈ ఏడాది వానా కాలం సీజనులోనే అనూహ్యంగా ధర పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో బస్తా ధర గరిష్ఠంగా 1,700 రూపాయలకు చేరడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పొటాష్ ధర పెరగడంతో కాంప్లెక్స్ ఎరువులు 17-17-17, 19-19-19 తదితర ఎరువుల ధరలు కూడా పెరిగింది. భాస్వరం ఎరువుల ధరలు కూడా పెరగడంతో డ్రైఅమ్మోనియం ఫాస్ఫేట్, యూరియాకు డిమాండ్ పెరిగింది.

# యాసంగిలోనూ పత్తి సాగు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటి వరకూ వానకాలం సీజనుకే పరిమితమైన పత్తిని ఇక నుండి యాసంగిలోనూ సాగు చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుత యాసంగి సీజనులో పత్తి పంటపై వ్యవసాయ శాఖ దృష్టిసారించింది. ఇందులో భాగంగా పత్తి సాగు విస్తీర్ణం పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా అధికారులకు వ్యవసాయ శాఖ సూచించింది. వానాకాలం సీజనులో సాగు చేసిన పత్తి పంట నుండి దూదిని తీయడం ఈ నెలాఖరుతో ముగియనుంది. ఆలస్యంగా విత్తిన పత్తిని కొందరు రైతులు డిసెంబరు నెల వరకూ తీస్తునే ఉంటారు. అయితే యాసంగి సీజనులో పత్తిని సాగు చేయాలంటే డిసెంబరు, జనవరి నెలల్లో విత్తనాలు నాటాల్సి ఉంటుంది. అంటే వానాకాలంలో సాగు చేసిన పత్తిని నవంబరు, డిసెంబరు నెలల్లో తొలగించి, ఆ వెనువెంటనే మళ్లీ విత్తాల్సి ఉంటుంది. ఈ విధంగా వెంట వెంటనే పత్తిని సాగు చేయబం వల్ల గులాబీ పురుగు సోకే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. శాస్త్రవేత్తలు తాజాగా సృష్టించిన పత్తి విత్తనాలు నాలుగు నెలల్లోనే చేతికి వస్తుందని చెబుతున్నారు. నవంబరు నెలాఖరులో వానాకాలం పత్తి సీజను ముగియగానే యాసంగి విత్తనాలు వేసినా ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఏప్రిల్ నెలలో దిగుబడి చేతికి వస్తుందని అంటున్నారు.



నిక్షిత నాట్య కళాడాన్స్ అకాడమీ విద్యార్థులు

# గిన్నిస్ రికార్డుల్లోకి నిక్షిత నాట్యకళా డాన్స్ అకాడమీ

**పటాన్‌చెరు, నవంబరు 13, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని బీరంగూడ నిక్షిత కళాడాన్స్ అకాడమీ విద్యార్థులు గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కారు. కర్ణాటకలోని బెంగళూరులో శ్రీ వాగ్దేవి వాద్యసంగీత కళానృత్య సంస్కృత సంస్థ కార్తికేయ నృత్యోత్సవం ఆధ్వర్యంలో నృత్యపోటీలు నిర్వహించారు. నిక్షిత ఆకాడమీ విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటు కున్నారు. విద్యార్థులు నృత్యాలను చూసిన వారిలో ఎమ్మెల్యే యలహంక విశ్వనాథ్, బిడిఎ చైర్మన్ ఉన్నారు. నిక్షిత అకాడమీ విద్యార్థులు గిన్నిస్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిక్షిత అకాడమీ గురువు నిషితగౌడ్ మాట్లాడుతూ బెంగళూరులో నిర్వహించిన పోటీల్లో తమ అకాడమీ విద్యార్థులు నృత్యం పోటీలో పాల్గొనడమే కాకుండా గిన్నిస్ రికార్డు సాధించడం మరుపురానిదని ఆనందం వ్యక్తం చేశారు. నిక్షిత అకాడమిపై నమ్మకంతో చిన్నారులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# పిల్లల్లో మధుమేహ సంరక్షణకు
## నూతన విధానానికి శ్రీకారం చుట్టిన రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** పిల్లల్లో మధుమేహ సంరక్షణకు రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. మధుమేహం వల్ల కలిగే ముప్పును దృష్టిలో పెట్టుకొని అలానే మధుమేహం వల్ల పెరుగుతున్న ఆందోళనలకు ప్రతిస్పందనగా ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ అండ్ వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(డబ్ల్యూహెచ్‌వో) 1991లో ప్రపంచమధుమేహ దినోత్సవాన్ని మే 14న నిర్వహంచాలని నిర్ణయంచారు. ఇది 2006లో అధికారిక ఐక్యరాజ్యసమితి దినోత్సవంగా మారింది. ప్రతిసంవత్సరం నవంబర్ 14న మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఆరోగ్య నిపుణులు, మధుమేహ న్యాయవాదులు, మీడియా సాధారణ ప్రజానీకం మరియు ప్రభుత్వం సంస్థలు అందరూ కలిసి మధుమే:పై అవగాహన పెంచటానికి కార్యక్రమాలు చేపడుతూ ఉంటారు.

ప్రతి ఏడాది ఒక థీమ్ ఉంటుందని.. ఈ సంవత్సరం (2021-2023) థీమ్‌గా యాక్సెస్ టు డయాబెటీస్ కేర్‌ని ఎంచుకున్నారు. అలానే ఎడ్యుకేషన్ టు ప్రొటెక్ట్ టుమారో(రేపటిని రక్షించడానికి విద్య) అనే నినాధాన్ని 2022 సంవత్సరానికి గాను తీసుకున్నారు. ఈ సందర్భంగా రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్లఓని పీడియాట్రిక్ డయాబెటీస్ టీమ్ స్వీట్ సోల్స్(టీ1డీ ఉన్న కుటుంబాలతో కూడిన ఎన్‌జీవో సపోర్ట్ గ్రూప్)తో కలిసి టీ1డీ కుటుంబాలు, ఆరోగ్య నిపుణులు, పాఠశాల సిబ్బంది, మధుమేహ న్యాయవాదులు, మరియు ప్రభుత్వంతో క సమావేశాన్ని నిర్వహించినట్టు ఆసుపత్రి పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ లీనాతరెడ్డి తెలిపారు. టీ1డీ ఉన్న పిల్లల్లో స్థిరమైన గ్లూకోజ్ స్థాయిలను మెయింటెన్న చేయడానికి వారి రక్తంలో గ్లూకోజ్‌ను రోజుకు చాలాసార్లు పర్యవేక్షించాలన్నారు. సమతుల్య ఆహారంతోపాటు ఇన్సూలిన్ ఇంజెక్షన్‌లను టైంకి ఇవ్వాలన్నారు. అందువల్లనే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తెలుసుకోవడానికి అలానే ఆ తరువాత పాటించాల్సిన వివిధ మార్గాలపై టీ1డీ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు తాము బోధన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి నుంచే రాబోయే నెలలో వారి కుటుంబాలకు ఈ విధానాల గురించి పూర్తి అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇస్తామన్నారు. పిల్లలు పాఠశాలల్లో మధుమేహ స్వీయ సంరక్షణ చేస్తున్నప్పుడు వారికి పాఠశాల సిబ్బంది నుంచి సహాయం మరియు మద్దతు అవసరమన్నారు. అయితే టీ1డీ అవగాహన అలానే సమాచారం లేకపోవడం పాఠశాలలకు పెద్ద ప్రతికూలంగా మారొచ్చన్నారు. అందకే దానికి తగిన సూచన మరియు శిక్షణ లేకుండా పాఠశాలలు టీ1డీ సంబంధిత సపోర్ట్ ఇవ్వగలరని అశించలేమన్నారు. పాఠశాలలకు శిక్షనా మాడ్యూల్స్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచలకు నాందిగా తల్లిదండ్రులు మరియు పాఠశాలలు ఎదుర్కొంఉన్న పరస్పర సవాళ్లను అర్థం చేసుకోవాలని తాము కోరుకుంటున్నట్టు చెప్పారు. అందుకే అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

# గుడిసెలు కూల్చి.. అరెస్టు చేయడం అన్యాయం

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెంట్ సర్వే నంబర్ 283లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించి.. మహిళలు, ఇతరులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని సిపిఎం రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది. గుడిసె స్థలంలోనే పేదలు ఇల్లు కట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షలు ఆర్థిక సాయం చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెంట్ సర్వే నంబర్ 283లోని ప్రభుత్వ భూమిలో 2007 సంవత్సరంలో 573 మంది ఇండ్లు లేని పేదలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లేఔట్ చేసి పట్టాలు సిద్ధం చేసినప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అనేకసార్లు లబ్ధిదారులు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సీపీఎం అధ్వర్యంలో 600 మంది పేదలు గుడిసెలు వేసుకొని అక్కడే వంట చేసుకొంటూ గత 37 రోజులుగా నివసిస్తున్నారని చెప్పారు. అక్కడ వేసుకున్న గుడిసెలను రెవిన్యూ అధికారులు పోలీసుల సాయంతో ఆదివారం కూల్చివేసి పేదలను భయభ్రాంతులకు గురి చేసి మహిళలు, పిల్లలను కూడా తీవ్రంగా గాయపరిచారని తమ్మినేని మండిపడ్డారు. సర్వే నంబర్‌లో 300 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. 10 ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇప్పటికే 150 బిల్డింగ్‌లను అక్రమంగా నిర్మిస్తున్నారని తమ్మినేని విమర్శించారు. కానీ పట్టిలిచ్చిన పేదలకు మాత్రం ఇప్పటి వరకు స్థలాల హద్దులను చూపించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అప్పటి ప్రభుత్వాలు పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చినందున ఇట్లు కట్టుకోవడానికి ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షలు ఆర్థికసాయం అందించాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఇల్లు సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని.. పేదలకు అన్ని విధాలుగా సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తమ్మినేని పేదలకు భరోసా ఇచ్చారు.

> గుడిసె స్థలంలోనే ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇవ్వాలి
> సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

# దేశంలో ప్రమాదకర రోజులు రాబోతున్నాయి


## ప్రజాస్వామిక, లౌకికశక్తులు ఏకం కావాలి: ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** దేశంలో ప్రమాదకర రోజులు రాబోతున్నాయని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమర్జెన్సీ రోజులు కొనసాగుతున్నాయన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు ప్రజల్లో తిరోగమన భావాలను పెంచిపోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) హైదరాబాద్ నగర కమిటీ ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఎఫ్‌ఐ మాజీ కార్యదర్శి బుచ్చిరెడ్డి అధ్యక్షతన పూర్వ విద్యార్థి నాయకుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ పూర్వ నాయకులు బుచ్చిరెడ్డితోపాటు జి రాంబాబు, అబ్దుల్ ఖదీర్, ప్రొఫెసర్ కృష్ణ, చెన్న బసవయ్య, అనురాధ, ఎం శ్రీనివాస్, సోమయ్య, ఎన్ అంజయ్య, జేకే శ్రీనివాస్, గెల్వయ్య, రఘు, పిఎన్ మణేంద్ర, దశరథ్, సుప్రియ, సుభాషిణి, రాధిక, తులసి, జావీద్, అశోక్‌రెడ్డి, సలీమా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 1983 నుంచి ఇప్పటి వరకు ఎస్‌ఎఫ్‌ఐ హైదరాబాద్ నగర కమిటీలో వివిధ హోదాల్లో పనిచేసిన నాయకులు పాల్గొన్నారు. ఎస్‌ఎఫ్‌ఐలో పనిచేసి ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా కొనసాగుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, తాతా మధు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్‌తోపాటు ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, ఉద్యోగులు, పోలీసులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో ప్రజల్లో తిరోగమన భావాలను పెంచి పోషిస్తున్నాయన్నారు. ప్రజల్లో అశాస్త్రీయ భావాలను ప్రచారం చేస్తూ అవే నిజమైనవని ప్రచారం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి భావజాలాన్ని తిప్పికొట్టేందుకు ప్రజాస్వామిక, లౌకికశక్తులు ఏకం కావాలని రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర ఉద్యమాల్లో ఎస్‌ఎఫ్‌ఐ చురుకైన పాత్రం పోషిస్తుందని కొనియాడారు. విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ, నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. తాము ఏ రంగంలో ఉన్నా ఎస్‌ఎఫ్‌ఐ నేర్పిన శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు సాగుతామన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ నినాదం అధ్యయనం.. పోరాటం అని.. అధ్యయనం అంటే కేవలం పాఠ్యపుస్తకాల పఠనమే కాదని.. సమాజాన్ని సైతం అధ్యయనం చేయడమేనని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐలో నేర్చుకున్న భావాలతోనే ఇప్పటికీ తాము ముందుకు సాగుతున్నట్టు తెలిపారు.




# పరువు హత్యలపై సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించాలి

## లంబాడాల ఐక్య వేదిక డిమాండ్



కార్యక్రమంలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ రాజ్‌కుమార్ యాదవ్, మాజీమంత్రి రవీందర్‌నాయక్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 13 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరువు హత్యలపై సిట్టింగ్ జడ్జ్‌చే న్యాయం విచారణ జరిపించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన లంబాడీల ఐక్యవేదిక (లైవ్) ఆధ్వర్యంలో ఇటీవల కుల దురహంకార దాడులకు ఆరుగురు ఆదివాసీ, గిరిజనులు బలైన ఘటనలపై, ప్రభుత్వతీరుపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముందుగా నిఖిల్‌నాయక్, మైన, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. లైవ్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీమంత్రి రవీందర్‌నాయక్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ప్రొఫెసర్ చంద్రూ నాయక్, సంపత్‌నాయక్, పి.వి.రమణ, వెంకటేశ్ చౌహాన్, శ్రీరామ్‌నాయక్, మహిపాల్ యాదవ్, వెంకట్ బంజారా, విక్రమ్‌గౌడ్, శ్యామ్‌యాదవ్, ధరావత్ వెంకటేశ్, అశోక్, ఇందిర, విమల, బత్తుల రాంప్రసాద్, కంటే సాయన్న, బాధితుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల ఆరు పరువు హత్యలు జరిగాయని, ఈ విషయంలో సిఎం కెసిఆర్ 48గంటల్లో సమాధానం చెప్పాలని, లేకపోతే 48గంటల దీక్ష చేపట్టడంతో పాటు ప్రగతిభవన్, డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కుల వివక్ష, పరువు హత్యలకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం, ఇళ్లు, మూడెకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరువు హత్యలకు గురైన బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా త్వరలోనే మానవ హక్కుల కమిషన్‌ను కూడా ఆశ్రయిస్తామని, తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఆందోళన వ్యక్తంచేశారు. అదే విధంగా త్వరలోనే న్యాయస్థానంలో ప్రత్యేక పిల్‌ను వేయబోతున్నామని అన్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు -34

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 34 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,863పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5202 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,15,569మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,471మంది కోలుకోగా (99.48శాతం) ఆదివారం 36 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 281కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 23 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం: పిఆర్‌టియు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** ఫీఎఫ్‌పై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను పీఆర్‌టీయూ టీఎస్ తీవ్రంగా ఖండించింది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాష్ట్రాలు తమంతట తాము నూతన పెన్షన్ విధానం నుంచి స్వచ్ఛందంగా బయటకు రావచ్చని చెప్పి సమాచారహక్కు ద్వారా అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చి.. ఇప్పుడు వారు దాచుకున్న డబ్బు తిరిగి ఇవ్వడం కుదరదని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు తీవ్రంగా ఖండించారు. పిఎఫ్‌ఆర్‌డీఏ చట్టంలో నూతన పెన్షన్ విధానంలో చేరే విధానాన్ని మాత్రమే పొందుపరచి అందులో నుంచి తిరిగి పాత పెన్షన్‌కు ఏవిధంగా మార్చాలో చట్టంలో చేర్చకపోవడం ఉద్యోగులను మరియు రాష్ట్ర ప్రభుత్వాలను మోసం చేయడమే అవుతుందని వారు మండిపడ్డారు. అలాంటి నల్లచట్టాన్ని వెంటనే రద్దు చేయాలని లేదా సరవించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టంలో లేనప్పుడు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే అధికారం రాష్ట్రాలకే ఉందని రాతపూర్వక సమాధానాలు ఎందుకిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగి సంయుక్తంగా పొదుపు చేసుకున్న మ్యూచువల్ ఫండ్స్‌పై కేంద్రం పెత్తనం చేయడం కేంద్ర ప్రభుత్వ దౌర్జన్యానికి, దోపిడీ విధానానికి నిదర్శనమని శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్‌రావు విమర్శించారు.

# ఐలాపూర్ ఊర్లచెరువులో పడి ముగ్గురి గల్లంతు

### మామ, కోడలి శవాల వెలికితీత.. తల్లి కోసం గాలింపు

**పటాన్‌చెరు, నవంబరు 13, ప్రభాతవార్త:** నీటి సమస్య ముగ్గురు మృతికి కారణమైంది. ప్రమాదావశాత్తూ చెరువులో పడి గల్లంతయిన ముగ్గురిలో ఇద్దరి మృతదేహాలు కనిపించగా మరొకరి మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపడుతున్న ఘటన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియో జకవర్గంలోని అమీన్‌పూర్ పోలీసు ఠాణా పరిధిలో ఆదివారం జరిగింది. అమీన్‌పూర్ సిఐ శ్రీనివాసులు రెడ్డి కథనం ప్రకారం.. అమీన్‌పూర్ మండలం లోని నర్రె గూడెం జెఎన్‌ఎన్ యుఆర్‌ఎం ఇళ్లలో జమ్మయ్య భార్య యాదమ్మ (38), ఇద్దరు కూతుళ్లు లావణ్య (14), నందినితో నివాసం ఉంటున్నారు. కాలనీలోకి మూడు రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో బట్టలు ఉతికేందుకు తల్లీకూతుళ్ల గ్రామ శివారులోని ఐలాపూర్ ఊర్లచెరువులోకి శనివారం వెళ్లారు. బట్టలు ఉతికేసి చెరువు నుంచి బయటకు వస్తుండగా తల్లీకూతుళ్లిద్దరు ప్రమాదవశాత్తూ చెరువులో పడి గల్లంతయ్యారు. తల్లీకూతుళ్ల కోసం గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఉదయం కూతురు లావణ్య శవం లభ్యమయింద న్నారు. సోదరి యాదమ్మ కోసం సోదరుడు తెర్పోలు ఉసిరయ్య చెరువులోకి దిగి గాలిస్తున్న క్రమంలో ఉసిరయ్య కూడా చెరువులో గల్లంతయ్యాడన్నారు. గల్లంతయిన వారి కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చేయగా ఉసిరయ్య మృతదేహాన్ని కనుగొన్నారు. గల్లంతయిన యాదమ్మ కోసం పోలీసులు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఉదయం నుంచి గాలిస్తూనే ఉన్నారు. యాదమ్మ భర్త జమ్మయ్య ఐలాపూర్ తండాలో వాటర్ లైన్‌మెన్‌గా పనులు చేస్తున్నాడు.



చెరువులో పడి మృతి చెందిన కూతురు, గల్లంతయిన తల్లి (ఫైల్)

# టిక్కెట్ ఇవ్వలేదని విద్యుత్ టవరెక్కిన ఆప్ నేత



**న్యూఢిల్లీ, నవంబరు 13 :** ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదన్న మనస్తాపంతో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ విద్యుత్ టవరెక్కారు. అంతేగాక అక్కడి నుంచి ఫేస్‌బుక్ లైవ్ పెట్టి మాట్లాడారు. శాస్త్రీనగర్ పార్క్ మెట్రోస్టేషన్ సమీపంలో ఈ ఘటన జరిగింది. తూర్పు ఢిల్లీకి చెందిన మాజీ కౌన్సిలర్ హసీబ్ ఉల్ హసన్ ఈ ఘటనకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన ఆప్ నేతలు అతిశీ, దుర్గేశ్ పాఠక్‌లపై విమర్శలు చేశారు. తన ధ్రువపత్రాలు తీసుకొని తిరిగి ఇవ్వడంలేదని ఆరోపించారు. తాను మరణిస్తే వారిదే బాధ్యత అని హెచ్చరించారు. నామినేషన్ల దాఖలుకు సోమవారమే చివరి రోజు అయినందున తనకు వాటిని వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. తనకు ఇవ్వాల్సిన టికెట్‌ను రూ.3 కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ సంఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. చివరికి అతని పత్రాలు తిరిగి ఇవ్వడానికి హామీ రావడంతో కిందికి దిగారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మొత్తం 250 వార్డులకు డిసెంబర్ 4న పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 7న ఓట్ల లెక్కింపు ఉంటుంది. నవంబర్ 14 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.

# ప్రభుత్వ ఏర్పాటుకు నెతన్యాహును ఆహ్వానించిన ఇజ్రాయెల్ అధ్యక్షుడు

## ఆరోసారి ప్రధాని పదవి చేపట్టనున్న లికుడ్ పార్టీ అధినేత

**జెరూసలెం, నవంబరు 13 :** బెంజమిన్ నెతన్యాహును ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఇజ్రాయిల్ అధ్యక్షుడు హెర్జోగ్ ఆహ్వానించారు. ఆదివారం అధ్యక్ష భవనానికి వెళ్లిన నెతన్యాహు..హెర్జోగ్‌తో సమావేశమయ్యారు. ఇజ్రాయిల్ రాజ్యాంగం ప్రకారం ఆహ్వానం అందిన 28 రోజుల్లోగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. మరో 14 రోజుల గడువు ఇచ్చేందుకు అధ్యక్షుడికి అధికారముంటుంది.



నెతన్యాహు(73) ఆ దేశ ప్రధాని పదవిని చేపట్టడం ఇది ఆరోసారి కానున్నది. ఇజ్రాయిల్ ఒక దేశంగా ఏర్పడిననాటి నుంచి 74 ఏళ్ల చరిత్రలో ఆ దేశాన్ని అత్యధిక కాలం పాలించిన వ్యక్తి కూడా నెతన్యాహునే అన్నది గమనార్హం.

నవంబర్ 1న జరిగిన ఇజ్రాయిల్ సార్వత్రిక ఎన్నికల్లో బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్‌పార్టీ, దాని మిత్రపక్షాలు ఘన విజయం సాధించాయి. మొత్తం 120 స్థానాలున్న ఇజ్రాయిల్ అసెంబ్లీలో(నెస్సెట్‌లో) లికుడ్ పార్టీకి 32 సీట్లు రాగా, దాని మిత్ర పక్షాలతో కలిపి మొత్తం 64 సీట్లను కూటమి సాధించింది. మితవాద పార్టీలైన షాస్, యునైటెడ్ టోరాహ్ జుడాయిజమ్, రిలీజియస్ జియోనిజమ్, జ్యూయిష్ పవర్, నోవమ్‌లు లికుడ్ పార్టీకి మిత్ర పక్షాలుగా ఉన్నాయి. నాలుగేళ్లలో ఇజ్రాయిల్‌లో ఇవి ఐదో సార్వత్రిక ఎన్నికలు.

ఇజ్రాయిల్‌లో 2019 నుంచి రాజకీయ ప్రతిష్టంభన నెలకొంది. లంచం, మోసంలాంటి ఆరోపణలతో నెతన్యాహు ప్రధాని పదవి నుంచి దిగిపోయారు. ఆ తర్వాత ఏర్పడ్డ ప్రభుత్వాలు ప్రజల మనసుల్ని గెలుచుకోలేకపోయాయి. దాంతో, జాతీయ భావాలున్న మితవాద పార్టీగా లికుడ్ పార్టీకే ప్రజలు పట్టం కట్టారు.

# మద్యం మత్తులో భార్యను హత్య చేసిన కసాయి

## ఆపై ఉరి వేసుకుని ఆత్మహత్య

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 13, ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నౌపడ పంచాయతీ పరిధిలోని జగన్నాధ పురం గ్రామంలో మద్యం మత్తులో భార్య గొంతు కోసి హత్య చేసిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. భార్య మృతి చెందాక తాను కూడా పక్కన ఉన్న పూరిపాకలో ఉరి వేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబం ధించి గ్రామస్తులు, పోలీసులు అందించిన వివరాలు ప్రకారం జగన్నాధపురం గ్రామానికి చెందిన దాసరి సింహాద్రి (60), దాసరి ఉమ (48)లకు 26 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఈ కుటుంబానికి భర్త మద్యానికి బానిస కావడంతో భార్యభర్తలు తరచూ గొడవ పడు తుండేవారని తెలిపారు. ఇదే క్రమంలో శనివారం రాత్రి కూడా భర్త పూటుగా తాగి రావడంతో ఇద్దరు మధ్య గొడవ జరిగింది. కొంత సమయం అయ్యాక భార్య నిద్రిస్తుండగా మద్యం మత్తులో చాకుతో ఆమె గొంతు కోసి హత్య చేసి, తాను కూడా పక్కనే ఉన్న పూరిపాకలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు.

తెల్లవారు జామున చుట్టుప్రక్కల వాళ్లు విగత జీవులుగా పడి ఉన్న వీరిని చూసి నౌపడ పోలీసులకు సమాచారం అందించారు. నౌపడ ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్‌టీం వచ్చి హత్యపై వివరాలు సేకరించారు. అనంతరం టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, తహశీల్దార్ చల మయ్య ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# ఇస్తాంబుల్‌లో భారీ పేలుడు

## ఆరుగురి మృతి, 53మందికి గాయాలు

## ఉగ్రవాద చర్య అన్న టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్



**ఇస్తాంబుల్, నవంబరు 13 :** టర్కీలోని ఇస్తంబుల్‌లో ఆదివారం సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. ఇస్తాంబుల్ నడిబొడ్డున పర్యాటకులతో రద్దీగా ఉండే ఇస్తిక్‌లాల్ అవెన్యూలో బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందగా, 53మంది గాయపడ్డారు. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 4..20 సమయంలో ఈ బాంబు పేలుడు జరిగింది. పేలుడు శబ్దాలతో ఆందోళనకు గురైన జనం పరుగుపెట్టారు. ఈ పేలుడు ఘటనలో అధికసంఖ్యలో ప్రజలు గాయపడినట్లు ఇస్తాంబుల్ గవర్నర్ అలీ యెర్లికయా తెలిపారు. ఘటనా స్థలంలో ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారని ఆయన తెలిపారు. మరో పేలుడు జరుగుతుందేమోనన్న అనుమానంతో ఇస్తిక్‌లాల్ వీధిని పోలీసులు మూసివేశారు. ఇది ఉగ్రవాదుల చర్యగా భావిస్తున్నానని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ అన్నారు. ఇండోనేషియాలోని బాలీలో జరిగే జి 20 శిఖరాగ్ర సదస్సుకు బయలుదేరడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడారు.

# తెలంగాణ డాక్యుమెంటరీ చిత్రాలకు జాతీయ అవార్డులు

## ● మంత్రి కెటిఆర్ అభినందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** తెలంగాణలోని వివిధ అంశాలపై రూపొందించిన డాక్యుమెంటరీలను జాతీయ అవార్డులు వరించాయి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణ సంస్థ డీఎస్ఎన్ ఫిల్మ్స్ ప్రతిష్టాత్మక పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్యూవల్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్-2022లో ఐదు అవార్డులు గెలుచుకుంది. పబ్లిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోల్‌కత్తాలో నిర్వహించిన గ్లోబల్ కమ్యూనికేషన్ కాంక్లేవ్‌లో డిఎన్‌స్ ఫిల్మ్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో అండ్ ఎండీ దూలం సత్యనారాయణ ఈ అవార్డులను అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం కోసం తాము రూపొందించిన ఫిల్మ్స్‌కు అవార్డులు ప్రకటించిన జ్యూరీ, పిఆర్సీఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. డీఎస్ఎన్ ఫిల్మ్స్ సాధిస్తున్న విజయాలకు సిఎం కెసిఆర్,మంత్రి కెటిఆర్ మద్దతు ప్రోత్సాహమే కారణమని సత్యనారాయణ పేర్కొన్నారు.

తెలంగాణ బిడ్డగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి చేరవేసే పాత్ర పోషిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ సంస్థ రూపొందించిన వీడియోలతో తెలంగాణలో ఉన్న టూరిజం,ఇతర అంశాలు దేశం దృష్టిని ఆకర్షించినందుకు గర్వంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక పర్యాటక



చిత్రానికి (బుద్ద వనం) క్రిస్టల్ అవార్డు, విజనరీ లీడర్‌షిప్ క్యాంపెయిన్ ఆఫ్ ది ఇయర్(సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రగతిశీల తెలంగాణ), చిత్రానికి గోల్డ్ అవార్డు, ట్రావెల్,లీజర్,హాస్పిటాలిటీ క్యాంపెయిన్‌పై (తెలంగాణ టూరిజం సోమశిల టూరిజం సర్క్యూట్) చిత్రానికి గోల్డ్ అవార్డు, హెల్త్ కేర్ కమ్యూనికేషన్ ఫిల్మ్(తెలంగాణలో కోవిడ్ -19 అవగాహన ప్రచారం)కు గోల్ అవార్డు, ప్రభుత్వ కమ్యూనికేషన్ ఫిల్మ్( రైతుబంధు, రైతుబీమా)కు గాను బ్రాంజ్ అవార్డు దక్కింది. తెలంగాణ రాష్ట్రం,అభివృద్ధి సంక్షేమ పథకాలపై డాక్యుమెంటరీ చిత్రాలకు అవార్డులు దక్కడంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. సత్యనారాయణ బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ముగ్గురు నిందితుల పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టు తీర్పు

**హైదరాబాద్, నవంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్ఎస్ ఎంఎల్ఎలను ప్రలోభపెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో నిందితులుగా వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు మూడు అంశాలపై దాఖలు చేసిన పిటిషన్‌లపై సుప్రీం కోర్టు సోమవారం తీర్పు వెలువరించనుంది. ఈ నె ల ఒకటవ తేదీన ముగ్గురు నిందితులు తమ అరెస్టును కొట్టివేయాలని, తమపై నమోదైన కేసులను ఎత్తివేయాలని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించడం తెలిసిందే. ఇ దే సమయంలో ఎసిబి కోర్టు తమను రిమాండుకు తరలించడాన్ని కూడా కొట్టి వేయాలని వారు సుప్రీం కోర్టును కోరడం విదితమే. తమ అరెస్టు పూర్తిగా అక్రమమని, ఈ విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను నిలుపుదల చేయాలని వారు కోరారు. నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫాం హౌస్ లో అక్టోబర్ 26వ తేదీన నలుగురు తెరాస ఎంఎల్ఎలను బిజెపిలో చేరేందుకు వీలుగా రామ చంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్ లు రోహిత్ రెడ్డితో మంత నాలు సాగించడం, దీనిపై రోహిత్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ వ్యవహారం రట్టవడం తెలిసిందే. దీనిపై మొయినాబాద్ పో లీసులు రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లను అరెస్టు చేసి మరుసటి రోజున ఎసిబి కోర్టులో హాజరు పరచగా నిందితులకు రిమాండు విధించేందుకు న్యాయమూర్తి తిరస్కరించగా మరుసటి రోజున సైబరాబాద్ పోలీసులు హైకోర్టును ఆశ్రయించి మరీ ముగ్గురిని రిమాండుకు తరలించారు. ముగ్గురు నిందితులు ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. కాగా తమపై సైబరాబాద్ పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లు దా ఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై ఈ నెల నాలుగవ తేదీన విచారణ చేసి తదుపరి విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసి ంది. కాగా ఇదే కేసును పూర్తి స్థాయిలో విచారించేందుకు తెలంగాణ సర్కారు సిట్‌ను ఏర్పాటు చేయడంతో ఈ కేసు విచారణ వేగం పుంజుకుంది. ఇదే సమయంలో ముగ్గురు నిందితులను ఎసిబి కో ర్టు రెండు రోజుల పాటు పోలీసు కస్టడీకి కూడా ఇచ్చింది. నిందితుల కస్టడీ ముగియంతో వారంతా తిరిగి జైలులో రిమాండులో వు న్నారు. ఓవైపు ఇదే కేసులో సోమ వారం నాడు ఎసిబి కోర్టులో ముగ్గురు నిందితుల బెయిలు పిటిషన్‌పై సోమవారం విచారణ సాగనుండగా ఇదే సమయంలో సుప్రీం కోర్టులో వీరి పిటిషన్‌పైనా విచారణ జరగనుండడం గమనార్హం.

# రైలు రాకుంటే ఓటేయం !

- ● 18 గ్రామాల ప్రజల ఓట్ల బహిష్కరణ
- ● ఆయా గ్రామాల్లో ప్రచారానికి నో ఎంట్రీ

**నవ్‌సారి, నవంబరు 13:** గుజరాత్ రాష్ట్రంలో వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఓవైపు సన్నద్ధమవుతుండగా నవ్‌సారి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆం చేలి గ్రామస్తులతోపాటు మరో 17 గ్రామాల ప్రజలు ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తమ తమ ఊళ్లలో బ్యానర్లు కట్టారు. తమ గ్రామాల్లోకి అధికారి బిజెపిసహా ఏ ఇతర రాజకీయ నాయకులను ప్రచారానికి రానీయకుండా నిషేధం విధించారు.



తమ గ్రామంలోని ఆంచేలి రైల్వే స్టేషన్‌లో స్థానిక రైళ్లను ఆపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నా ఇంతవరకు వారి కోరిక తీరలేదు. దాంతో అసెంబ్లీ ఎన్నికలే సరైన సమయమని భావించిన ఆయా గ్రామస్థులు ఎన్నికలు బహిష్కరిం చాలని నిర్ణయానికి వచ్చారు.

తమ తమ గ్రామాలతోపాటు ఆంచేలి రైల్వే స్టేషన్ వద్ద కట్టిన బ్యానర్లలో ఒకటే నినాదం. అదేమంటే ట్రైన్ నహీ తో ఓట్ నహీ (రైలు లేకుంటే ఓటు లేదు) అని రాసిన బ్యానర్లు కట్టారు. తమ ఊళ్లలోకి బిజెపి సహా ఇతర పార్టీల నాయకులెవరూ ఎన్నికల ప్రచారానికి రావొద్దని నిషేధం విధించారు. తమ డిమాండ్లేవి ఇంతవరకు తీరని దృష్ట్యా తాము అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని కరాఖండిగా చెప్పారు. ఈ నియోజకవర్గంలోని 18 గ్రామాల ప్రజలు అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించారని హితేష్ నాయక్ అనే వ్యక్తి చెప్పారు. అంచేలి రైల్వే స్టేషన్‌లో కొవిడ్ కన్నా ముందే ఆగే లోకల్ రైళ్లు ప్రస్తుతం ఆగడం లేదని, ఆయా రైళ్ల ఈ స్టేషన్‌లో ఆపాలని ఆయా గ్రామాల ప్రజలు చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ ఇప్పటికి తమ డిమాండ్ నెరవేరలేదని ఆయన అన్నారు. ఆయా ఊళ్ల నుంచి వేరే ప్రాంతాలకు ఇదే స్టేషన్ నుంచి వెళ్లే ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తప్పనిసరై ప్రవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తున్నదని, తమ ప్రయాణ ఖర్చుకు రోజుకు దాదాపు 300 రూపాయల వుతున్నదని ఆయన అన్నారు. అంచేలి స్టేషన్‌లో లోకల్ రైళ్లను ఆపకపోవడంతో తాను కాలేజీకి వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నానని, ఉదయం పూట జరిగే క్లాసులకు హాజరు కాలేకపోతున్నానని ప్రాచి పాటేల్ అనే కాలేజీ విద్యార్థి వాపోయారు. గ్రామాల ప్రజలకు ఎంతో అవసరమైన ఈ విషయమై రైల్వేకు సంబంధించిన వారెవరూ స్పందించడం లేదని జోనల్ రైల్వే యూజర్స్ కనసల్టేటివ్ కమిటీ సభ్యుడు చోటుభాయి పటేల్ అన్నారు. తాము కొత్తగా రైల్లేవి కోరడం లేదని, ఇంతకుముందు ఉన్న రైలును అంచేలి స్టేషన్‌లో ఆపాలని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి 27 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నదని, ఈసారి కూడా తమదే విజయమని ఆ పార్టీ ధీమాగా ఉన్నది.

# మెరైన్ పోలీసులకు చిక్కిన శ్రీలంక జాలర్లు

**కాకినాడ సిటీ, నవంబరు 13, ప్రభాతవార్త బ్యూరో:** సముద్రంలో దారి తప్పి భారత సముద్ర సరిహద్దులో వేట కొనసాగిస్తున్న శ్రీలంకకు చెందిన 11 మంది జాలర్లు మెరైన్ పోలీసులకు పట్టుబడ్డారు. భారత మెరైన్ పోలీసులు శ్రీలంక దేశానికి చెందిన బోట్లను శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం నుండి 175 నాటికల్ మైళ్ల దూరంలో భారత ఈఈజెడ్‌లో సరైన లైసెన్స్‌లు, పత్రాలు లేకుండా చేపల వేటలో నిమగ్నమై ఉన్నందున వారిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈనెల 10వ తేదీన బంగాళాఖాతంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారత జలాల్లో ఫిషింగ్ చేస్తున్న రెండు బోట్లతో పాటుగా 11 మంది శ్రీలంక మత్స్యకారులను గుర్తించి అదుపులోకి తీసుకుని వారి 300 కిలోల చేపలను కూడా స్వాధీనం చేసుకున్నారు. మత్స్యకారులను, రెండు బోట్లను తదుపరి చర్యల నిమిత్తం తమకు అప్పగించినట్లు కాకినాడ మెరైన్ పోలీసులు తెలిపారు. మారిటైమ్ జోన్స్ ఇండియా యాక్ట్ 1981 ప్రకారం, భారతీయ ఈఈజెడ్‌లో విదేశీ నౌకలు చేపలు పట్టడం, వేటాడటం నేరం, దీని ద్వారా శ్రీలంక ఫిషింగ్ ఓడ చట్టాన్ని, ఐక్యరాజ్య సమితి సముద్ర చట్టాన్ని ఉల్లంఘించిన నేరంగా భావిస్తారు. కాకినాడలో మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ, కస్టమ్స్, ఇంటిలిజెన్స్ బ్యూరో సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. శ్రీలంకకు చెందిన జాలర్లను విచారణ చేస్తున్నట్లుగా అధికారులు తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో వారి నుంచి స్వాధీనం చేసుకున్న చేపలను వేలం వేసినట్లుగా సమాచారం. అయితే చేపలు పట్టుకునేందుకు వేటకు వచ్చి దారి తప్పి భారత సముద్ర సరిహద్దులోకి వచ్చినట్లు శ్రీలంక మత్స్యకారులు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. భారత జలాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో సంబంధిత సెక్షన్ల కింద చర్యలు తీసుకోనున్నారు. ఇప్పటికే వారి గురించి తమిళనాడు చెన్నైలోని శ్రీలంక ఎంబసికి అధికారులు సమాచారం ఇచ్చి, న్యాయస్థానం ముందు హాజరు పర్చనున్నారు.

# ప్రభుత్వ వైద్యులకు లబ్ధి చేకూర్చే జిఒ నం. 354ను తక్షణమే అమలు చేయాలి

## ముఖ్యమంత్రి స్టాలిన్‌కు మాజీ సిఎం పన్నీర్‌సెల్వం వినతి

**చెన్నై, నవంబరు 13:** ప్రభుత్వ డాక్టర్ల సీనియారిటీ, వేతన విధానంపై 2009లో అప్పటి డిఎంకె ప్రభుత్వం ఇచ్చిన జిఒను అమలు చేయాలని మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం ప్రభుత్వానికి ఆదివారం విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్ల కోసం గత నెల 30న ప్రభుత్వ వైద్యుల సంఘాలు నిరసన తెలియజేస్తే ఆయా సంఘాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిన విషయాన్ని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రభుత్వ డాక్టర్ల ఆందోళన సందర్భంగా ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు హక్కుల కోసం ప్రభుత్వం వైద్యులు నిరసనలు తెలపడం వారి హక్కు అని అన్ని విషయాన్ని ముఖ్యమంత్రి ఒసారి గుర్తు చేసుకోవాలని మాజీ సిఎం పన్నీర్‌సెల్వం అన్నారు. ప్రతిపక్ష నేత నుంచి ముఖ్య మంత్రి అయ్యాక ప్రభుత్వ వైద్యులకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం తగదని ఆయన విమర్శించారు. 2009లో అప్పటి డిఎంకె ప్రభుత్వం జారీ చేసిన జిఒ నం.354ను ప్రభుత్వం అమలు చేయాల్సిం దేనని మాజీ సిఎం పట్టు బడ్డారు. గత నెల 30 ప్రభుత్వ డాక్టర్ల సంఘాల ప్రతినిధులపై చేపట్టిన అన్నిరకాల చర్యలను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు. తమిళనాడు ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు 2009 జూలైలో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. వివిధ స్థాయిల్లో ప్రభుత్వ వైద్యులకు వచ్చే పదోన్నతుల అవకాశాలపై ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అయితే కమిటీ తన అధ్యయన నివేదిక అప్పటి డిఎంకె ప్రభుత్వానికి సమర్పించగానే అదే సంవత్సరం అక్టోబరులో జిఒ నం. 354ను ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం ద్వారా ప్రభుత్వం జారీ చేసిందని మాజీ ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం గుర్తు చేశారు.

# మాజీ ఎమ్మెల్యే మందాడి సత్యనారాయణరెడ్డి కన్నుమూత

## సంతాపం ప్రకటించిన నేతలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 13:** తెలంగాణ సీనియర్ రాజకీయవేత్త, మాజీ ఎమ్మెల్యే మందాడి సత్యనారాయణరెడ్డి ఆదివారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం తుది శ్వాస విడిచారు. 2004 ఎన్నికల్లో నాటి హన్మకొండ నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మందాడి విజయం సాధించారు. ఆ తర్వాత వృద్ధాప్యంతో ఆయన ఎన్నికల్లో పోటీ చేయలేదు. అంతేకాకుండా 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో హన్మకొండ నియోజకవర్గం రద్దు అయిపోయింది. బిజెపితో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించిన మందాడి సత్యనారాయణరెడ్డి... ఆ పార్టీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బిజెపిని వీడిన ఆయన టిఆర్ఎస్‌లో చేరారు. టిఆర్ఎస్ తరఫుననే ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. సత్యనారాయణరెడ్డి మృతి పట్ల మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, టిపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య తదితరులు సంతాపం ప్రకటించారు.

# తగ్గని భక్త జనం: సామాన్య భక్తులకు తప్పనితిప్పలు

## 30వేల మంది దర్శనం

## రికార్డు స్థాయిలో అభిషేకాలు

**శ్రీకాళహస్తి,నవంబరు 13 ప్రభాతవార్త:** కార్తీక మాసం వచ్చేసింది. శివాలయ దర్శనం, ఇక్కడ దీపాలు వెలిగిస్తే మంచిదనే భావంతో భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ముఖ్యంగా ఆదివారం ఆలయానికి సుమారు 30వేల మంది భక్తులు వచ్చినట్లు సాయంత్రం దేవస్థానం అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది. అయితే వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అలాగే భద్రత విషయంయంలో ఆచి తూచి అడుగులేస్తున్నారు. సంస్కరణలు చేపడుతున్నారు.అయినా ఇక్కడకు వచ్చిన భక్తులను దళారులుఏదో ఒక రూపంలో మభ్యపెడుతున్నారు. భక్తులను ఇబ్బంది పెడుతున్నారు. సంస్కరణలు చేపడుతున్న అధికారులు అమలులో విఫలమౌతున్నారు. దాంతో దొడ్డిదారి దర్శనాలు పెరుగుతున్నాయి. సామాన్య భక్తులకు తిప్పలు తప్పటం లేదు.అడ్డదారి దర్శనాలను అడ్డుకునే సిబ్బందిపై దళారులు తిరగబడుతున్నారు. దాంతో సిబ్బంది మనకెందుకులే అన్నట్లు వ్యవహస్తున్నారు.

**కిట కిట లాడుతున్న ఆలయం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి లెక్కలేనంత మంది అతిథులు వస్తున్నారు. దాంతో ఈ ఆలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తుల దర్శనం పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుంది. అతిథుల ముసుగులో కొందరు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఆలయాధికారి ఏమో మధ్యవర్తులను కట్టడి చేయటానికి ఎంతో ప్రయత్నిస్తున్నారు కానీ పేరుకు సంస్కరణలు, రికార్డులు, నమోదులు. అయితే మధ్య వర్తుల దందా యథేచ్ఛగా సాగుతుంది. ఇక్కడి ఆలయంలో లెక్కకు మించి ఎపిఆర్‌ఓలు ఉండటంతో ఎవరు ఎవరిని దర్శనాలకు తీసుకెళు తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సాయంత్రం అందిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు వివరించారు. సాయంత్రం రాహుకాల సమయంలో రాహుకాల మండపాల వద్ద కిట కిట లాడారు. అలాగే ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కిక్కిరిసి కనబడ్డారు. అయితే నిత్యం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబు ఆలయంలో పరిశీనలు జరుపుతున్నారు. రాహుకేతుదోష నివారణ మండ పాల్లో నిఘా పెట్టారు.అయితే దళారుల దందా కొనసాగుతూనే ఉంది. దొడ్డిదారి పూజలు నిరాటం కంగా సాగుతున్నాయి. ఓవైపు అధి కారులు నిబంధ నలు ఉల్లఘించినారంటూ 'సస్పెషన్లు' చేస్తునే ఉన్నారు.అయినా ఇక్కడ కట్టడి కావటం లేదు. సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది.



స్వామి అమ్మవార్ల దర్శనాలకు నిరీక్షిస్తున్న జనం

**అభిషేకాల్లో రద్దీ రద్దీ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉదయం నుంచి ఓ వైపు అభిషేకాలకు,మరో వైపు కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉదయం నుంచే కాకుండా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు రద్దీ ఏర్పడుతుంది. దాంతో అభిషేకాలకు హాజరయ్యే భక్తులు అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. ఆదివారం కూడా అభిషేకాలకు సొమ్ములు చెల్లించిన వారు రన్నింగ్ క్యూతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. సాయంత్రం అభిషేకాలకు కూడా ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది.

# పార్టీకి సిద్ధంగా ఉండండి..

మెగాస్టార్ చిరంజీవి మెగామాస్ కమర్సియల్ ఎంటర్‌టైనర్ , వాల్తేరు వీరయ్యయ. బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఈచిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలోమాస్ మహారాజా రవితేజ కన్పించబోతున్నారు.. ఇద్దరు స్టార్ట్‌ను కలిసి తెరపై చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వాల్తేరు వీరయ్య నుంచి అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రం ఫస్టసింగిల్ ఈ వారంలోనే విడుదల కాబోతోంది.. రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ ఫస్టసింగిల్ గురించి ట్వీట్ చేశారు.




ఇపుడే వాల్తేరు వీరయ్య ఫసస్ట సాంగ్‌ను చూశాను. మెగాస్టార్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మైండ్ బ్లోయింగ్ . ఫస్టసింగిల్ ఈ వారమే విడుదల అవుతుంది.. పార్టీకి సిద్ధంగా ఉండండి.. ఎందుకంటే ఇది బాస్ పార్టీ అని ట్వీట్ చేశారు. వాల్తేరు వీరయ్యలో మెగాస్టార్ చిరంజీవి, గ్లామరస్ క్వీన్ ఊర్వశి రౌతేలా పై ఓ భారీ సెట్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించారు. స్టార్‌కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఈ పాట కు కొరియోగ్రఫీ చేశారు. ఇదే పాటనుఈ వారం విడుదల చేస్తున్నారు మేకర్స్.. ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యెర్నేని , వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మించగా, జికె మోహన్ సహనిర్మాత.2023 సంక్రాంతికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# మారేడుమిల్లిలో టీజర్ విడుదల

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' . ఈనెల 25న థియేటర్లలో విడుదల కానుంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తు న్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలసి హాస్యమూవీస్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌న గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో విడుదల చేశారు. రెండు నిమిషాల నిడివి గల ట్రైలర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. యూనిక్ కంటెంట్‌తోపాటు మారేడుమిల్లి యాక్షన్ ఎపిసోడ్స్ విజువల్ ట్రీట్‌గా ఉన్నాయి. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన



ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో నటించారు. ఇంకో నాలుగు రోజుల్లో ఎలక్షన్ మీ ఊర్లో జరగబోతున్నాయి. అని ఎన్నికల అధికారిగా నరేష్ చెప్పిన డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభ మవుతుంది.. తర్వాత మారేడుమిల్లి ప్రజానీకం.. అక్కడి పాత్రలు ఒక్కొక్కటిగా పరిచయం ఆసక్తికరంగా ఉంది. ఇందులో అల్లరి నరేష్ తనపాత్రలో స్ట్రాంగ్ ఇంపాక్ట్‌ను క్రియేట్ చేశారు. టేకింగ్ అద్భుతంగా ఉంది.. శ్రీచరణ్ పాకాల నేపథ్య సంగీతం బ్రిలియంట్‌గా ఉంది. ట్రైలర్‌సినిమాపై ఆసక్తి మరింతగా పెంచింది.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ



యంగ్ హీరో నిఖిల్ నటించిన కార్తికేయ2 (హిందీ వెర్షన్) వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గురించి వెల్లడించటం జరిగింది.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. ఈచిత్రం తెలుగు వెర్షన్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌కు రెడీ అయ్యింది.. తాజా సమాచారం ప్రకారం,, వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఈనెల 20న సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు ఛానల్‌లో ప్రసారం కానుం ది.. హిందీ వెర్షన్ ఈనెల 27న జీ సినిమాలో ప్రీమియర్‌ను ప్రదర్శించనుంది.. అనుపమ్ ఖేర్, హర్ష చెముడు, ఆదిత్య మీనన్, శ్రీనివాసరెడ్డి కీలక పాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడి యా ఫ్యాక్టరీఅభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌పై సంయు క్తంగా నిర్మించారు. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈచిత్రానికి కాలభైరవ సంగీతం సమకూర్చారు.



# రెండు చోట్లా వరుస ఆఫర్లు

బాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే ఇటీవల సోషల్ మీడియా లో చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు.. సినిమాలతో ఎంత బిజీగాఉన్నప్పటికీ తన ఫొటోషూట్స్ తో అభి మానులను అలరిస్తోంది. ఇదిలా ఉండగా తన కాలికి గాయం కారణంగా కొన్నాళ్లుగా సోషల్ మీడియాకు దూరంగా ఉన్న ఈ భామ షూటింగ్స్ ను క్యాన్సిల్ చేసి ఎంచక్కా ఇంట్లో ఉంటోంది.. తన హెల్త్‌గురించి అప్‌డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్ కు టచ్‌లో ఉంటోంది.. ఇపుడు అపుడప్పుడు మేకప్‌లెస్ స్టిల్స్ ను పోస్ట్‌చేస్తోంది.. అయితే కాలి నొప్పి తగ్గింది కాబోలు.. అందుకే లేటెస్ట్‌గా ఓ ఫొటోషూట్‌చేసింది అమ్మడు. గ్లామర్‌షో కంటే తన ఓ కళ్లతో కొన్ని కోట్ల హృదయాలను గుచ్చేసింది భామ.. స్కిన్‌షోతో మెప్పిస్తూ సోషల్ మీడియా లో ఆ డోస్‌ను మరించి పెంచేసింది.. పూజా పోస్ట్‌చేసిన తాజా ఫొటోలతో ఫాలోవర్స్ ఫెస్టివల్ చేసుకుంటున్నారనేచెప్పాలి.. లేటెస్ట్‌గా మరో క్రేజీ ఫొటోషూట్‌ను పోస్ట్‌చేసింది.. లైట్ క్రీం కలర్ డ్రెస్‌లో వీపు భాగం చూపిస్తూ ఓరగా చూస్తూ కన్పించింది.. కెరీర్ విషయాని కొస్తే.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌మూవీలో హీరో యిన్‌గా అవకాశం అందు కుంది.. అంతేకాకుండా పవన్‌కల్యాణ్, హరీష్‌శంకర్ కాంబో మూవీని కూడ చేయ నున్నారు.. మహేష్ మూవీతో ఈ నెలాఖరులో పూజా కూడ జాయిన్ అవ్వనుందని తెలి సింది.. బాలీ వుడ్‌లో కిస్‌కా బాయ్ కిసికి జాన్ సినిమాలో నటిస్తోంది. ఈసినిమాలో సల్మాన్‌కు జోడీగా అమ్మడు డాన్స్ అందుకుంది. తెలుగులో వరుస ఆఫర్లు అందుకుంటున్న ఈ భామ హిందీలో కూడ క్రేజీ ఆఫర్స్ ను చేజిక్కించుకుంటోంది.

# 'హిడింబ' చిత్రీకరణ పూర్తి

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో అశ్విన్, వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్నారు. ప్రస్తుతం అశ్విన్ హీరోగా తెరకెక్కుతున్న డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ 'హిడింబ'.. అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేశ్ కార్తీక్ సినిమాస్ బ్యానర్‌పై శ్రీధర్ గంగపట్నం ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రం తాజాగా షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌కు



మంచి స్పందన వచ్చింది.. హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్సులు ఆడియెన్స్‌ను థ్రిల్ చేశాయి.. ఒకషాకింగ్ పాయింట్‌తో బ్రాండ్ న్యూ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం కోసం అశ్విన్ సరికొత్తగా మేకోవర్ అయ్యారు.. మకరంద్ దేశ్ పాండే, సిజ్జు, రాజీవ్ కనకాల, శ్రీనివాసరెడ్డి, శుభలేఖ సుధాకర్, రఘు కుంచె, ఇతర కీలకపాత్రలు పోషిస్తుననఆనరు. ఈచిత్రానికి వికాస్ బడిపా సంగీతం అందిస్తున్నారు.



# బెస్ట్ కపుల్.. రెడీ..

వన్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై పార్దురెడ్డి నిర్మాతగా జయంత్ వదాలి. శగ్న శ్రీ చలాకీ చంటి, ఇమ్మాన్యుయేల్ తదితరులు తెరకెక్కిన చిత్రం బెస్ట్‌కపుల్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ మూవీ నవంబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది.. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించనుంది.. చిత్రయూనిట్ చెబుతున్నారు.. కంటెంట్ కొత్తగా ఉంటే ప్రేక్షకులు తప్పకుండా సినిమాను ఆదరిస్తున్నారు.. అదే కోవలో మా బెస్ట్‌కపుల్ సినిమా విజయం సాధిస్తుందని నిర్మాత పార్ధు రెడ్డి తెలిపారు.. భార్య,భర్తల మధ్య జరిగే సంభాషణలు గొడవలు, ప్రేమాభిమానాలు ఇలా అన్నీ ఈసినిమాలో పొందుపరచటం జరిగిందన్నారు. అందరికీ కనెక్ట్ అయ్యే ఎలిమెంట్స్ బెస్ట్‌కపుల్ మూవీలో ఉన్నాయని డైరెక్టర్ గణేష్ దోరాల అన్నారు.

# ఆర్‌సి 15 అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌కు ఊరట..



మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఇపుడు తన తదుపరి చిత్రం ఆర్‌సి 15 కొత్త షెడ్యూల్‌ను స్టార్ట్‌చేయటానికి రెడీ అవుతున్నారు. ఈ షెడ్యూల్ మొత్తం న్యూజిలాండ్‌లోప్లాన్‌చేశారు. ఈనేపథ్యం లో చరణ్ సోమవారంన్యూజిలాండ్‌కు బయలుదేరుతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన ఢిల్లీలో జరిగిన కార్య క్రమంలో పేర్కొన్నారు. అంతే కాకుండా సినిమా అప్‌డేట్స్ విషయంలో తనను ఎవరూ ఇబ్బంది పెట్టొద్దని ఆ భార మంతా దర్శకుడు శంకర్‌పై ఉంచారు. సినిమాకు సంబంధించి అన్ని విషయాలను శంకర్ చూసుకుంటు న్నారని, ఏదైనా ఆయన్నే అడగాలని అన్నారు. ఈ నేపథ్యంలో తాజా అప్‌డేట్ అభిమానుల కు కొంత వరకు ఊరట నిచ్చింది.. కాగా కొన్ని రోజులుగా ఈసినిమా గురించి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవటంతో అభిమానులు ఒకింత నిరాశతో ఉన్నారు. కాగా తాజాగా ఆయన ఇచ్చిన అప్‌డేట్ ఒకింత ఊరట కల్గించింది..

# తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ప్రకటన

తెలుగు చలనచిత్రాల పెరిగిన నిర్మాణ వ్యయం దృష్టిలోపెట్టుకుని, నిర్మాత శ్రేయస్సు కోరి తెలుగు సినిమాను కాపాడుకుందామనే లక్ష్యంతో తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి ఇటీవల అత్యవసర సమావేశం నిర్వహించారు. సంక్రాంతి, దసరా పండుగలకు స్ట్రెయిట్ తెలుగు సినిమాలకు మాత్రమే థియేటర్లు ఇవ్వాలని నిర్ణయించారు.. ఈ విషయమై ప్రముఖ నిర్మాత , ఛాంబర్ ప్రస్తుత వైస్ ప్రెసిడెంట్ దిల్‌రాజు 2019లో మీడియా ద్వారా స్ట్రెయిట్ చిత్రాలు ఉండగా డబ్బింగ్ సినిమాలకు థియేటర్లు ఎలా ఇస్తాం.. అని ఘాటుగా వ్యాఖ్యలు చేసి ఆ ప్రకారమే స్ట్రెయిట్ చిత్రాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన వాటిని డబ్బింగ్ సినిమాలకు కేటాయించాలని తెలియజేయటం జరిగిందని ప్రకటన వెలువరించారు.. కాబట్టి ఈ నిర్ణయాన్ని విధిగా అమలు పరచాలని తెలుగు చిత్ర పరిశ్రమను కాపాడుకుంటూ స్ట్రెయిట్‌గా తీసిన తెలుగు చిత్రాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన వాటిని మాత్రమే డబ్బింగ్ సినిమాలకు సంక్రాంతి, పండుగల్లో కేటాయించాలని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి సినిమా ఎగ్జిబిటర్స్( ప్రదర్శకులు)ను కోరుతున్నామని గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల ఒక ప్రకటన చేశారు.

# దుల్కర్ మూవీలో ఐటమ్ సాంగ్



విభిన్న చిత్రాలతో హీరోగా తనకుంటూ ప్రత్యే కతను చాటుకుంటున్న హీరోల్లో దుల్కర్ సల్మాన్ కూడ ఉన్నారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వరుస విజయాలను ఆయన అందుకున్న సంగతి తెలిసిందే. తెలుగులో సీతారామమ్ మూవీతో బ్లాక్‌బస్టర్ అందుకున్నారు.. తదుపరి మూవీలో సైకో పాత్రలో నటించిన సంచలనం సృష్టించారాయన. చుప్: రివేంజ్ ఆఫ్ ది ఆర్టిస్ట్ .. బాలీవుడ్ ప్రామిసింగ్ డైరెక్టర్ ఆర్.బాల్కీ ఈచిత్రాన్ని తెరకెక్కించారు. ఈమూవీ అక్కడ కూడ మంచి విజయం అందుకుంది. వరుస సక్సెస్‌ల తర్వాత టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తున్న మలయాళ మూవీ 'కింగ్ ఆఫ్ కోతా'.. మలయాళ చిత్ర పరిశ్రమలో సీనియర్ డైరెక్టర్‌గా మంచి పేరొందిన జోషీ తనయుడు దుల్కర్ స్నేహితుడు అభిలాష్ జోషీ ఈ మూవీ ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జీస్టూడియోస్‌తో కలిసి హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తూ ఈ మూవీని స్వీయ నిర్మాణ సంస్థ వే ఫేరర్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఇందులో హీరోయిన్‌గా ఐశ్వర్యలక్ష్మి నటిస్తోంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించి మేకర్స్ చేసిన పోస్ట్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఈ మూవీ కోసం రితికా సింగ్ తొలిసారి ఐటమ్ సాంగ్‌లో కన్పించనుంది..

# 'సీతారామపురంలో ఒక ప్రేమజంట'

శ్రీ ధనలక్ష్మీ మూవీస్ పతాకంపై బీసు చందర్‌గౌడ్‌నిర్మిస్తున్న ప్రేమకథా చిత్రం సీతారామపురంలో ఒక ప్రేమ జంట.. ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 18న అత్యధిక థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఎం. వినయ్‌బాబు దర్శకత్వంలో రణధీర్, నందినీ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని ఈనెల 18న విడుదల కానుంది. ఈసందర్భంగా ఆదివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహిం చారు. మాజీ ఎమ్మెల్యేమోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ, ఏవిధమైన సినిమా నేపథ్యం లేకుండా ఈచిత్ర నిర్మాత తన కుమారుడిని హీరోగా పరిచయంచేస్తూ ఈచిత్రాన్ని నిర్మించే ధైర్యం చేయటం గొప్పవిషయం అన్నారు. హీరో రణధీర్‌కు మంచి హీరోగా ఎదగటానికి



అన్ని క్వాలిటీస్ ఉన్నాయన్నారు. పాటలు, ట్రైలర్స్ టైటిల్ ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. ఈసినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, రైతు కుటుంబం నుంచి వస్తున్న రణధీర్ కూడ హీరోగా తెలుగు ఇండస్ట్రీలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ చిత్రం చాలా బాగా వచ్చిందని, ముఖ్యంగా క్లైమాక్స్ సినిమాకు ప్రాణం అన్నారు. దర్శక, నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈసినిమాను అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు. దర్శకుడు ఎం. వినయ్ బాబు, నిర్మాత బీను చందర్ గౌడ్, హీరో రణధీప్, హీరోయిన్ నందిని, తుమ్మల పల్లి రామసత్య నారాయణ, ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్య, దర్శకుడు చంద్ర మహేష్, నటుడు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వై. కాశీవిశ్వనాథ్, నటుడు అమిత్ క్రిష్, జయంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎక్కువ గంటలు మేకప్ ఉండాలంటే..

పండుగలూ, వేడుకలప్పుడు హడావుడి ఎక్కువ. దీంతో శరీరానికి చెమట పట్టి మేకప్ కరిగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా జిడ్డుచర్మ తత్వం ఉన్న వారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి వారికి ఎక్కువ గంటలు మేకప్



చెక్కుచెదరద్దంటేతీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు చెబుతున్నారిలా...

రసాయనాల్లేని లిక్విడ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని ముందుగా శుభ్రపరచుకోవాలి. అప్పటికే శుభ్రం చేసుంటే గనుక, రోజ్‌వాటర్ క్లెన్సర్‌ను ముఖానికంతికీ స్ప్రే చేసి దూది ఉండతో మృదువుగా తుడవాలి. ఇలా చేసినప్పుడు ముఖంపై ఎక్కడైనా మురికి ఉంటే దూరమవుతుంది. మేకప్‌కు ముందుగా ముఖచర్మం పరిశుభ్రంగా ఉండటం తప్పనిసరి. ఆ తర్వాత ఐస్‌కూ ్యబ్స్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది ఆరనిస్తే ముఖం తాజాగా కనిపిస్తుంది.

**ప్రైమర్..** జిడ్డు చర్మం ఉన్నవారికి ప్రైమర్‌గా కలబంద గుజ్జు నుంచి ఫలితాన్నిస్తుంది. ఎక్కువసేపు మేకప్ చెరగకుండా ఉంచగలుగుతుంది. ముఖానికి మృదువుగా కలబంద గుజ్జును ప్రైమర్‌గా రాసి అయిదునిమిషాలు ఆరనివ్వాలి. లేదంటే బేబి మాయిశ్చరైజర్ రాసుకున్నా మంచిదే. రెండు చుక్కలు అరచేతిలో వేసుకొని ముఖంపై రాసి మృదువుగా మర్దన చేసి రెండు నిమిషాఉల ఆరనిస్తే పూర్తిగా చర్మంలో ఇంకుతుంది.

**ఫౌండేషన్ :** జిడ్డు చర్మతత్వానికి సరిపోయేలా, అలాగే శరీరవర్ణానికీ తగ్గట్లుగా ఫౌండేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. లిక్విడ్ ఫౌండేషన్ రెండు మూడు చుక్కల్ని తీసుకుని వేళ్లతో ముఖమంతా రాసుకోవాలి. అది ఆరాక కాంపాక్ట్ పౌడర్‌ను లైట్‌గా అద్దాలి. హైలైటర్‌దతో చెక్కిళ్లు, ముక్కు, చివరి, గడ్డంపై తీర్చిదిద్దితే మెరిసిపోతుంది.

**కంటికి,...** కనురెప్పలను విశాలంగా కనిపించేలా చేయడానికి ముందుగా కాస్తంత ప్రైమర్‌ను రాసుకోవాలి. ఆపై బ్రష్‌తో ఐషాడో వేయాలి. మీరెందుకున్న దుస్తుల్ని బట్టి, చర్మ ఛాయకి నప్పేలా ఈ రంగుల్ని ఎంచుకోవాలి. ఆపైన కనుబొమలను పెన్సిల్‌తో లైనింగ్ చేసి బ్రష్ చేయాలి. కంటికి కాటుక దిద్దిన తర్వాత కనురెప్పలు ఒత్తుగా కనిపించడానికి మస్కారా వేయాలి. ఆప్లై ఎండు నిమిషాలు అరనిస్తే చాలు కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

**అధరాలను..** పెదవులకు లిప్‌స్టిక్ వేయడానికి ముందుగా లిప్‌బామ్ రాయాలి. రాత్రి సమయాల్లో ముదురు వర్ణాలను ఎంచుకుంటే మేలు. దుస్తులకు తగినట్లు ముఖాన్ని ఆకర్షిణీయంగా కనిపించేలా చేఆస్తయి. పండగ కళ ముఖ్యంలో కనిపించాలంటే ఆరేడ గంటల నిద్ర, ఏడు గ్లాసుల నీరూ తాగితే చాలు. ❑

# బుద్ధిమాంద్య చిన్నారులకు చేయూత

పిల్లలకు ఏ చిన్న అనారోగ్యం ఎదురైనా తల్లి మనసు తల్లడిల్లిపోతుంది. అలాంటిదది తన చిన్నారిలో వయసుకు తగ్గ మానసిక పరిణతి లేదని తెలితే.. ఆ అమ్మ పడే బాధ వర్ణనాతీతం! తన కొడుకు విషయంలో తానూ ఇలాంటి మనో వేదననే ఎదుర్కొన్నాని చెబుతున్నారు జర్నలిస్ట్, రచయిత్రి గోపికా కపూర్. ఆటిజం సమస్య ఉన్న తన కొడుకును చూసి చలించిపోయిన ఆమె.. అందరు తల్లుల్లా బాధపడుతూ కూర్చోలేదు. తన కొడుకుతో పాటు ఇలాంటి బుద్ధిమాంద్యం ఉన్న చిన్నారులకు చేయూత నందించాలను కున్నారు. ఈ క్రమంలోనే ఆటిజం థెరపిస్ట్‌గా అవతారం ఎత్తారు. మరోవైపు రచయిత్రిగానూ ఈ సమస్య ఉన్న చిన్నారుల్లో వాళ్ల తల్లిదండ్రుల్లో సమస్య పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉన్నట్లే.. ఇలాంటి చిన్నారుల్నీ ఓపికతో దారిలోకి తెచ్చుకోవచ్చంటోన్న గోపిక తన అనుభవాలను ఇలా పంచుకున్నారు.

ముంబయిలో నివసించే గోపికా కపూర్‌కు వీర్, గాయత్రి.. అనే ఇద్దరు కవల పిల్లలు. కలిసి పుట్టినా వీరుఇద్దరిలో గాయత్రిలో ఎలాంటి లోపాలు లేవు. కానీ వీరికి మాత్రం మూడేళ్ల వయసులో ఆటిజం నిర్ధారణ అయింది దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన గోపిక.. బాధపడుతూ కూర్చుకోవడం కంటే దీనికి పరిష్కార మార్గాలు వెతకాలనుకుంది. తద్వారా వీర్‌తో పాటు తనలాంటి ఇతర చిన్నారులకూ అండగా నిలవాలనుకున్నానంటోందామె.

**ఆటిజంపై పోరాటం..** అలా మొదలైంది! 'ఆటిజం.. ఈ పేరు విన్నప్పటికీ.. ఇది నా కుటుంబంలో ఉంటుందని నేనెప్పుడూ ఊహించలేదు. ఎందు కంటే మా కుటుంబాల్లో ఎవరికీ ఈ సమస్యలేదు. కానీ నా కొడుకు వీర్‌కి మూడేళ్ల వయసులో ఈ సమస్య నిర్ధారణ అయింతి పిల్లల వైద్యులు ఈ విషయం చెప్తే ముందు నేను నమ్మలేదు.. కానీ వాడిలో వయసుకు తగ్గ మానసిక పరిణతి లేకపోవడం, మాట్లాడ లేకపోవడం, కళ్లలోకి కళ్లు పెట్టి చూడ లేకపోవడం, ఇతరులతో కలవకపోవడం.. ఇవన్నీ చూశాక విషయం అర్ధమైంది. దీంతో కొన్నాళ్లు బాధపడ్డా.. కానీ ఇలా బాధపడుతూ కూర్చుంటే సమస్య తగ్గదు. పైగా విలువైన సమయం వృథా అవుతుందని గుర్తించిన నేను ఈ వ్యాధిపై చిన్నపాటి పోరాటం చేయాలని నిర్ణయించు కున్నా. ఈ క్రమంలోనే 'ఉమీద్ పిల్లల అభివృద్ధి కేంద్రం'లో చేరాను. బుద్ధిమాంద్యం, మానసిక పరిణతి లేని చిన్నారుల అభివృద్ధికి కృషి చేసే స్వచ్ఛంద సంస్థ ఇది. అక్కడి ఆటిజం ఇంటర్వెన్షన్ బృందంతో కలిసి సుమారు 10 ఏళ్ల పాటు పనిచేశాను.' అంటూ ఆటిజంపై తన పోరాటాన్ని మొదలు పెట్టిన తీరును వివరించారు గోపిక.



**వీర్ లాంటి పిల్లల కోసం..**

సుమారు దశాబ్దం పాటు ఈ సంస్థలో పనిచేసి అనుభవం గడించిన ఆమె.. ఈ క్రమంలో ఈ సమస్య గురించిన బోలెడన్ని విషయాలు అవపోసన పట్టారు. 'ఒక సమస్యను దూరం చేసుకోవాలంటే ముందు దాన్ని అంగీకరించాలనేది నా నమ్మకం. ఆటిజం కూడా ఈ కోవలోకే వస్తుంది. తమ పిల్లల్లో ఈ సమస్య ఉందని తెలిసి చాలామంది తల్లిదండ్రులు జీర్ణించుకోలేరు. బాధపడుతూ విలువైన కాలాన్ని వృథా చేస్తారు. దీనికి తోడు సమాజపు ఒత్తిళ్లు వారిని మరింతగా కుంగదీస్తాయి. కానీ ఇవేవీ పట్టించుకోకుండా సరైన సమయంలో సమస్యను గుర్తించి చిన్నారులకు తగిన థెరపీలు అందిస్తే తప్పకుండా ఫలితం ఉం టుంది. అందుకే వీర్‌లాంటి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఈ భరోసా కల్పించాలనుకున్నా. ఉమీద్‌లో పనిచేసిన దశాబ్ద కాలంలో వందలాది మంది చిన్నారులకు వారి సమస్యకు తగిన థెరపీలు అందించాను. ముంబయి, ఢిల్లీ, గోవా, గుజరాత్, బంగ్లాదేశ్.. వంటి నగరాల్లో ఆటిజం సమస్యపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించాం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో పలు నగరాల్లో ప్రత్యేకంగా కేర్‌గివర్ స్కిల్స్ ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేశాం.' అంటూ చెప్పుకొచ్చారు గోపిక.

**రచనలతోనూ అవగాహన...** ఉమీద్‌తో పనిచేస్తూ ఆటిజం పిల్లల అభివృద్ధికి కృషి చేసిన గోపిక.. ఇదే క్రమంలో ఈ సమస్యపై మన దేశంలో సమగ్ర సమాచారం లేదని గుర్తించింది. ఇదే తనను 2020లోపుస్తకం రాయడానికి పురికొల్పిందం టోందామె. ఒక జర్నలిస్ట్‌గా ఆటిజంతో బాధపడే కొడుక్కి తల్లిగా.. నా అనుభవాలను ఓ పుస్తకంగా రాయాలనుకున్నా. నిజానికి ఇది ఏ ఒక్క ప్రాంతానికో, దేశానికో పరిమి తమైన సమస్య కాదు. ప్రపంచంలో ఎంతోమంది చిన్నారులు బుద్ధిమాంద్యంతో బాదపడుతు న్నారు. సమాజం నుంచి పలు మిమర్శల్నీ ఎదుర్కొంటున్నారు. వారిలో, వారి తల్లిదండ్రుల్లో స్ఫూర్తి నింపాలన్న ముఖో ్యద్దేశంతొరు ఈ పుస్తకం రాశాను. పేరెంట్స్ కూడా ఇలాంటి చిన్నారుల పట్ల మరింత శ్రద్ధ వహించాలి. స్కూల్ సోషల్ యాక్టివిటీల్లో వారిని ప్రోత్సహిచాలి. అలాగే వాళ్లడిగే ప్రశ్నలకు ఓపిగ్గా, వారికి అర్థమయ్యేలా సమాధానం చెప్పాలి. వారి పట్ల ఎంత ఓపికతో వ్యవహరిస్తే వారిలో అంత మార్పును మనం చూడగలుగుతాం. ఇందుకు నా కొడుకు వీర్ ప్రత్యక్ష ఉదాహరణ అంటోంది థెరపిస్ట్ మామ్. గోపిక రాసిన పుస్తకం ఎక్కువగా అమ్ముడైన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. ప్రస్తుతం ఆటిజం థెరపిస్ట్‌గా, న్యూరోడూఐవర్సి టీ కన్సల్టెంట్‌గా, పేరెంట్ అడ్వొకేట్‌గా, రచయిత్రిగా.. ఇలా భిన్న కోణాల్లో బుద్ధిమాంద్యం ఉన్న చిన్నారుల్లో, వారి తల్లిదండ్రుల్లో అవగాహన నింపుతొన్న గోపిక.. తన సేవలకు గుర్తింపుగా యంగ్ ఫిక్కీ లేడిస్ ఆర్గనైజేషన్ నుంచి 'విమెన్ ఆఛీవర్స్ అవార్డు' అందుకుంది. ❑

# నిమ్మ వాసనలు..



ఒక్కోసారి చిన్న చిన్న చిట్కాలే.. పెద్ద చిక్కుల్ని సైతం దూరం చేస్తాయి. అలాంటి బోలెడు ప్రయోజనాలు నిమ్మకాయలో ఉన్నాయి. దాన్ని ఎలా వాడాలో తెలుసుకుందామా!

- దోమలు అరికట్టేందుకు వాడే రిపల్లెంట్ల వాసన కొందరికి పడదు. అలాంటి వారు నిమ్మరసం తొక్కల్ని మరిగించి, అందులో కాసత్త లవంగం నూనె కూడా చేర్చి గది మూలల్లో స్ప్రే చేస్తే సరి.
- మంటింట్లో ఘాటైన వాసనలు వస్తున్నప్పుడు.. మగ్గు నీళ్లలో ఒక నిమ్మకాయను పిండి, నాలుగు చుక్కల వెనిల్లా ఎసెన్స్ కలిపి మరిగించాలి. ఆ నీళ్లని గదిలో ఓ మూలన ఉంచితే మంచి సువాసన వస్తుంది.
- దుస్తులు సరిగా ఆరనప్పుడు ఓ రకమైన వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు దుస్తులు జాడించే నీళ్లల్లో కాస్త నిమ్మరసం పిండి ఆరేస్తే సరి. బ్యాక్టీరియా చేరదు మంచి వాసనా వస్తుంటాయి. ❑

# లోపాల్ని అధిమిస్తేనే..

కెరియర్‌లో రాణించాలని ప్రతి అమ్మాయీ కలలు కంటుంది. కానీ.. నిజంగా ఏదైనా సవాల్‌ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందేమో అన్న భయంతో చాలామంది వెనకడుగు వేస్తుంటారు. దాంతో ఎదుగుదలకు అక్కడే అడ్డు పడుతుంది. ఈ ఇబ్బందిని దాటాలంటే..

- ఎవరో ఏదో అంటారని, విమర్శిస్తారని ఏ పనీ చేయొద్దు. మీరు నమ్మితే.. అది ఎంత కష్టమైనా, ఎన్ని విమర్శలొచ్చినా ముందడుగు వేయండి. విజయం సాధిస్తే.. మిమ్మల్ని వెక్కిరించిన నోటితోనే శభాష్ అంటారు. అలా కాకుండా భయపడితే మిమ్మల్ని మీరు కోల్పోతారు. భయం ఈ విషయంలోనే కాకుండా ప్రతి అడుగులోనూ కనిపించి మిమ్మల్ని వెనక్కి లాగుతుంది.
- విమర్శలకి భయపడొద్దుకానీ.. వాటిని గమనించండి. కొన్ని పొరపాట్లని మీరు గుర్తించలేకపోయి ఉండొచ్చు కదా! వీలైతే.. వాటికి పరిష్కారాలు వెతకండి. కొన్నిసార్లు వాటికి మీరు చూపించిన పరిష్కారాలే విజయానికి దగ్గర చేయొచ్చు.



- జయాపజయాల్ని మీ వ్యక్తిత్వం నుంచి వేరుగా చూడండి. మీరు ప్రయాణించే మార్గంలో పాతాళంలోకి పడిపోయినా సరే దాని ప్రభావం మీ వ్యక్తిత్వంపై పడకుండా చూసుకోండి. అప్పుడే పడిన చోట నుంచే మరింత వేగంగాపైకి వచ్చి నిల బడగలరు.కెరియర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోగలరు ❑

# వయసుని తగ్గించే స్వీట్‌కార్న్ !

వేడివేడి ఉడికించిన స్వీట్‌కార్న్‌ని చూడగానే నోరూరుతుంది.



**కదా! ఇది రుచిలోనే కాదు పోషకాల్లోనూ మేటే. తింటే కలిగిఏ ప్రయోజనాలు చూద్దాం..**

- బరువు తగ్గాలనుకునేవారికి మంచి పోషకాహారం స్వీట్‌కార్న్ కెలోరీలు తక్కువ ఉండే ఇందులో డైటరీ ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్డిఎంట్లూ సమృద్ధిగా ఉంటయా.ఇ ఈ గింజల్లని ఎరువిక్ యాసిడ్ కార్యన్సరికి అడ్డుకట్ట వేస్తుంది. వృద్ధాప్య ఛాయలు త్వరగా మీద పడకుండా నియంత్రిస్తుంది.
- . స్వీట్ కార్న్‌లోని పీచు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తే మేలు చేసేబ్యాక్టీరియా జీవ క్రియల పనితీరుని మెరుగు పరుస్తుంది. ఇందులోని ఎ,బి విటమిన్లు కంటి ఆరోగ్యాన్ని కాపాడతాయి. చురుకుదనాన్ని పెంచుతాయి. ఫోలెట్ గుండె సంబంధిత సమస్యల్ని అదుపులో ఉంచుతుంది.
- జియాక్సాంథిన్ అనే ప్రత్యేకమైన యాంతఈ ఆక్సిడెంట్ స్వీట్ కార్న్‌లో ఉంటుంది. ఇది కంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటుంది. ❑

## చెలి చిట్కా



**ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.** ❑

# బఠాణీ చాట్




**కావాల్సినవి :** పచ్చి బఠాణీ-కప్పు, నల్లుప్పు, మిరియాల పొడి-పావు చెంచా చొప్పున, చక్కెర-అర చెంచా, జీలకర్ర ధనియాల పొడి-చెంచా చొప్పున, అల్లం తరుగు, నిమ్మరసం-రెండు చెంచాల చొప్పున, పచ్చి మిరప కాయలు-రెండు (తరగాలి), ఉప్పు, సరిపడా, నూనె-పెద్ద చెంచా.

**తయారీ:** పచ్చి బఠాణీలను నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెటి టనూనె వేసుకోవాలి. అది వేడయ్యాక జీలకర్ర, ధనియాలు వేసి వేయించాలి. చల్లారిన తర్వాత పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, మిరియాల పొడులు, చక్కెర, నల్లుప్పు, అల్లం తరుగు వేసి కలపాలి. అల్లం, పచ్చిమిర్చి తరుగు, నిమ్మరసం వేసి అలంకరించి వేడిగా సర్వ్ చేసు కోవాలి. ❑

# శివ తత్వమే జీవిత పరమావధి

'శివ శివ శంకరా! బోళా శంకరా! అది శంకరా! అభయాంకర'! అని శివ నామము పఠిస్తే ఆ బోళాశంకరుడు కనికరిస్తాడు. జీవితంలో కష్టాలు, నష్టాలు దాటి ఆధ్యాత్మిక జీవనం అనే నావలో విహరించాలంటే శివ నామస్మరణే మూలం. శివ నామం సకల పాపహారం. శివుని స్మరించడం వలన పాపాలు తొలగుతాయి. మనసులోని మకిలి పోయి ప్రశాంతత వస్తుంది. ప్రతి సోమవారం శివనామం మనసా, వాచా స్మరిస్తూ ఆ భగ వంతుని చెంతకు వెళ్లితే ఆయన కోరికలన్నీ ఈడెరుస్తాడు. శివునికి నీవు ఖరీదైన వేవి చెల్లించవలసి న అవసరం లేదు. ఆయన దగ్గరకు కోరికలులేని నిండైన మనసుతో వెళ్లి మోకరిస్తే చాలు. అదే ఆయనకు అభిషేకంగా మారుతుంది. నీ నిండైన మనసే ఆయనకు పాలాభిషేకం. శివరాత్రి పర్వదినాన కోవెలలోని శివలింగాన్ని తాకాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఆ రోజు కోవెలలోని శివలింగాన్ని తాకితేనే పుణ్యం అనే మిషలో చాలా మంది ఉంటారు. అయితే అది కేవలం భ్రమ. శివుడిని మన ఇళ్లలో ఉండే శివలింగంను కూడా తాకవచ్చు, అభిషేకం చేయవచ్చు. మన తాహతుకు తగ్గట్లు ఓ వెండి, రాగి, స్టీల్ పాత్రలో శివ లింగం ఉంచి నోరారా శివ, శివ అని తలుస్తూ ఆ లింగంపై అభిషేకం చేస్తూ ఉంటే చాలు. ఆయన ప్రసన్నుడు అవుతాడు. అసలు పరమేశ్వ రుడిని ప్రసన్నం చేసుకోవడం చాలా సులువు. మనం పెద్ద, పెద్ద మొక్కులు మొక్కనవసరం లేదు. హృదయం నిండా శివుణ్ణి నింపుకుని, శివ అని స్మరిస్తూ చెంబుడు నీరు ఆయన శిరస్సుపై పోసి చేతికందిన పత్రిని ముఖంపై వేస్తేచాలు, ఆ భక్తిత్వరణకు ఆయన ఉప్పొంగిపోయి ప్రసన్నుడవుతాడు. సంతోషంతో కామధేనువును పెరట్లో కట్టేసి, కల్పవృక్షం ఇంటి ముందు పాతేసి వెళతాడట. ఈ విషయం దూర్జటి తన కాళహస్తీశ్వర మహాత్యంలో ప్రస్తావించాడు. కనుక శివ, శివ అంటూనే ఆయన్ని సంతోషపెట్టవచ్చు. ప్రతి ఒక్కరికి శివతత్వమే జీవిత పరమాధిగా, శివనామ స్మరణే జీవిత లక్ష్యంగా, శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడమే నిజమైన జీవిత పరమావధిగా భావించవచ్చు.



ఆధ్యాత్మికం

# నట్టింట తామరపూలు..

ఇండోర్ మొక్కల తొట్టెల మధ్య తామరపూలు నిండిన వాటర్ గార్డెన్ అమర్చుకుంటే ఇంటికే ప్రత్యేక అందం తెచ్చినట్లుంటుంది. దీన్ని తయారుచేసుకోవడం కూడా తేలికే. వృథాగా ఉన్న పెద్ద గుండ్రని లేదా చతురస్రాకారం తొట్టె ఉంటే చాలు.

తామర విత్తనాలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని మొలకెత్తించడానికి ముందుగా చిన్న ప్లాస్టిక్ టబ్‌లోఏ నీటిని, కొంత మట్టిని కలిపి ఉంచాలి. ఇందులో విత్తనాలనుంచాలి. వీటి నుంచి వచ్చిన మొక్కలను కొంచెం ఎదిగేవరకు ఆ తొట్టెలోనే ఉంచాలి. నీట లేదా మట్టిలో పెరిగే ఇండోర్ మొక్కలను ఈ వాటర్‌గార్డెన్‌కు ఎంచుకోవాలి. వాటిలో ఫిలోడెండ్రాన్ ఉంచాలి. నీట లేదా మట్టిలో పెరిగే ఇండోర్ మొక్కలను ఈ వాటర్‌గార్డెన్‌కు ఎంచుకోవాలి. వాటిలో ఫిలోడెండ్రాన్, లక్కీ బాంబూ, గుర్రపుడెక్క వంటివాటిని విడివిడిగా చిన్నచిన్న కుండీల్లో ఉంచి మట్టి నింపాలి.

**అన్నింటిని...** వాటర్‌గార్డెన్ కోసం ఉంచిన తొట్టెలో ముందుగా ఒక పక్కగా ఇండోర్ మొక్కల తొట్టెనుంచాలి. అవి కదలకుండా చిన్న రేకు లేదా చెక్కముక్క ఉంచాలి. మిగతా భాగాన్ని ఖాళీగా ఉంచి తొట్టెను నీటితో నింపాలి. ఇందులో ఒక వంతు మట్టి వేయాలి. ఈ నీటిలో మొలకెత్తిన తామర మొక్కలను వేయాలి. ఇందులో అలంకరణకు చిన్నచిన్న చేపల బొమ్మల నుంచినా చాలు. తామరపూలు విరిసిన తర్వాత ఈ ఇండోర్ వాటర్ గార్డెన్‌ను ముందుగదిలో మధ్యగా లేదా డైనింగ్ హాల్‌లో ఒక పక్కగా ఉంచినా చాలు. ఇంటికే ప్రత్యేక అందాన్ని తెచ్చిపెడుతుంది. బాల్కనీలోనూ దీన్ని ఉంచొచ్చు. ❑





ఆట

# టి20 విశ్వవిజేత ఇంగ్లండ్

## ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్ ఓటమి
## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, సిరీస్‌గా శామ్‌కర్రన్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ జట్టు నిలిచింది. ఇంగ్లండ్ బౌలర్లు, బ్యాటర్లుకూడా సమిష్టిగా రాణించడంతో పాకిస్థాన్‌ను తక్కువస్కోరుకే పరిమితంచేసారు. బెన్‌స్టోక్స్ అజేయంగా అర్ధశతకం బాదాడు. ఇంగ్లండ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే ఫైనల్ మ్యాచ్ గెలిచింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్‌కర్రన్ మూడు వికెట్లు తీసుకోగా ఆదిల్‌రషీద్ రెండు వికెట్లుతీసాడు. ఇంగ్లీష్‌జట్టు టి20 ప్రపంచకప్ గెలవడం రెండోసారి.

2019 వన్డే వరల్డ్‌కప్‌ను సైతం ఆజట్టే గెలిచింది. ఐదు వికెట్ల తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించిన ఇంగ్లండ్ జట్టులో అటు బ్యాటర్లు, ఇటు బౌలర్లు కూడా సమిష్టిగా రాణించాడు. పాకిస్థాన్‌ను 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 137 పరుగులకే కట్టడిచేసిన ఇంగ్లండ్ బెన్‌స్టోక్స్ దుమ్మురేపడంతో ఫైనల్‌లో విక్టరీకి చేరువచేసింది. 30 ఏళ్లక్రితం 1992 ప్రపంచకప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లో ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. 2010లో తొలిసారి టి20 ప్రపంచకప్‌ను గెలిచింది. ఎంసిజిలో టాస్ గెలిచిన జోస్ బట్లర్ ఎలాటి సంకోచం లేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు.

కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఇంగ్లీష్ బౌలర్లు సత్తా చాటారు. ఫస్ట్ హాఫ్‌లో పాకిస్థాన్‌బాగానే ఆడింది. 11 ఓవర్లు ముగిసేసమయానికి రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి 84 పరుగులుచేసింది. దీనితో 160 పరుగులుచేస్తుందని అందరూ అంచనావేసారు. ఆతర్వాతనే ఇంగ్లండ్ బౌలర్ల మ్యాజిక్ మొదలయింది. బాబర్ ఆజమ్‌ను ఆదిల్‌రషీద్ పెవిలియన్ చేర్చగా షాన్ మసూద్ షాదాబ్‌ఖాన్ కాసేపు క్రీజులో నిలిచారు. వీరిద్దరూ ఔట్ అయ్యాక పాకిస్థాన్ బ్యాటర్లు పెవిలియన్ క్యూకట్టారు. దీనితో పాకిస్థాన్ 20 ఓవర్లలో 137/8కే పరిమితం అయింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్‌కర్రన్ నాలుగు ఓవర్లలో 12 పరుగులుమాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీస్తే ఆదిల్‌రషీద్ నాలుగు ఓవర్లలో 22 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసాడు.స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ తొలి ఓవర్‌లోనే అలెక్స్ హేల్స్ వికెట్ నష్టపోయింది.

ఫిలిప్స్ సాల్ట్ 12పరుగులకే ఔట్ అయ్యాడు. 32పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న జోస్ బట్లర్‌ను హారీస్ రవూఫ్ ఔట్‌చేయడంతో 45 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్ జట్టు కష్టాల్లోపడింది. ఈ దశలో హ్యారీబ్రూక్ 20తో కలిసి బెన్‌స్టోక్స్ పరిస్థితిని చక్కదిద్దాడు. జట్టుస్కోరు 84 పరుగులవద్దబ్రూక్ ఔట్ కాగా మొయిన్ ఆలీ 13 బంతుల్లో 19 పరుగులుచేసి దూకుడుచూపించాడు. దీనితో ఇంగ్లండ్‌విజయం ఖాయం అయింది. మహ్మద్ వసీంజూనియర్ బౌలింగ్‌లో విజయం ముంగిట మొయిన్ ఆలీ ఔట్ అయినా అర్ధసెంచరీచేసిన బెన్‌స్టోక్స్ ఇంగ్లండ్‌ను గెలిపించాడు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు శాంకర్రన్ ఎంపికయ్యాడు.

## ఫైనల్‌లో దుమ్మురేపిన ఇద్దరు ఇంగ్లీష్ బౌలర్లు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌ఫైనల్‌లో టాస్‌ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 137 పరుగులుచేసింది. ఇంగ్లీష్‌జట్టులో శామ్‌కర్రన్, ఆదిల్‌రషీద్‌లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో పాక్ బ్యాటర్లు దూకుడుకు బ్రేకులు పడ్డాయి. 11 ఓవర్లుముగిసేసరికి 84/2తో భారీ స్కోరు సాధించేలా కనిపించిన పాకిస్థాన్ వరుసవిరామాల్లో వికెట్లు నష్టపోయింది. తక్కువస్కోరుకేపరిమితం అయింది. న్యూజిలాండ్‌పై సెమీస్‌లో రాణించిన పాక్ ఓపెనర్లు ఫైనల్‌లో బోర్లా పడ్డారు. 29పరుల వద్ద సామ్‌కర్రన్ రిజ్వాన్‌ను బౌల్డ్‌చేసాడు. పవర్‌ప్లే ముగియగానే స్పిన్నర్ ఆదిల్‌రషీద్‌ను రంగంలోకి దింపిన కెప్టెన్ జోస్ బట్లర్ ఫలితం సాధించాడు. రషీద్ తన తొలిబంతికే మహ్మద్ హ్యారిస్‌ను ఔట్‌చేసాడు. దీనితో పాక్ 45పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. మరో ఎండ్‌లో ఉన్న బాబర్ ఆజమ్ మసూద్‌తోకలిసి ఇన్నింగ్స్ నడిపించాడు. అయినా రషీద్ 32 పరుగులవద్ద కాట్ అండ్ బౌల్డ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. కాసేపటికా ఇఫ్తికార్ అహ్మద్; స్టోక్స్ బౌలింగ్‌లోఔట్ అయ్యాడు. 12.2 ఓవర్లలో పాక్ 85 పరుగులవద్ద నాలుగో వికెట్ పడింది.ఇన్నింగ్స్ 17వ ఓవర్‌లో సామ్‌కర్రన్ బౌలింగ్‌లో మసూద్ ఔట్ కాగా తర్వాత ఓవర్‌లో షాదాబ్‌ఖాన్‌ను క్రిస్ జోర్డాన్ పెవిలియన్‌చేర్చాడు. 19వ ఓవర్‌లో మహమ్మద్‌నవాజ్, 20వ ఓవర్‌లో మహ్మద్ వసీమ్ జూనియర్ ఔట్ కావడంతో పాక్ 20 ఓవర్లలో 8 వికెట్లనష్టానికి 137 పరుగులకే ఆలౌట్ అయింది.



## టి20 ప్రపంచకప్ ఓటమి ఫలితం
## బిసిసిఐ మదిలో కొత్తరూల్!

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో భారత్ ఘోరంగా ఓటమి పాలవడంపై బిసిసిఐ సీరియస్‌గా ఉంది. వచ్చే టి20 నాటికి భారత జట్టును ఆమూలాగ్రం ప్రక్షాళన చేయాలనిచూస్తోంది. 30ఏళ్లకుపైబడిన వారిని టి20 జట్టుకు ఎంపికచేయకూడదని భావిస్తోంది. అదే జరిగితే మంచి ఫామ్‌లో ఉన్న సూర్యకుమార్‌యాదవ్, విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలకు కూడా కాలం చెల్లుతుంది. టి20లో ఓటమికి ప్రస్తుతజట్టులో 30 ఏళ్లకుపైబడిన వారే ఎక్కువ ఉండటం అన్న భావన వ్యక్తం చేస్తోంది. అయితే గత ఏడాదే టి20లోకి అరంగేట్రంచేసిన సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్నాడు. వచ్చే ఏడాది వన్డేలు, టెస్టులకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో ఆటగాళ్లపై భారం పడకుండా వారి ఫిట్‌నెస్ దెబ్బతినకుండా చూడటంకోసం బిసిసిఐ ఈనిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రచారంజరుగుతోంది. అయితే బిసిసిఐ అధికారికంగాప్రకటించకపోయినా సూర్య ఫ్యూచర్‌పై ఫాన్స్ ఆందోళనతో వెలుగులోకి వచ్చింది. ఈనిర్ణయం తీసుకుంటే ముందు సెలక్షన్ కమిటీనే ప్రక్షాలనచేయాలని ఫ్యాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. క్రికెట్‌గురించి ఆధునికంగా ఆలోచించే కోచ్‌ను ఎంపికచేయాలని మోడ్రన్‌క్రికెట్‌కు సరిపడే క్రికెటర్లను ఎంపికచేయాలనిసూచిస్తున్నారు. 30 ఏళ్లరూల్ అమలయితే సూర్యతోపాటు పాండ్యాకూడా ఆడలేరని ఫ్యాన్స్ చెపుతున్నారు. 30ఏళ్లు పైబడిన ఆటగాళ్లతోనే సిఎస్కె ఐపిఎల్‌ట్రోఫీ గెలిచిందని గుర్తుచేస్తున్నారు. ఫిట్‌నెస్ నైపుణ్యం ఆధారంగా ఆటగాళ్లను ఎంపికచేయాలేకాని వయసునుబట్టికాదని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రపంచకప్‌లో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీగా ఎంపికైనవారిలో కోహ్లీ, సూర్యలతోపాటు ఐదుగురు 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లున్నారు. క్రికెట్‌లో అసలు దోషులు క్రికెటర్లుకాదు సెలక్టర్లు, మేనేజ్‌మెంట్, ఫైర్‌పవర్ ఉన్న ఆటగాళ్లను వీరు ఎంపికచేయడంలేదన్న విమర్శలు ట్రోల్ అవుతున్నాయి.

## పాక్‌పై ప్రతీకారం తీర్చుకున్న భారత్ ఫాన్స్!




**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇంగ్లండ్ విజయంసాధించినట్లు వార్త తెలియగానే భారత్ ఫాన్స్ సోషల్‌మీడియాలో పాక్‌పై తమ కసినంతా తీర్చుకున్నారు. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో భారత్ పది వికెట్ల తేడాతో ఓడగానే పాకిస్థాన్ ఫ్యాన్స్ తెగరెచ్చిపోయారు. ఆదేశప్రధానిమొదలు చేతిలో సెల్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కడూ భారత్‌ను తెగట్రోల్‌చేసారు. దీనితో టీమిండియా ఫాన్స్ ఇపుడు టైమ్‌రావడంతో రెచ్చిపోయారు. పాకిస్థాన్ ఓటమిని తమ గెలుపుగా సంబరాలు చేసుకున్నారు.

పాకిస్థాన్‌ను ట్రోల్‌చేస్తూ తమ ప్రతీకారంతీర్చుకున్నారు. టీమిండియా ఫ్యాన్స్ క్రికెట్‌గ్రౌండ్‌లో పాక్ అభిమానులవైపు చూసిన చూపులు పాక్ ఫాన్స్‌కు ఎక్కడో తగిలాయి. పాక్ ఓటమితో ఆదేశ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ బ్రోకెన్ హార్ట్ సింబల్‌ను ట్వీట్‌చేసాడు. దీనిపై భారత్‌నుంచి మహ్మద్‌షమీ స్పందిస్తూ సారీ బ్రదర్ ఇట్స్ కాల్ కర్మ అని బదులిచ్చాడు. పాకిస్థాన్ ఓటమిపై ఇండియా ఫ్యాన్స్ ఎంత ట్రోల్‌చేసారంటే ట్విట్టర్‌లో ఇండియన్స్ అనే పద్ద జోరుగాట్రెండ్ అయింది.

## షాహీన్ గాయపడటమే మమ్మల్ని దెబ్బతీసింది: బాబర్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022 ఫైనల్‌లో తమ ఓటమికి బ్యాటింగ్ వైఫల్యంతోపాటు కీలకసమయంలో షాహిన్‌అఫ్రిది గాయపడటమే ప్రధానకారణమని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌అజమ్ అన్నాడు. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత స్పందించిన బాబర్ షాహిన్ గాయపడకుండా ఉంటే ఫలితం మాకు అనుకూలంగా ఉండేదన్నాడు. ఛాంపియన్స్ ఇంగ్లండ్‌కు అభినందనలని ఈ విజయానికి వారుపూర్తిగా అర్హులని అన్నాడు.

మాప్లేయర్లకు నేను చెప్పిందికూడా ఒక్కటేనని, మనం మన సహజమైన ఆటను ఆడదామన్నానని చెప్పాడు. బ్యాటింగ్‌లో మేం 20 పరుగులు తక్కువచేసాం. అయినా మా బౌలర్లు అసాధారణ రీతిలో కట్టడిచేసారని, మా బౌలింగ్‌యూనిట్‌ప్రపంచంలోనే ఉత్తమమైనదని బాబర్ కితాబునిచ్చాడు. కీలక సమయంలో షాహిన్ గాయపడటం మా విజయావకాశాలను దెబ్బతీసిందని బాబర్ వెల్లడించాడు.

# డిజిటల్ రూపాయితో నష్టాలే ఎక్కువ !

**న్యూఢిల్లీ, నవంబరు 13:** నగదుకు బదులు డిజిటల్ కరెన్సీని వినియోగించే ట్రెండ్ పెరుగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే, భారతదేశంలో కూడా క్రిప్టోకరెన్సీని ఉపయోగించే ట్రెండ్ వచ్చేసింది. అయితే కరెన్సీ తొమ్మిది బ్యాంకులను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తించింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకులు చెల్లింపులు చేయవచ్చు. సిబిడిసి లేదా ఇ-రూపాయిలు నిజమైన కరెన్సీకి సమానం. అందుకే కాగితం నోట్లకు బదులుగా ఇ-కరెన్సీ కూడా ఉపయోగించబడుతుంది. యూపిఐ ద్వారా లావాదేవీలకు వినియోగదారుకు బ్యాంకు ఖాతా అవసరం. డిజిటల్ కరెన్సీలకు బ్యాంకు ఖాతా అవసరం లేదు. డిజిటల్ కరెన్సీలకు గడువు తేదీ ఉండదు. ఈ డిజిటల్ కరెన్సీని జీవితాంతం ఉపయోగించుకోవచ్చు. అలాగే డిజిటల్ కరెన్సీ ఏవిధంగానూ దెబ్బతినదు లేదా నాశనం చేయబడదు. బిట్ కాయిన్ వంటి కరెన్సీలలో ఇ-రూపాయిలు ఆర్థిక ప్రమాదానికి అవకాశం లేదు.



వల్ల కలిగే ప్రయోజనాలు ఎంతగానో ఉన్నట్లే నష్టాలు కూడా చాలా ఎక్కువ. ఆన్‌లైన్ మోసం నుంచి ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతు వరకు రకరకాలుగా మోసాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పూర్తిగా దేశీయ డిజిటల్ కరెన్సీని తీసుకురాబోతోంది. రిజర్వ్ బ్యాంకు భారతదేశపు మొట్టమొదటి డిజిటల్ రూపాయి పైలట్ ప్రాజెక్ట్‌ను ఈ నెల 1 నుంచి ప్రారంభించింది. డిజిటల్ కరెన్సీ త్వరలో రిటైల్ లేదా మార్కెటింగ్‌లో కూడా ఉపయోగించబడుతుంది. సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ అని కూడా పిలువబడే డిజిటల్ రూపాయి ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించబడింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకారం, డిజిటల్ కరెన్సీ వినియోగం వాణిజ్యంలో పెను మార్పులకు దారితీస్తుంది. ఈ నాణేలపై ప్రభుత్వ ముద్ర ఉండడంతో ఆర్థిక మోసం, నష్టం జరిగే అవకాశం ఉండదు. డిజిటల్ రూపాయి కోసం న్నాయి. దేశంలో డిజిటల్ లావాదేవీలు పెంచడంతో పాటు భౌతిక కరెన్సీ నిర్వహణకు అయ్యే ఖర్చును తగ్గించుకోవడంలో భాగంగా ఆర్‌బిఐ డిజిటల్ రూపాయి తీసుకొస్తోంది. డిజిటల్‌రూపాయి వర్చువల్ కరెన్సీ కాబట్టి దానికి ఎటువంటి రిస్క్ ఉండదు. ప్రపంచంలో ఉన్న వర్చువల్ కరెన్సీ. ఇ-రూపాయి డబ్బు లావాదేవీ ప్రక్రియను సులభతరం చేస్తుంది. నోట్ల ప్రింటింగ్ ఖర్చు కూడా ఉండదు. ఎలాంటి ఇబ్బందిలేకుండా ఫాస్ట్ ఎక్ఛేంజ్ సాధ్యమవుతుంది. ఎటువంటి అదనపు లావాదేవీ రుసుము లేకుండా అన్ని

## కొత్త పింఛన్‌పై నెలకొంటున్న సందేహాలు!

**ముంబై, నవంబరు 13:** ఎన్‌పిఎస్ (జాతీయ పెన్షన్ పథకం) అనేది సబ్‌స్రైబర్లకు వృద్ధాప్య భద్రతను అందించడానికి ప్రభుత్వం ప్రారంభించిన పెన్షన్-కమ్-ఇన్వెస్ట్‌మెంట్ పథకం. ఇందులో పొదుపు చేసిన 60యేళ్లు నిండిన తర్వాత 60శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగతా డబ్బు యాన్యుటీలుగా మారుతుంది. 75యేళ్ల వయస్సులో మొత్తం నిధులు లేదా కొంత తీసుకునే ఆప్షన్ ఎంచుకోవచ్చు. దీన్ని పిఎఫ్‌ఆర్‌డిఎ నిర్వహిస్తుంది. పిపిఎఫ్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన దీర్ఘకాలిక పదవీ విరమణ పొదుపు పథకం, ఇది పదవీ విరమణ తర్వాత మెరుగైన జీవితాన్ని అందిస్తుంది. ఈ ఖాతాలో చేసిన కనిష్టంగా 500 పొదుపు చేయ్యొచ్చు. గరిష్టంగా 1.5 లక్షలు పొదుపు చేయొచ్చు. పిపిఎఫ్‌కు ఆదాయపుపన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు ఉంటుంది. దీన్ని మెచ్యూరిటీ కాలం 15 సంవత్సరాలు. పిపిఎఫ్ చాలా సురక్షితమైనది. రిస్క్ లేనిది, ఎందుకంటే ఇది ప్రభుత్వం నిర్దేశించిన ఫిక్స్‌డ్ రిటర్న్ స్కీమ్, అయితే ఎన్‌పిఎస్ అనేది మార్కెట్‌కి రిటర్న్లపై ఆధారపడి ఉంటుంది. ఎన్‌పిఎస్‌లో పదవీ విరమణ తర్వాత 60శాతం మాత్రమే విత్‌డ్రా చేసుకోవచ్చు. మిగతా 40శాతంతో వార్షిక యాన్యుటీని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పిపిఎఫ్‌లో మెచ్యూరిటీ మొత్తానికి సంబంధించి ఎటువంటి పరిమితులు లేవు. పిపిఎఫ్‌లో వడ్డీ, మెచ్యూరిటీ మొత్త్వానికి పన్ను ఉండదు కాబట్టి పిపిఎఫ్ మంచిపన్ను ఆదా చేసే పెట్టుబడి. ఇది ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపును అందిస్తుంది. సెక్షన్ 80సిసిడి కింద ఎన్‌పిఎస్ విషయంలోరూ.2లక్షల వరకు మొత్తం ప్రయోజనం ఉంటుంది. 2లక్షలు దాటితే పన్ను చెల్లించాల్సిఉంటుంది. ఎన్‌ఆర్‌ఐలు ఎన్‌పిఎస్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు కానీ పిపిఎఫ్‌లో పెట్టుబడి పెట్టలేరు.




## వాణిజ్యం

## 'బాబాజీ' బ్యాంకు లైసెన్సు రద్దుచేసిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 13:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులపై కఠినంగా వ్యవహరిస్తోంది. నిబంధనలు పాటించని బ్యాంకులపై కొరడా ఝుళిపిస్తోంది. రూల్స్ ఉల్లంఘించిన బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేయడం, భారీ జరిమానా విధించడం వంటి చర్యలకు దిగుతోంది. ఇక తాజాగా దేశంలో ఒక ప్రధాన బ్యాంకు లైసెన్స్‌ను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రలోని యవత్మాల్‌లోని బాబాజీ డేట్ మహిళా సహకారి బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రద్దు చేసిది. ఈ మేరకు ఆర్‌బిఐ ప్రకటించింది. రుణదాతకు తగినంత మూలధనం, సంపాదన అవకాశాలు లేనందున ఈ చర్య తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు తెలిపింది. బ్యాంకు విడుదల చేసిన డేటాను ఉటంకిస్తూ రిజర్వ్ బ్యాంకు డిపాజిటర్లలో 79శాతం మంది తమ డిపాజిట్ల పూర్తి మొత్తాన్ని డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి పొందేందుకు అర్హులు. ఈ బ్యాంకు లైసెన్స్‌ని రద్దు చేసినందున బాబాజీ డేట్ మహిళా సహకారి బ్యాంకు లిమిటెడ్, ఆర్‌బిఐ అందించిన సమాచారం ప్రకారం, ఇతరత్రా డిపాజిట్లు తీసుకోవడం, చెల్లింపులు చేయడం వంటి 'బ్యాంకింగ్' వ్యాపారాన్ని కొనసాగించకుండా నిషేధించబడింది.




## బేకరీ రంగంపై గోధుమ ధరల ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 13:** దేశంలో గోధుమల ధరలు భారీగా పెరిగాయి. మే 2022లో దేశీయ మార్కెట్లో ధరల పెరుగుదల కారణంగా, ప్రభుత్వం గోధుమల ఎగుమతిని నిషేధించింది. అయినా మే నుంచి ఇప్పటి వరకు గోధుమల ధరలు 27శాతం పెరిగాయి. కొద్ది రోజులుగా ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతోంది. అప్పట్లో వంట నూనె ధరలు కూడా భారీగా పెరిగాయి. దిగుమతి పన్ను గోధుమల ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం బహిరంగ మార్కెట్లో నిల్వ చేసిన స్టాక్ నుంచి గోధుమలను విడుదలచేసే అవకాశం ఉంది. ఇది కాకుండా, దేశంలో గోధుమ దిగుమతిపై 40శాతం దిగుమతి పన్ను రద్దు చేసే అవకాశం కూడా ఉంది. ఎగుమతులను నిషేధించిన తర్వాత కూడా గోధుమల ధరలు పెరిగాయి. దేశీయ మార్కెట్లో గోధుమ ధర టన్ను రూ.26,500కి పలుకుతున్నాయి. ప్రపంచంలో గోధుమల ఉత్పత్తిలో భారత్ రెండవ స్థానంలో ఉంది. దేశంలో వినియోగం కూడా చాలా ఎక్కువగా ఉంది. గోధుమ ధరలు పెరిగిన కారణంగా బిస్కెట్లు, బ్రెడ్ వంటి వాటితో తయారైన ఉత్పత్తుల ధరలు పెరిగే అవకాశాలున్నాయి. అయితే కొత్త గోధుమ క్రాప్ రావాలంటే సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో అప్పటి వరకు ధరలను అదుపులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ గిడ్డంగిలో 21.5మిలియన్ టన్నుల గోధుమనిల్వ ఉంది.



## రూ.2.85 లక్షల కోట్లకు మైక్రోఫైనాన్స్ రుణాలు



**ముంబై, నవంబరు 13:** దశాబ్దం క్రితం 16 వేల కోట్ల రూపాయలుగా ఉన్న సూక్ష్మ రుణాల వ్యాపార పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 2.85 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్- ఎంఎఫ్‌ఐలు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, బ్యాంకులు మొదలైన దాదాపు 100 సంస్థలు ఈ రుణాలు ఇస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ మార్కెట్ పరిమాణం 17 లక్షల కోట్ల రూపాయలకు చేరగలదని పరిశ్రమ వర్గాలు రూపొందించిన నివేదికలో వెల్లడైంది. మైక్రో ఫైనాన్స్ సంస్థల నెట్‌వర్క్ సిఇఒ అలోక్ మిశ్రా ఈ విషయాలు వెల్లడించారు. సగటు రుణ పరిమాణం, కాల వ్యవధులు పెరుగుతున్నాయని ఆయన చెప్పారు. ప్రస్తుతం నాలుగింట మూడొంతుల రుణాల కాల వ్యవధి 18 నెలలకుపైగా ఉంటోందన్నారు. ఈ రంగం దాదాపు 1.6 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తోందని మిశ్రా వివరించారు. ఎక్కువగా రుణ కార్యకలాపాలు టాప్ 300 జిల్లాలకు మాత్రమే పరిమితమవుతున్నాయని, వీటిని మరింతగా విస్తరించాల్సి ఉందని చెప్పారు. మరోవైపు రెండేళ్ల కొవిడ్ దెబ్బతో మైక్రోఫైనాన్స్ సంస్థలు 5-19 శాతం వరకూ నష్టపోయాయని పేర్కొన్నారు. అయితే, కరోనా మహమ్మారి తగ్గుముఖం పడుతుండడంతో మొండిబాకీల రికవరీ క్రమంగా మెరుగుపడుతోందని మిశ్రా తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.